2. స్వర్ణాక్షర మాలిక (బి. నీరజ) 39
3. నా కాలేజీ అనుభవాలు (హేమలత) 40
4. My Women's College (Habeebunnisa Begum) 41
5. Our College (Dr. Sadia Begum) 42
6. Memorable days (S. Aparna) 43
5. Lighted to Lighten (Shajiya Samreen) 44
6. Inaugural Ceremony of Alumnae 45
7. Alumnae in different fields 46-47

★ Report of Alumnae 48

## జ్ఞాపకాలు



**డా॥ బి.విజయభారతి**
పూర్వ లెక్చరర్ (తెలుగు) (1965-78)
మాజీ డైరెక్టర్, తెలుగు అకాడమీ, హైదరాబాదు.

నిజామాబాదు మహిళా కళాశాలలో నేను పదకొండు సంవత్సరాలు తెలుగు లెక్చరర్‌గా పనిచేశాను. 1965లో కళాశాల మొదలైన రోజునుంచి 1978 వరకు లెక్చరర్‌గా, వైస్ ప్రిన్సిపాల్‌గా, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా ఎన్ని బాధ్యతలు నిర్వహించినా అవన్నీ నాకు మధురమైన స్మృతులుగా - నిత్యనూతనంగా - స్ఫూర్తినిస్తూనే వచ్చాయి.

1965లో అంటే యాభై సంవత్సరాల క్రితం సమాజం ఎలా ఉండేదో - ఆడపిల్లల విద్యావకాశాలు వారి జీవన స్థితిగతులూ ఎలా ఉండేవో ఊహించుకోవటం కష్టమేమీ కాదు. ఆడపిల్లలు చదువుకోవటానికి గడపదాటి, ఊరు దాటి రావటం ఎంత కష్టంగా ఉండేదో చదువుకున్న యువతులు ఊరుదాటి, నగరం దాటి చదువు చెప్పడా నికి రావటమూ అంత కష్టంగానూ ఉండేది. 'అది ఆడపిల్లల కాలేజీ - హాస్టలు సదుపాయం ఉంది' అని చెప్పినప్పటికీ తల్లులు తమ కూతుళ్ళను బయటి ఊళ్ళకు ఉద్యోగాలకు పంపటానికి ఇష్టపడే వారు కాదు. నా విషయమూ అంతే.

నిజామాబాదు కాలేజీలో ఉద్యోగం కోసం ఇంట ర్వ్యూకి వెళ్తానంటే మా అమ్మ ఒప్పుకోలేదు. 'హైదరా బాదులోనే ఏదో చూసుకోవచ్చు' అన్నది. పైగా నాకు తోడుగా ఎవరినీ వెళ్ళవద్దని ఇంట్లో ఆజ్ఞ జారీ చేసింది. ఒంటరిగానే నేను నిజామాబాదు ఇంటర్వ్యూకి వచ్చాను. అలా వచ్చిఉండకపోతే ఎంత కోల్పోయేదానినో ఇప్పుడు ఊహించటానికి కూడా ఇష్టపడను. అదొక గొప్ప అనుభవం - ఆ వివరాలు పాఠకులకు విసుగు అనిపించినా నేను చెప్పకుండా ఉండలేను.

నిజామాబాదు గురించీ, కాలేజి గురించీ నా శ్రేయోభిలాషులతో చర్చించటమూ, వాళ్ళు నిరుత్సాహ పరచటమూ జరిగాక మా నాన్నగారు మహాకవి బోయి భీమన్నగారు (పద్మశ్రీ, కళాప్రపూర్ణ, పద్మ భూషణ్ వంటి వన్నీ ఆయనకు అప్పటికి రాలేదు). వారు నన్ను కొంచెం ఉత్సాహపరుస్తూ 'వెళ్ళిరా, అనుభవం వస్తుంది' అన్నారు. 'దేవులపల్లి రామానుజరావు గారిని ఒకసారి చూడు, జిల్లాలలోని కాలేజీల గురించి వారికి బాగా తెలుసు' అని సలహా ఇచ్చారు.

'జిల్లాలలో పెట్టబోయేది కొత్త కాలేజీ కాబట్టి యాజమాన్యం వారికి ఎవరో అభ్యర్థులు ఉండే ఉంటారు. అంత దూరం ఎందుకమ్మా' అన్నారు రామానుజరావుగారు. అయినా నేను ఒంటరిగా బయల్దేరి నిజామాబాదు అని రాసి వున్న బస్సు ఎక్కాను. తీరా అది పాసెంజరు బస్. తీరిగ్గా రాత్రి ఎనిమిది గంటలకు నిజామాబాదు చేరింది. వర్షం... కాలేజీ ఆఫీసు బస్‌స్టాండ్‌కు రైల్వే స్టేషన్‌కూ దగ్గరే అనీ, తాముఎవరినైనా అక్కడ ఉంచుతామనీ ముందే చెప్పారు. కాని నా బస్సు ఆలస్యం అవడం వల్ల వారు అంతవరకూ చూసి వెళ్ళిపోయారట. కాలేజీ కంఠేశ్వర్‌లో వుందని తెలుసు. కాబట్టి ఒక రిక్షాలో కంఠేశ్వర్ వెళ్ళాను. చీకటీ - వర్షం - అక్కడ వాచ్‌మన్ తప్ప ఎవరూలేరు. రాత్రికి ఉండే పరిస్థితి లేదు. అదే రిక్షాలో తిరిగి వచ్చి రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న ఒక చిన్న లాడ్జీలో ఒక గది తీసుకుని భయంతో గది తలుపులు బిగించుకుని లైటు వేసివుంచి రాత్రంతా జాగారం చేశాను. కాలేజీ వారు నాలాంటి అభ్యర్థుల కోసం మునిసిపల్ గెస్ట్‌హౌస్‌లో గదులు తీసి పెట్టారట. గెస్ట్‌హౌస్, కాలేజీ ఆఫీసూ అక్కడే ఎదురెదురు గానే ఉన్నాయి.

ఇంటర్వ్యూలో నేను సెలెక్ట్ కావటమూ విచిత్రంగానే జరిగిందని తర్వాత ఎప్పుడో తెలిసింది. ఇంటర్వ్యూ బోర్డులో కళాశాల యాజమాన్య సంఘం సభ్యులు శ్రీయుతులు నారాయణరెడ్డిగారు, గంగారెడ్డిగారు, వివిధ శాస్త్రాల నిపుణులూ అప్పటి ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ రామన్ ఐఏఎస్‌గారూ తదితరులూ ఉన్నారు. తెలుగు సబ్జెక్టుకు వచ్చిన అభ్యర్థులలో మల్లాది వసుంధర ఉన్నది. ఆమె విశ్వనాథ సత్యనారాయణ గారి శిష్యురాలు. అప్పటికే 'తంజావూరు పతనము' అనే నవల రాసి ఉన్నది. ఇంటర్వ్యూ అయ్యాక వసుంధర, మరొక హిందీ అభ్యర్థి ఇద్దరూ తాము ఎక్కడ ఉండాలో చర్చించుకుంటున్నారు. నేను అప్పటికి, 'దక్షిణాంధ్ర వాఙ్మయంలో ప్రతిబింబించే సాంఘిక వ్యవస్థ' అనే అంశంపై పరిశోధన చేస్తున్నాను. విషయసేకరణ పూర్తి అయింది. రాయటం మిగిలివుంది. అప్పట్లో తెలుగు

టైపు ఎక్కువ వాడుకలోకి రాలేదు. కార్బన్ పేపరు పెట్టి కాపీలు రాయవలసివచ్చేది. నేను ఆ పనిలో ఉన్నాను. అప్పటికి హైదరాబాదులోని రోజరీ కాన్వెంటు స్కూలులో 12వ తరగతి వారికి ఒక ఏడాది పాటు తెలుగు పాఠాలు చెప్పాను. మూడు నెలలు ప్రభుత్వ సమాచార శాఖలో అనువాదకురాలిగా పనిచేశాను. వసుంధర అప్పటికి ఏదో కాలేజీలోనే చేస్తున్నది కాబట్టి ఇంటర్వ్యూ బాగా చేసి ఉంటుందనిపించింది. ఆ తర్వాత నియామక పత్రాలు అందుకుని నేను సంతోషపడ్డాను. అంతకు పూర్వం విజయవాడలో ఒక ప్రైవేటు కాలేజీకి అప్లికేషన్‌పెట్టి ఇంటర్వ్యూకి పిలిస్తే వెళ్ళాను. ఇంటర్వ్యూలో బాగా చేయటం అనేది నాకు చేతనైన వాటిలో ఒకటి. విజయవాడకు పంపటానికి మా అమ్మ అభ్యంతరం పెట్టకపోగా పక్కింటి వారికి విజయవాడలో బంధువులున్నందున వారి అబ్బాయిని నాకు తోడుగా పంపే ఏర్పాటు చేసింది. సదరు కాలేజీ నుంచి నియామక పత్రం తర్వాత అందింది. నాకెందుకో నిజామాబాదు నచ్చింది. వాతావరణం స్నేహ పూరితంగా ఉంది. నిజామాబాదులో చేరటానికే నిర్ణయించుకు న్నాను.

ఆ తర్వాత ఎప్పుడోనాకు తెలిసిన విషయమేమంటే - ముందు మల్లాది వసుంధరనే సెలెక్ట్ చేశారనీ - ఆమె అప్పటికే ఒక కాలేజీలో చేస్తున్నందువల్లనూ ఆ ఉద్యోగం అవసరం ఉంది గనుక నేను ఇక్కడ నాల్గు రోజులు స్థిరంగా ఉండగలనని ఆలోచించి, చివర్లో నా పేరు ఖాయపరచారని ఎజుకేషన్ సొసైటీకి సన్నిహితులైన లక్ష్మణ రావుగారు (స్థానిక గిరిరాజ్ కళాశాల అధ్యాప కులు) నాకు ఈ సంగతి చెబుతూ, 'రికమండేషన్ లేకుండా వచ్చినది నీవేనమ్మా' అన్నారు. దివాకర్ల వెంకటావధానిగారూ, దేవులపల్లి రామానుజరావుగారూ చెప్పినా కూడా వారి మాట పట్టించుకోనందుకు అప్పటి ఇంటర్వ్యూబోర్డులో సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌గా వచ్చిన స్థానిక గిరిరాజ్ కళాశాల తెలుగు ఆచార్యులు ఒక సందర్భంలో నాతో చెప్పి బాధపడ్డారు. ఇదంతా ఎందుకు చెబుతున్నా నంటే, రికమండేషన్ లేకపోవటమే - 'ఒక ప్లస్ పాయింట్' అని చెప్పటానికి.

నిజామాబాదులో కళాశాల అనుభవాలూ, హాస్టలు జీవితంలో సహాధ్యాపకుల ప్రేమానురాగాలూ, యాజ మాన్యం వారి ఆదరణా నేను ఎప్పటికీ మరిచిపోలేనివి.

కాలేజీలో నేనూ, ప్రేమ్‌సీత (జువాలజీ), క్రిస్టబెల్ (రాజనీతిశాస్త్రం) ఒకేరోజు చేరాం. కాలేజీ బిల్డింగులో గదులన్నీ తయారయ్యే వరకూ మునిసిపల్ గెస్ట్ హౌస్‌లో ఒక నెల ఉన్నాం. తర్వాత కాలేజీలోనే ఒక గదిలో ఉండేవాళ్ళం. అప్పుడు లీలాజ్యోతి (హిందీ), మాయ (ఎకనామిక్స్) ఇంకా మరెందరో మాతో ఉండేవారు.

భోజనం శ్రీ జోషిగారి ఇంటి నుండి వచ్చేది. ఆయన కాలేజీ భవనాల ఇంజనీర్. తర్వాత విద్యార్థినులకూ, మాకూ కలిపి ఒక ఇల్లుతీసుకున్నారు. వంట విషయంలో లీలాజ్యోతి (హిందీ)కి శ్రద్ధ ఎక్కువ. కొత్త కొత్త వంటలు వంటాయనకు నేర్పిస్తుండేది. ఆరిఫా (ఉర్దూ)కు నాన్‌వెజ్ అలవాటు. తన గదిలో ప్రత్యేకంగా వండుకోవడానికి అనుమతి తీసుకున్నది. ఎప్పుడైనా టిఫెన్ ఆలస్యమైతే పొయ్యిదగ్గరకూ వెళ్ళి ఎవరి దోసెలు వాళ్ళే వేసుకునే వాళ్ళం. జానకి (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్) నాకు దోసె బాగా వేయటం నేర్పించింది.

సినిమాలు తరచుగా చూసేవాళ్ళం. టికెట్లు ముందే తెప్పించుకుని ఒక అటెండర్‌ని వెంటబెట్టుకుని వెళ్ళాలని నారాయణరెడ్డిగారు చెప్పేవారు. వరుసగా నాలుగైదు రిక్షాలు సినిమా హాలువైపు వెళ్తుంటే ఆ వెళ్ళేది విమెన్స్ కాలేజీవాళ్ళేనని అందరికీ తెలిసిపోయేది.

అప్పట్లో సినిమా హాళ్ళలో స్త్రీలకు పరదా వెనక ప్రత్యేక స్థలం ఉండేది. సాధారణంగా అక్కడి బెంచీల్లో మేమే ఉండేవాళ్ళం. భగవతి (ఎకనామిక్స్) దగ్గర ఎప్పుడూ అమృతాంజనం ఉండేది. కాళ్ళకు దోమలు కుడుతూంటే అమృతాంజనం రాసుకుంటూ ఆనందంగా సినిమా చూసేవాళ్ళం.

ఊళ్ళో - బట్టలషాపుల దగ్గర్నుంచీ - ఉన్న ఒకే ఒక హోటలు (తాజ్‌మహల్ అనుకుంటాను - లేదా క్వాలిటీనో) వారి దగ్గర్నుంచి అందరూ మమ్మల్ని మహా గౌరవంతో చూసేవారు. అదంతా మా కాలేజీ యాజమాన్యం ప్రభావమే. నారాయణరెడ్డిగారు, గంగారెడ్డిగారు అపూర్వ సహోదరులలాగా ఉండేవారు. కొత్త కొత్త లెక్చరర్లు వస్తున్నప్పుడల్లా వారిని బాగా చూసుకోవాలని మాకు (సీనియర్లకు) అప్పగింతలు పెట్టేవారు. మాలో క్రిస్టబెల్ స్నేహశీలి. కొత్తవాళ్ళతో తనే ముందు వెళ్ళి మాటలు కలిసేది. వాళ్ళు ముఖావంగా ఉండిపోతే ప్రేమ్ సీత 'బాగైందా' - అంటూ క్రిస్టబెల్‌ని ఆట పట్టించేది.

ఒకసారి ఏదో బంద్ సందర్భంగా రెండురోజులు సెలవు వచ్చింది. అప్పటికప్పుడు ఆరుగురం కలిసి అజంతా ఎల్లోరా గుహలు చూడటానికి వెళ్ళిపోయాం. ఔరంగాబాద్‌లో ఒకేరూం తీసుకుని ఆరుగురం సర్దుకున్నాం. ఆ సంతోష ఘడియలు మరుపురానివి. తిరిగి వచ్చేటప్పుడు నిజామాబాద్‌లో రైలు దిగి, బంద్

మూలాన ఎవరి లగేజీ వాళ్ళు మోసుకుంటూ స్టేషన్‌నుంచి అడ్డదారిన కాలేజీ చేరుకున్నాం. 'పిల్లలను ఎక్స్‌కర్షన్‌కు తీసుకెళ్ళే ప్లాన్ ఉండగా... మీరే ముందు వెళ్ళిపోయారా?' అంటూ మా ప్రిన్సిపాల్ శ్రీమతి చాకో మా మీద అలిగారు. ఇలాంటివెన్నో రాసుకుంటూపోతే తరగనన్ని జ్ఞాపకాలున్నాయి.

ఒకసారి మా హాస్టలులో దొంగలు పడ్డారు. సెలవుల తర్వాత ఆ రోజే వచ్చి సామానంతా ఎక్కడికక్కడ పడేసి కబుర్లు చెప్పుకుంటూ చాలా రాత్రివరకూ మెలకువగానే ఉన్నాం. ఒకే హాల్లో మంచాలు దగ్గర వరకూ వేసుకున్నాం. ఒక రాత్రి వేళ ఏదో అలికిడి అయితే, 'ఇంకా ఏమీ చెప్పకు - పడుకో' అంటూ లీలాజ్యోతి నిద్దట్లోకి జారుకున్నదట. తెల్లవారి పోలీసులొచ్చి మమ్మల్ని లేపి "అమ్మా మీ ఇంట్లో దొంగలు పడ్డారు - వారిని పట్టుకున్నాం" అంటూ సమాచారం ఇచ్చారు.

దొంగలిద్దరూ వరంగల్ జైలులో మిత్రులయ్యారట. దొరికినవేవో మూటకట్టుకుని పోతూంటే గస్తీ పోలీసులు అనుమానించి పట్టుకున్నారట. క్రిస్టబెల్ బుల్లి ట్రాన్సిస్టర్ ఆ మూటలోంచి పైకి కనబడుతూ వారిని పట్టి ఇచ్చిందట. ఆ వస్తువుల రికవరికీ మేము ఏమి కష్టపడ లేదు. లాయరు గంగారెడ్డిగారే అన్నీ చూసుకున్నారు.

1968లో నాకు వివాహమయ్యాక మావారు బొజ్జాతారకంగారు లాయరుగా ఇక్కడే ప్రాక్టీసు ఆరంభించారు. నిజామాబాదు ఆయన రాజకీయ, సామాజిక కార్యకలాపాలకు మంచి కార్యరంగం అయింది. 'తారకం గారు మన కాలేజీకి పెద్దల్లుడు' అనేది లలిత (కెమిస్ట్రీ). ఆయన 'మీసా' కింద అరెస్టు అయినప్పుడు మా అధ్యాపక వర్గమూ, యాజమాన్యమూ నన్ను కంటికిరెప్పలా చూసుకున్నారు. ఒకసారి అప్పుడూ, నేను ఊళ్ళోలేనప్పుడు మరోసారీ మా వంటసామాన్లు దొంగలు ఎత్తుకు పోయారు. మాకు విషయం తెలిసేటప్పటికే వాళ్ళు దొరికిపోయారు. నిందితులను కొట్టవద్దని తారకంగారు చెబుతారు. 'మరి ఒక దెబ్బయినా పడకపోతే నిజాలు బయటపడతాయా' అన్నారు పోలీసులు. అక్కడా పాతకథే. 1978లో నేను నిజామాబాదు వదిలి వెళ్ళటానికి చాలా బాధపడ్డాను. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకుంటే ఈ అనుభవాలన్నీ నా ఎదుగుదలకు అనివార్యమయ్యాయనిపిస్తుంది.

ఇక్కడ కాలేజీలో సహాధ్యాపకులతో నా స్నేహం ఇంకా కొనసాగుతూనే ఉంది. మా ప్రిన్సిపాల్ వాళ్ళు శ్రీమతి దీక్షిత్, శ్రీమతి చాకో, లక్ష్మీనరసమ్మగారు, శ్రీమతి మేరీ జయకుమారిగారు మమ్మల్ని ఆప్యాయంగా చూసుకునేవారు. విద్యార్థినులు సరేసరి. నాకు ఇంకా చాలామంది పేర్లు గుర్తున్నాయి. మల్లెమొగ్గల్లాగా ఉండేవారంతా చిన్న చిన్న ఆందోళనలతో బాధపడు తుంటే ఉమ (కెమిస్ట్రీ), శ్రీలత (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్), పద్మ (పొలిటికల్ సైన్స్), సుగుణ (ఎకనామిక్స్) జయప్రద (జువాలజీ), లలిత , క్రిస్టబెల్, జ్యోతి - అంతా విద్యార్థులకు సలహాలు చెబుతుండే వారు.

మా విద్యార్థినుల్లో అమృతలత చాలా ధైర్యంగా వుండేది. కథలు రాస్తుండేది, తర్వాతి రోజుల్లో ఆమె రచయిత్రిగా పేరు తెచ్చుకుంది.

ఒకసారి 'అమృతలత రాసింది చూడండి' అంటూ ఒక కథ లలిత నాచేతికి ఇచ్చింది. అందులో లెక్చరర్ల పాత్రలున్నాయి. 'ఈ అమ్మాయి మన మీదనే రాస్తున్నదా' అంటూ నేను చికాకు పడ్డాను. అప్పుడు, 'ఆ అమ్మాయినేమీ అనకండి, ఇది నేనే రాశాను - మీ అభిప్రాయం ఎలా ఉంటుందోనని అమృత పేరు చెప్పాను" - అన్నది లలిత. లలిత కథలు చాలా రాసింది - అచ్చు వేయకుండానే పోయింది.

నేను నిజామాబాదులో ఉండగా ఒకసారి కామారెడ్డి ఏదో ఫంక్షన్‌కి పిలిచారు. మీటింగు ఆలస్యమైంది. నేను, ఆరిఫా ఉన్నాం. నిజామాబాదు వెళ్ళే మార్గం లేక ఆ రాత్రి అక్కడే మా పూర్వ విద్యార్థినుల ఆతిధ్యంలో వున్నాం. ఒకసారి నా ఫ్రెండ్ నిజామాబాదు వస్తే అదే బస్సులో ఉన్న అమృతలత మా యింటి వరకూ దిగబెట్టి వెళ్ళింది. 'కాలేజీ లెక్చరర్లు అదృష్టవంతులు' - శిష్యులు వారిని ఆప్యాయంగా పలకరిస్తారు. మా లాయర్ల పరిస్థితి వేరు. క్లయింట్లు మమ్మల్ని చూడగానే ప్రక్కవీధిలోకి జారుకుంటారు' అన్నారు పోతుకూచి సాంబశివరావు గారు నాయని కృష్ణకుమారి గారితో. ఆవిడ నా గురువు గారు. ఆయన మా నాన్నగారి మిత్రులు. కార్యస్థలం నిజామాబాదు.

ఇలాంటి ఎన్నో మధుర స్మృతులు నా నిజామాబాదు జీవితం చుట్టూ అల్లుకుని ఉన్నాయి. ఇప్పటికీ అప్పటికీ వారితో స్నేహాలు కొనసాగుతున్నాయి. ఈ మహిళా కళాశాలను 'నిర్భయ కళాశాల'గా తీర్చి దిద్దుతున్న ఎజుకేషనల్ సొసైటీ తొలితరం సభ్యుల సంకల్పబలం ఎందరో బాలికల జీవితాలను తేజోమయం చేసింది, చేస్తున్నది. ఆ వెలుగు దారిలో మేమూవున్నాం.

# కాలేజీ లైఫ్ నాకో తీపి జ్ఞాపకం!



**Prof. V. SHOBHA**, Emeritus Professor
Ex. teaching faculty in Civics (1976-77)
Dept. of Public Administration & HRM
Kakatiya University, Warangal

స్త్రీ విద్యపట్ల అంతగా ఆసక్తి లేని రోజుల్లో స్త్రీ విద్యావ్యాప్తికై కృషిచేసిన గొప్ప వ్యక్తుల్లో శ్రీ యం. నారాయణరెడ్డిగారు ప్రముఖులని చెప్పవచ్చు.

నేను నిజామాబాదు ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి వార్షిక పరీక్షల్లో క్లాసులో ఫస్టు వచ్చినందుకు గాను 1965లో ఆనాటి నిజామాబాదు జిల్లా కలెక్టరు గారి సతీమణి, ఆనాటి రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి మనవరాలి చేతుల మీదుగా కోడూరి కౌసల్యాదేవి రాసిన, 'చక్రభ్రమణం' నవలను నేను ప్రైజుగా అందుకున్నాను. ఆ కార్యక్రమాన్ని నిజామాబాదు విమెన్స్ కాలేజీలో ఏర్పాటుచేశారు. అదిగో సరిగ్గా ఆరోజే నాకు ఆ కాలేజీలో చదువుకోవా లన్న కోరిక కలిగింది.

నేను పదవ తరగతి చదవకుండానే H.S.C పరీక్షలు ప్రైవేటుగా రాసి పాసయ్యాను. 1967లో నాకు పెళ్ళయింది. కనీసం పెళ్ళినాటికి స్కూల్ ఫైనల్ పాస య్యానన్న తృప్తి ఉంటుందనిపించింది. కాని విద్యపట్ల మా నాన్నకు గల ఆసక్తి, మా అత్తింటివారి సహృదయ త నన్ను పెళ్ళైన తరువాత కూడా విమెన్స్ కాలేజీలో చేరేలా చేసింది.

1967 నుండి 1972వరకు నేను ఆ కాలేజీ స్టూడెంట్‌నే. తెలంగాణ తొలివిడత ఉద్యమ కారణంగా నేను బి.ఏ. నాలుగు సంవత్సరాలు చదవాల్సి వచ్చింది. ఒక సంవత్సరం ఉద్యమ ఫలితంగా నష్టపోయాం. పీయూసీలో చాలామంది స్నేహితులుండేవారు. అమృతలత, ఆదిలక్ష్మి, షీలా, రజిమా, వేల్పూర్ అమృత మంచి మిత్రులు. అమృతలతది ఆర్ట్స్ గ్రూప్ నేను ఎన్‌సీసీలో కూడా చేరాను.

మా ఎన్‌సీసీ ఆఫీసర్ మీరామేడమ్ చాలా బాగా ఎన్‌సీసీ కార్యక్రమాలు నిర్వహించేవారు. కాలేజీలో ప్రేమ నటరాజన్, క్రిస్టఫర్ ఆండ్ర్యూస్ మేడమ్స్ శాంత, లీలాజ్యోతి, విజయభారతిగారు నిబద్ధత, చిత్తశుద్ధి క్రమశిక్షణ నన్ను బాగా ప్రభావితం చేసాయి. నాకప్పటికే పెళ్ళయింది. మా మేడమ్స్‌కింకా పెళ్ళి కాలేదు. హాస్టల్‌లో ఉండేవాళ్ళు. వాళ్ళు పాఠాలు చెప్పేతీరు, మాట్లాడేతీరు మాకెంతో నచ్చేవి. వాళ్ళ ఆదరాభి మానాలు మమ్మల్ని ఆకట్టుకునేవి. మాకు తెలియని ఎన్నో విషయాలు వారినుంచి తెలుసుకునేవాళ్ళం.

మాకు జీ.కే క్లాస్ కూడా ఉండేది. అయితే ఈ రోజుల్లో లాగా అప్పుడు టీవీలు, సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు లేనందు వల్ల మా మేడమ్స్ మాకు అన్ని సబ్జెక్ట్స్‌లోనూ మంచి నోట్స్ ఇచ్చేవారు. ఆదే మాకు ప్రధానాధారం అయ్యేది.

నేను బీ.ఏలో ఉన్నప్పుడు - మా చెల్లెలు ప్రభ, పీయూసీలో చేరింది. నాకు మంచి కంపెనీ ఇచ్చేది. తరువాత తను బీకాం చేయడానికి హైదరాబాదు వెళ్ళింది. నేను బీ.ఏ చివరి సంవత్సరంలో వున్నప్పుడు మాకు బాబు పుట్టాడు. అందువల్ల ఆ సంవత్సరం కాలేజీకి రెగ్యులర్‌గా వెళ్ళలేకపోయాను.

19786లో నేను వరంగల్ పీజీ సెంటర్ నుండి ఎం.ఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తిచేసి - నేను చదువుకున్న నిజామాబాదు విమెన్స్ కాలేజీలో లెక్చ రర్‌గా చేరాను. అది నాకు ఒక మధురమైన జ్ఞాపకం. అక్కడ నేను ఒకటిన్నర సంవత్సరాలు పనిచేశాక కాకతీయ విశ్వవిద్యాలయం ఆహ్వానం మేరకు నేను మళ్ళీ కాకతీయ విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌గా అపాయింట్ అయ్యాను. విమెన్స్ కాలేజీతో నా చిరకాల అనుబంధం, మేనేజ్‌మెంట్‌కి కాలేజీ మీద వున్న శ్రద్ధ, మేడమ్స్ నిరంతరకృషి, అమృతలత వంటి వాళ్ళతో స్నేహం, నాకీ కాలేజీ మిగిల్చిన మధురమైన జ్ఞాప కాలు. అందుకు నేనెంతో సంతోషిస్తున్నాను.

**Batch: 1967-71**

---

*(ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర మలి ఉద్యమంలో తెలంగాణ వచ్చేదాకా తను బ్లాక్‌జాకెట్ మాత్రమే ధరిస్తానని ప్రతినబూని ప్రత్యేక రాష్ట్రం సిద్ధించే వరకూ తను అన్నమాట నిలబెట్టుకున్నారు డా॥వి.శోభ)*

## DOWN THE MEMORY LANE



**Ms. Uma Garimella**
Ex-teaching faculty (Chemistry) (1966-74)

My association with Women's College, Nizamabad commenced in July 1966, when it was newly established. First I worked under Mrs. Chacko and then Mrs. Lakshmi Narsamma. There was never any interference either by the principal or any member of the managing committee in the discharging of our duties. I was free to order the required material for the lab and suggestions for the improvement of lab facilities which were immediately attended. A semi micro lab was also started as per the university mandate.

The UGC generously granted reference books for the enhancement of science teaching and thus we had a departmental library too! The students were from modest backgrounds and sincere. Unlike these days we never had any disciplinary problems either in the college or hostel. The going thus was smooth. My amicable colleagues made my stint more enchanting. During my tenure I had the privilege of being the hostel warden and Students' Union Advisor.

I also served as the In-charge principal whenever the situation demanded.

I had the opportunity to interact closely with the staff, office bearers, students and the support staff and was fortunate to have enjoyed their cooperation. The inaugural and valedictory functions of the Students' Union and hostel day were eagerly awaited events, and the college wore festive look on these occasions. The cultural programmes put up by the students were well appreciated.

I vividly remember..one year our Ex Prime Minister Sri P.V. Narasimha Rao, the then Hon'ble Minister for Law and Endowments was the chief guest for the inaugural function of the student's Union. There was a heavy downpour just before the programme began. We had to shift the venue to the corridors of the college and were very much disheartened. Despite the mishap, with every one's co-operation the event was a success and highly appreciated.

We conducted a science exhibition and invited students from nearby schools and colleges and elite of the town. There was a huge turnover and the exhibition was the talk of the town.

Once during the university practical examination I entered the zoology lab to convey some message to the concerned lecturer. The external examiner took objection assuming I was a student! Since then the staff members were required to put up their hair so that they could be differentiated from the students.

Needless to say I enjoyed my work at the college and at the hostel and was fortunate to have experienced the warmth and affection from every quarter.

The highlight of my job was the life at the hostel. We all lived like a family. We would sometimes skip going home just to be with friends. Wherever we went, we went together be it for a movie or shopping or a restaurant. The hostel was a second home.

The picnics to Ali sagar and Nizam sagar overnight trips to Nagarjunasagar, Ajanta and Ellora Caves, study tours to alcohol and sugar factories etc., added spice to our lives. The long evening walks along the sugarcane fields were something which I always cherish.

I signed off my association with the college in 1974 as I relocated to Mumbai where I continued teaching and achieved a lot but I consider my stay at Nizamabad as one of the most memorable phases of my life.

Thank you for giving me an opportunity to express myself and I sincerely wish the college to win many more laurels.



*It is better to be unborn than untaught; for ignorance is the root of misfortune -Plato*

## PUCCA HYDERABADI TURNED HAPPY NIZAMABADI !!



**Dr. G. Satya Jaya Pradha**
Ex-Teaching faculty (Zoology) (1967-2003)
Ex-Principal (2003-05)

I am a 'Pucca Hyderabadi'. My entire education was in institutions within Secunderabad. 31st August 1967, was a horrifying day for me since I had to travel around 167 kms away from home. I was brought up in such a way that I never crossed a circumference of 10 kms in any direction from my home in Secunderabad.

The thought of staying away from my parents for the sake of a job, after my post graduation in zoology, confused me. I was convinced by my father Late G. Seetharamaiah garu and I prepared to travel to Nizamabad by train accompanied by him. Directly I reached the college and confirmed my destiny by seeing the board of Women's College, Nizamabad, run by Women's Education Society established in 1965. It was all because of my father's encouragement which motivated me to work at a far off place. He valued woman's education that much! I was educated by him with a strong intention, whereas in those days, 90% of people didn't want girls to be educated.

We were then, directed towards a big gate and as I entered the gate I was spellbound to see a big rose garden with fully blooming and colourful roses. I stopped for a while to admire them. A few minutes later I was asked to wait in the Principal's chamber. I was expecting an aged and a very serious lady to be present but to my pleasant surprise I saw a very young lady with a long hair neatly braided, tall and delicate to look at. She was also very soft spoken. She was none other than Dr. Ms. Vizia Bharathi, the In-charge principal. She welcomed us with a smile and conversed with my father. We both were much impressed. Without much delay she proceeded with all the formalities with the consent of the secretary Mr. M. Narayana Reddy garu and finalised my appointment that day itself.

Now my father left me, in the new place, where I had to stay in a hostel attached to the college campus and the very feeling brought nausea to me. But, I had to respect my father's words. Soon I was introduced to another young lady Ms. Meera Raju, the Head, Department of Zoology, who joined the college fifteen days earlier to me. I was guided by her to the Department and was made to feel comfortable. Soon we both were friends. From then onwards, for many more years, we worked with devotion, for the progress of the students.

The ever green mango trees, the tall ornamental palms, bushy tamarind trees, a well planned botanical garden, the beautiful rose garden and the green sugarcane fields around the college reminded me of Tagore's Shantiniketan which I read about in books. The pleasant environment slowly soothed my feelings of staying away from home. I am a staunch lover of nature hence I compromised.

Zoology lab where I had to work was then established to the required extent with sufficient museum specimens and necessary equipment. I started teaching degree students as a nervous fresher and also playing the role of a friend among students. In a very short time all my colleagues made me feel one

among them. We would play shuttle in the well built court and we used to move together in groups to places of short distances. The management members, Sri.M.Narayan Reddy garu and Sri.M.Ganga Reddy garu were very committed and respectable who took special care of all the matters and issues related to the college. We were given free hand to improve and develop our laboratories. Added to this a good library was already established with hundreds of reference books related to all subjects. It was an adorable place for me. I loved to enhance my knowledge.

I made use of all the facilities provided by the college and taught hundreds of students to my satisfaction. I loved the college, its environment and completed my tenure of 38 years of teaching and administration too. Moreover I feel proud to say my students have joined the college as my colleagues to make a mention, Mrs. Habeebunnisa, Dr. Sadia, Mrs. Aparna and to make a special mention Dr. A. Rama Devi from Andhra University is also our colleague who devoted their time and knowledge to raise the standards of the students.

Finally, I wish to conclude my memoir with a memorable incident. One evening a banded krait, a poisonous snake, crawled towards the zoology lab corridor from the fields around. The night watchman luckily saw it and killed it. The next morning we had fun and discussion over the snake, for it recognised the correct place to crawl in and to join the other animals inside. How did it come to zoology lab was analysed later. The results of the analysis were something like this. The tube light in the corridor attracted insects, insects in turn attracted the frogs and toads, to prey upon these creatures the snake crawled, unfortunately killed by watchman to be preserved in our lab. So, at last it took a permanent place in the college museum.

The students of the college since the inception were very active and disciplined. Women's college, Nizamabad has a special agenda of conducting various activities every year to bring out the talent in the students. Many of them have represented the college in various fields. They also have settled down in good jobs and showing their abilities in handling elite positions and portfolios.

The staff and students used to work together to celebrate the grand college day function every year to make it a memorable event marking the uniqueness of the college. The college attained a good reputation. Students, who passed out, became mothers and encouraged their daughters and granddaughters to join the college as it inspired a feeling of safety and security in them. The ideal for which this institution has worked was realised through all our efforts!



Alumna-2004-07

**Dr. SUMMAYYA KAUSER**

**Ph.D in Physics, Jawaharlal Nehru Centre for Advanced Scientific Research, Bangalore.**

**Presently pursuing Post Doctorate Research, Indo Korean Institute of Science & Technology, Bangalore, India.**

**Visiting Scholar to Royal Melbourne Institute of Technology, Melbourne, Australia.**

## MY GOLDEN DAYS



**Ms. Premalatha Raj**
Ex-Teaching Faculty (English)
(1970-80)

It was on a cold winter morning in November 2016, that I received a call from Dr. Amruthalatha, Alumna, Women's College, Nizamabad, asking me to pen a few words about our college on the occasion of its Golden Jubilee.

This took me back to that day in 1971, the 10th of August, when I entered the precincts of our college with joy in my heart and dreams in my eyes. It was my first job and I, was really excited to be a teacher.

I had just completed my M.A. exam and was thrilled to get the appointment letter. My journey was from a small village in Palghat, Kerala to Nizamabad about which I had had no ideas. I was happy because it was a Women's college. When I saw the Shiva temple and the sacred tank, I was sure that things are going to work for me, and definitely it was an auspicious beginning to my more than 3 decade long career as an English Professor.

Our College at that time was an **E** shaped small tiled buiding, with around 10 class rooms, 4 labs and a wonderful library. It was augmented by a beautiful rose garden with 60 varieties of roses and a green botanical garden with exotic plants and trees. I remember seeing the strawberry trees there for the first time.

Women's College, Nizamabad was my Shantiniketan. I enjoyed taking classes under the trees with the chirping of birds and the poems of Wordsworth, Shelly and Byron.

We the members of the staff were all young, in our early twenties and Mr.Narayan Reddy and Mr.Ganga Reddy used to guide us in all our activities. We had our College Day celebrations, with competitions in various fields, with dances and skits in English, Telugu and Urdu. We had our Sports days and had Courts where we played Shuttle and Table tennis.

We had our hostel, and as a hostel warden, I think I was very strict. I remember our cook Rajaiah, peons Mallamma and Narsamma. We always looked forward to our Hostel Days, when we could eat our favourite Mutton Biriyani.

During weekends, with my friends - Aruna, Bhanu, Savitha, Arifa, Jaya, Chaya I used to go to the movies, dressed up like Hindi movie heroines ! I remember our Urdu Lecturer Mrs Arifa, was a real movie buff.

I treasure these sweet memories and I feel very proud to have been a part of that great institution.

It was literally a heaven on Earth for me for those wonderful 10 years, that I spent there from 1970-1980. May God Bless my Womens' College with many more grand years of service.

## IT IS AN ICONIC INSTITUTION



**Ms. G.Pushpa Reddy,USA**
Ex-Teaching faculty, Department of English
(1976-77)

Women's College in Nizamabad is an iconic institution. Fifty years ago it came into existence primarily through the pioneering spirit and vision of the then young and idealistic lawyer and Member of Parliament, namely Sri M.Narayan Reddy.

Sri Narayan Reddy is a champion and advocate for women's education, he realized that educated women can contribute not only for their family's well being but also to the society at large.

Education is empowerment to stand on your own feet, to earn a living and freedom from oppression. When you educate a woman you educate the whole family. Educated women also become enlightened citizens, and hence partake more in their government.

Many thousands of young women would not have had the opportunity for higher education without this Women's College and Women's Hostel. Today it may seem quaint, when there is a college at every street corner, but this Women's College in Nizamabad was a beacon of hope for a lot of young women when it was started 50 years ago.

I attended this college for three years and later taught here for a year after obtaining an M.A.

When I was a student here, it was a small college so it gave me an opportunity to participate in Student Govt., debating competitions and English Language plays.

Two of my aunts, two sisters and some cousins also attended college here. Being a place just for women, with women lecturers proved a safe environment for the young women who came to learn here and a relief to their parents.

It can be unequivocally stated that at least two generations of women from Nizamabad district would not have attended college if it were not for this Women's College. Many have pursued careers and jobs.

The college campus is also very beautiful , with rose gardens and shade trees. A serene place conducive to learning. My favorite was the long verandas with iconic women's portraits. There was Sarojini Naidu, Kasturba Gandhi, Durgabai Deshmukh, Nayantara Sahgal , all these famous women so inspiring to anyone who walked on these verandas everyday.

Congratulations on this Golden Jubilee Celebrations ! May we celebrate many more!

**Batch: 1970-72**

## ALMA MATER




**Dr. K. Vijaya Kumari**
Ex Teaching Faculty (English) 1980-2010
Ex-Principal 2010-13


I fondly cherish the memories of my Alma Mater, the Shanthi Nikethan like abode. The pride it gives me to belong, the days spent and the moments of joy flash in my mind as a whiff of fragrance. My second mothers, so many of them and each did I love and respect, kind by heart and intelligent in mind, my very solution to every problem.

Today I leave and bid "Au revoir" to this lovely and wonderful place, tears from my eyes, roll trickling down! They remind me of joyous and naughty teen days.I take pride being the alumna of this glorious college. The torch bearer heralding the path of wisdom and light.

Now we as loyal daughters hold our heads high in praise of you my Alma Mater. We will cherish you forever; keep the goals you set before us. We will forever be faithful, loyal to you my dear Women's College the Alma mater, the home of learning.

Beneath the trees within the halls, dear college we give praise to you, and pledge unfailing loyalty. we honour you not for our gain, but to make known your majesty the truth and the courage that remain, We shall not mar your shining name, whose gleam our songs will ever renew, as your fame will never cease but each new year rejoices to see.

Right in the heart of the town stands our college in the vicinity of serene surrounding, near the shrine of Lord Shiva. We love the green environs with its awesome beauty; like Shanti niketan. We love its winding corridors and ivied walls where the portraits of women of eminence are hung to glance, reflect and to emulate. Many happy hours had we spent here. Here friendships were made from all walks of life and different cultures. These friendships will be enduring. We shall never forget those we have met here. Memories we cherish of this college will never perish. When on life's hard stones you stumble, pray to God to be your guide, think of Women's college and your stride is right.

When we are young and when we are old wherever we may be; our hearts and minds will always hold and cherish the thought of you.

The hours are flying, the college days are dying and we praise of the days gone by and sing to a fleeting hurrah. The queen she is, first in the hearts, all our praises to you pure as the mountain snow, deep as blue sea, clear as crystal fountain, cedar strong our love shall be. The time is not long, rest from your search of knowledge; join us in the last hurrah. We came to you to learn and search and learn to reach beyond.

As first years, we adore, as second years we explore and carve our names on the ancient walls, as finals we patrol her and as seniors we extol her and weep to leave forever her sacred halls.

With a sigh I realize the close of a long lasting relation, the end of the best part of our lives. Our Women's college we bid you an "Au Revoir". This is not the end but rather beginning of the next stage of our life.

**Batch:1973-76**



*Genius begins great works; labour alone finishes them -Joseph Joubert*

## INSTITUTION HONOURS YOUR SERVICES




**Sri K. RAJENDRA KUMAR, IPS,**
DGP (Jammu & Kashmir)
Served as Lecturer in Zoology
(1981 - 84)

*Sri K. Rajendra Kumar was born and brought up in Nizamabad.*

*He completed his schooling at Sri Nutana Vysya School, Nizamabad. He worked as a Lecturer at Women's College in Nizamabad, before getting selected to the IPS in 1984.*

*He was appointed as the Director General of Police (DGP) for the state of Jammu & Kashmir.*



**Principal & Members of Teaching Staff - 1968-69**
**Women's College, Nizamabad.**

## అనుభవజ్ఞులైన అధ్యాపకుల నీడలో...



**డా॥ వి. వసుంధరాదేవి,** ఎం.ఏ;ఎం.ఫిల్; పి.హెచ్‌డి.
అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ పొలిటికల్ సైన్స్
(Alumna)

నేను టెన్త్ చదువుతున్నప్పుడే నాకు తెలుసు- ఇంటర్మీడియట్లో నేను విమెన్స్ కాలేజీలో చేరబోతున్నానని. కారణం - మా ఇద్దరు అక్కయ్యలూ, మా పక్కింటి అక్కయ్యలూ అందరూ కూడా అదే కాలేజీలో చదివారు. అదీగాక - మీరామేడం మా ఫ్యామిలీ ఫ్రెండ్. మా నాన్నగారిని ఆవిడ 'డాడీ' అని పిలిచేవారు. అలా మా నాన్నగారికి ఇంకో కాలేజీకి పంపాలన్న ఆలోచనే వుండేదికాదు.

అలా నేనూ, మా స్కూల్లో నాతో పాటే టెన్త్ చదువుకున్న మా ఫ్రెండ్స్ - విమెన్స్ కాలేజీలోనే జాయినయ్యాం. కొందరు ఆర్ట్స్, మరికొందరు సైన్స్ గ్రూపులు తీసుకున్నాం. ఇంగ్లీష్, తెలుగు క్లాసెస్‌లో మాత్రం మా పాత ఫ్రెండ్స్ అందరం కలుసుకునేవాళ్ళం.

ఇంటర్ ఫస్టియర్‌లో ఎన్.సీ.సీ, ఎన్.ఎస్.ఎస్‌లో జాయిన్ అయ్యాను. కాలేజీలైఫ్, కాలేజ్ ఎజుకేషన్ అంతా బావుండేదిగానీ పాలిటెక్నిక్ కాలేజ్ గ్రౌండ్ దాటడమే మాకు గగనమయ్యేది. మాలో కనీసం పదీ, పదిహేను మంది జిల్లా పరిషత్ కార్యాలయం ముందు చేరిన తర్వాతే - అందరం కల్సి గ్రౌండ్ దాటేందుకు సాహసించేవాళ్ళం. మేము తెల్ల లంగా ఓణిలతో వస్తుంటే - 'చెల్లెమ్మా! బావెప్పుడు పోయాడమ్మా!' అని శోకాలు పెట్టినట్టుగా రాగాలు తీస్తూ మమ్మల్ని ఏడ్పించేవాళ్ళు. మా కాలేజీ దగ్గరవుతున్నకొద్దీ మాలో భయం పోయేది.

నేను కాలేజీలో గడిపిన ఐదు సంవత్సరాల్లో ఎన్.సీ.సీ, ఎన్.సీ.సీ, స్పోర్ట్స్ & గేమ్స్, కల్చరల్, లిటరరీ యాక్టివిటీస్ అన్నింట్లోనూ పాల్గొనేదాన్ని. నాకు డిసిప్లిన్ గానీ, పంక్చువాలిటీగానీ, ఫిట్‌నెస్ గానీ ఎన్.సీ.సీ నేర్పితే - ఎన్.ఎస్.ఎస్ నాకు తెలీని ప్రపంచాన్ని పరిచయం చేసింది.

కాలేజీడే వస్తోందంటే మాకు పెద్ద పండుగలా వుండేది! మాకు డాన్స్ నేర్పించడానికి డ్యాన్స్‌మాస్టర్, మానిటరింగ్ చేయడానికి పద్మామేడమ్, పాటలు చక్కగా పాడే రోహిణీ మేడమ్ తమ తోడ్పాటు నందించేవారు. బ్రహ్మయ్యగారు మేము మేమేనా అన్నట్టుగా మాకు అందంగా మేకప్ చేసేవారు.

ప్రతి సంవత్సరం నాకు ఎన్నో ప్రైజులు వచ్చేవి. ఎన్.ఎస్.ఎస్ క్యాంపులకీ, ఎన్.సీ.సీలో సికింద్రాబాద్‌లో జరిగే పెరేడ్ గ్రౌండ్స్‌కీ వెళ్ళేదాన్ని.

డిగ్రీ జీవితం నాలో చదువుపట్ల ఎంతో ఆసక్తినీ, పోటీతత్వాన్నీ పెంచింది. ఇంటర్నల్ అసెస్‌మెంట్‌లో పావు మార్కుకోసం కూడా ఎంతో కష్టపడేవాళ్ళం. డిగ్రీ అయిపోయిన తర్వాత నాకు పీజీ ఎంట్రెన్స్‌లో పొలిటికల్ సైన్స్, హిస్టరీ, ఎకనామిక్స్, ఎల్ఎల్‌బీ, బి.ఎడ్‌లలో సీటు వచ్చింది - కానీ నేను పొలిటికల్ సైన్స్ ఎంచుకున్నాను. కారణం - పద్మా మేడమ్ గారి మీదున్న అభిమానం. ఆనాటికీ, ఈనాటికీ ఆవిడ మీదున్న ఆ అభిమానం ఇసుమంతైనా తగ్గలేదు. పద్మా మేడం పీహెచ్డీ చేయడానికి వెళ్ళినపుడు ఆవిడ స్థానంలోనే నేను అపాయింటయ్యాను.

అయితే నేను తెలుగు మీడియం స్టూడెంట్‌ననీ, ఇంగ్లీష్ చెప్పడానికి రాదనీ భానుమేడం నన్ను ఇంటర్వ్యూలో రిజెక్ట్ చేసినట్టుగా తెలిసింది. అపాయింటయిన మొదటి క్యాండిడేట్ జాయిన్ కాక పోవడం వల్ల - నాకు అపాయింట్‌మెంట్ ఆర్డర్‌ని ఇంటికి పంపించారు. అపాయింట్‌మెంట్ ఆర్డర్‌ని చూసిన మా నాన్నగారి ఆనందానికి హద్దుల్లేవు. రోజూ కాలేజీకి వెళ్ళిరావడానికి ఆ రోజే నాకు టీవీయస్ మోపెడ్ కూడా బుక్ చేసారు.

నేను కాలేజీలో లెక్చరర్‌గా అడుగుపెట్టిన తర్వాత

నాకు పాఠాలు చెప్పిన మా లెక్చరర్స్‌తో కలిసి స్టాఫ్ రూంలో కూర్చోవడం, వాళ్లతో పాటు భోంచేయడం చాలా కొత్తగానూ, భయంగానూ వుండేది.

నాకు ఇంగ్లీష్ రాదన్న భాను మేడం కామెంట్స్‌ని నేను ఛాలెంజ్‌గా తీసుకున్నాను. ఆవిడ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా వున్నప్పుడు - ఆవిడ గది పక్కనే వున్న క్లాస్‌రూంలో నేను పాఠాలు చెప్పేదాన్ని. నేను ఇంగ్లీష్ మీడియంలో క్లాసెస్ చెప్పడానికి ప్రతిరోజూ ఎనిమిది గంటలు కష్టపడాల్సి వచ్చేది. అందులో భాగంగా - నా డిగ్రీ ఫ్రెండ్స్ ముందూ, అద్దం ముందూ క్లాసెస్ ఎలా చెప్పాలో ప్రాక్టీస్ చేసేదాన్ని. చివరకు - నన్ను కామెంట్ చేసిన భాను మేడమ్‌తో - 'ఆ అమ్మాయి బాగా చెప్తోంది!' అన్పించుకున్నాను.

నాకు పాఠాలు చెప్పిన శ్రీలతమేడం దగ్గర నేనెన్నో విషయాలు నేర్చుకున్నాను. నాకు ఆవిడంటే ఎనలేని అభిమానం - ఆవిడ క్లాసెస్‌కి వెళ్లేతీరు, ఆవిడ ప్రిపరేషన్ విధానం నాకు చాలా నచ్చేవి. అదృష్టవశాత్తు నేనూ, శ్రీలతామేడం రెండేళ్లపాటు ఒకే ఇంట్లో వున్నాం. వయోభేదం మరచిపోయి మంచి స్నేహితుల్లా మెలిగే వాళ్ళం. మాకు ఎలాంటి డిస్టర్బెన్స్ వుండొద్దని మేమిద్దరమే వేరే స్టాఫ్‌రూంలో కూర్చునేవాళ్ళం.

లెక్చర్లిచ్చే సమయంలో శ్రీలత మేడమ్ వాక్ ప్రవాహం చూసి మేమంతా అబ్బురపడేవాళ్ళం. కానీ ఎందుకో... శ్రీలతామేడమ్ తను క్లాసులు చెప్తోన్న సమయాల్లో తనకి 'ఫ్లో ఆఫ్ స్పీచ్' తగ్గుతోందన్న భావన వచ్చి- తనంతటతానే వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నారు. ఉత్తములైన అధ్యాపకుల నైతిక బాధ్యతకి ఆ సంఘటన మచ్చుతునక! క్లాసులు ఎలా చెప్పాలో, లెక్చరర్స్‌కి తమ టీచింగ్ విధానాలపట్ల ఎలాంటి చిత్తశుద్ధి వుండాలో... నేను వారి దగ్గరే నేర్చుకున్నాను.

నా వివాహం విషయంలోగానీ, పిల్లల పెంపకం విషయంలోగానీ సవితా మేడం పాత్ర ఎంతో వుంది. నా ముప్పై రెండేళ్ళ టీచింగ్ అనుభవంలో ఏనాడూ 'వసుంధర మేడం ఈరోజు బాగా చెప్పలేదు!' అన్న కామెంట్‌ని నేను విన్లేదు.

నేను పాఠాలు చెప్తున్న సమయంలో నా పిల్లల కళ్ళల్లో కనిపించే మెరుపులకి - నేను ఎప్పటికప్పుడు రీచార్జ్ అవుతూ - ఎంతో యంగ్ అండ్ ఎనర్జిటిక్‌గా ఫీలవుతూ వుంటాను. నా పిల్లలతో నాకున్న అనుబంధం అలాంటిది, ఆ ప్రేమాప్యాయతలు కొనసాగుతూనే వున్నాయి.

నాకీ సమాజంలో ఓ గుర్తింపు తెచ్చిన మా కాలేజీ వ్యవస్థాపకులు శ్రీ యం. నారాయణరెడ్డిగారికీ, శ్రీ యం. గంగారెడ్డిగారికీ నేను సదా రుణపడి వుంటాను.

I feel my self proud to be a teacher that too in the same college where I studied.

బ్యాచ్ : 1976-1981




Welcoming the guests: Dr. D. Vasundhara Devi

# స్వర్ణాక్షర మాలిక



**బి. నీరజ**,ఎం.ఏ.
తెలుగు లెక్చరర్
(Alumna)

నేను ఈ కళాశాలలోనే 1995లో డిగ్రీ పూర్తిచేసి, గత ఐదు సంవత్సరాల నుండి ఈ కాలేజీలోనే అధ్యాపకురాలిగా పనిచేయగలగడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ముఖ్యంగా - నాకు చదువుచెప్పిన అధ్యాపక బృందంతో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉంది.

ఈ కళాశాలను మాజీ పార్లమెంట్ సభ్యులు యం. నారాయణరెడ్డిగారు యాభై రెండేళ్ళక్రితం మహిళల కొరకు స్థాపించడం జరిగింది. ఆ రోజుల్లో జిల్లాలో మహిళా కళాశాల ఇది ఒకటే ఉండడం వల్ల అందరూ ఈ కళాశాలలోనే చదివేవారు.

కళాశాల వాతావరణం ప్రశాంతంగా - ఎటు చూసినా చెట్లు పచ్చదనంతో వుండేది. ముఖ్యంగా గులాబీ పూలతోట మమ్మల్ని ఆకట్టుకునేది. పెద్ద ఆటస్థలం, తినడానికి క్యాంటిన్ ఉండేవి, అపుడు ప్రిన్సిపాల్ మీరామేడమ్‌గారు ఒక బాధ్యతాయుత ఆదర్శ ప్రిన్సిపాల్‌గా ఉండేవారు. క్రమశిక్షణకు మరో పేరుగా ఉండేవారు. ఇప్పుడు ఉన్న అధ్యాపకులే ఆరోజుల్లో మాకు పాఠాలు బోధించేవారు. ప్రతిరోజూ పాఠాలు చెప్పి పరీక్షలు నిర్వహించేవారు. మేము కూడా మంచి మార్కులు తెచ్చుకునేవాళ్ళం. మేము క్రమం తప్పకుండా కళాశాలకు వెళ్ళేవాళ్ళం.

విజ్ఞాన వికాసానికి మంచి గ్రంథాలయం కూడా ఉండేది, మా తరగతికి సంబంధించిన పుస్తకాలే కాకుండా ఇతర పుస్తకాలు కూడా వుండేవి. ముఖ్యంగా జి.కె, సామెతలు, కవులకు సంబంధించిన పుస్తకాలు ఎన్నోరకాల డిక్షనరీలు, పత్రికలూ మాకు అందుబాటులో వుండేవి. మేము వాటిని చదివే - పరీక్షలు రాసేవాళ్ళం.

ఎన్.ఎస్.ఎస్(జాతీయసేవాపథకం)లో భాగంగా - మా సీనియర్ అక్కయ్యలతో కలిసి మేము ఎన్నో క్యాంప్స్‌కి వెళ్ళేవాళ్ళం. మాకు వసుంధరమేడమ్, విజయ మేడమ్ ఇన్‌చార్జ్‌గా వుండేవాళ్ళు. రోడ్లను పరిశుభ్రంగా ఉంచడం, మొక్కలు నాటడం, పిల్లలకు వైద్య సౌకర్యాలు అందించడంతో పాటు పాటలతో అక్షరాస్యత విషయంలో ప్రజలను చైతన్యవంతులుగా చేస్తూ ప్రతిసారి దాదాపు పది రోజుల క్యాంపు నిర్వహించేవాళ్ళం.

కళాశాలలో రంగోలి, మెహిందీ పోటీలు, కబడ్డీ, ఖోఖో, టెన్నీకాయిట్ ఆటలు నిర్వహించేవారు. నేను ప్రతి పోటీలో పాల్గొనేదానిని, చివరి సంవత్సరంలో గులాబీ తోటలో నేను, నా స్నేహితులు కలిసి సరదాగా ఫోటోలు దిగాము. గులాబీతోటలో ఎన్నో రకాల గులాబీపూలు గుబాళించేవి.

అధ్యాపకులందరూ మాతో స్నేహితులుగా వ్యవహరించేవారు. మాకు వారి సహాయ సహకారాలందించేవారు. సరియైన సూచనలూ, సలహాలూ ఇచ్చేవారు.

మా కళాశాలకి నేను అధ్యాపకురాలిగా రావడం, నా జీవితంలో ఒక మహత్తరమైన ఘట్టం. విద్యార్థినులకు బోధించడం, ముఖ్యంగా నాకు బోధించిన అధ్యాపకులతో కలిసి నేను విద్యార్థినులకు బోధించడం గర్వంగా ఉంది. అదే వాతావరణం, అదే గులాబీతోట, ఆ ఎన్.ఎస్.ఎస్, ఎన్.సీ.సీ, కార్యక్రమాలు ఇప్పటికీ ఉండడటం నాకు మహా థ్రిల్లింగ్ కలిగిస్తుంది. అప్పటికీ ఇప్పటికీ తేడా ఏమీలేదు. కానీ నేను చదువుకున్న రోజుల్లోకంటే ఇప్పుడు సాంకేతికంగా కాలేజి ఎంతో అభివృద్ధి సాధించింది.

నేను చదువుకున్న కళాశాల విజయవంతంగా యాభై సంవత్సరాలు పూర్తిచేసుకొని రంగరంగవైభవంగా స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా వుంది. అందులో అధ్యాపకురాలిగా ఉంటూనే యూనియన్ మెంబర్‌గా కూడా సేవలను అందించే అవకాశం కలగడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

బ్యాచ్ : 1992-1995

# నా కాలేజీ అనుభవాలు



జి. హేమలత, M.A (Eco)
Lecturer in Economics
(Alumna)

టెన్త్ చదివిన స్కూల్ భవంతిని వదిలి, మొదటి సారిగా విమెన్స్ కాలేజీలో అడుగు పెట్టినప్పటి అనుభవం ఇప్పటికీ మరిచి పోలేను. ఆ పచ్చదనం, విశాలమైన తరగతి గదులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు నేర్పిన పాఠాలు, వారి క్రమశిక్షణ, అడుగడుగునా వారందించిన ప్రోత్సాహం మరిచిపోలేను.

ప్రతియేటా మా కాలేజీలో నిర్వహించే వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనే దాన్ని.

ఇంటర్ హెచ్.ఈ.సీలో నాకు మెరిట్ స్కాలర్‌షిప్ రావడానికి, డిగ్రీలో క్లాస్ టాపర్‌గా రావడానికి తోడ్పడిన లెక్చరర్స్ అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఎడపల్లి, బ్రహ్మణపల్లి గ్రామాల్లో మా కాలేజీ వాళ్ళు నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్ శిబిరంలో పాల్గొని, మూఢ నమ్మకాల వల్ల కలిగే నష్టాల పట్ల ప్రజలలో అవగాహన కలిగించేందుకు మేము లఘునాటికలను కూడా ప్రదర్శించాం.

ఆ రోజుల్లో క్లాసెస్ డుమ్మా కొట్టి సినిమాలకు వెళ్ళడం, ఎవరికంటా పడకుండా కాలేజీ క్యాంటీనులో దాక్కోవడం - మరునటి రోజు మా ప్రిన్సి పాల్ మీరామేడంచే తిట్లు తినడం ఇంకా గుర్తున్నాయి.

ఇంటిమీద బెంగతో ఒకరోజు క్లాసులు ఎగ్గొట్టి, ఇంటికి వెళ్ళాలనిపించింది. కాలేజీ గేట్లు మూసి వుండడం వల్ల, దొడ్డిదారి వెతుక్కొని ఇంటికి వెళ్ళే ప్రయత్నంలో... మా ప్రిన్సిపాల్ మేడమ్ గారికి అడ్డంగా దొరికిపోయి నానా చివాట్లు తిన్నాను. మా కాలేజీ గేట్లను చూసినప్పుడల్లా ఆ రోజు జరిగిన సంఘటన, నా హోమ్‌సిక్‌నెస్ గుర్తుకొచ్చి నవ్వొస్తుంది.

మా కాలేజీలో ఎటుచూసినా పచ్చదనం కనిపించడంతో - మా ఫ్రెండ్స్ అందరం కాలేజీను శాంతినికేతన్‌గా అభివర్ణించేవాళ్ళం.

కాలేజీలో నిర్వహించే 'ఫ్రెషర్స్‌డే' & 'ఫేర్‌వెల్ పార్టీ'లలో ఎంతో ఉత్సాహంగా పాల్గొనే వాళ్ళం. ఈ విధమైన పార్టీలు ఆ రోజుల్లో ఏ కాలేజీల్లోనూ నిర్వహించేవాళ్ళుకాదు. అలా విజ్ఞానంతో పాటు వినోదాన్నీ పంచడంలో మా కాలేజీ ఎప్పుడూ ముందుంటుంది.

ఒక విద్యార్థినిగా, ఒక అధ్యాపకురాలిగా ఎదగడానికి తోడ్పడ్డ ఈ కాలేజీ మేనేజ్ మెంట్‌కూ, నాకు బోధించిన లెక్చరర్సందరికీ మన స్ఫూర్తిగా నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

బ్యాచ్ : 1992-1996



SWAMI RAMANAND THIRTH - 1965



SRI.T. HAYAGRIVA CHARY CHAIRMAN Telangana Regional Committee (TRC) - 1966

## MY WOMEN'S COLLEGE

*First Student admitted in the College*



**Ms. Habeebunnisa Begum**
(Alumna)
**Served as Demonstrator (Zoology)**
**(1970-2004)**

Writing a few words of acknowledgement about the college, I incessantly started working about the grandeur of the college. It's not an edifice of education but an institution for moulding the life that would follow after the stint in this college.

It is not the euphemism what I am using but is the essence of this college. This college is the epitome of comprehensive and holistic education. In their formative years, girls can be transformed into independent, self- reliant and responsible citizens of the country.

I have resplendent memories from the day one. The moment I stepped into the sanctum of this college, I felt grateful at the ambience, the lawn, the botanical garden, labs, classrooms and just everything has been pleasant.

I would stroll down the aisle, the lawn, the corridors, every nook and corner of this college as a free bird. Being a girls' college has been an added advantage bestowed upon girls to be carefree while in the premises.

The bountiful scoop has been another rich experience of studying under the guidance of my teachers. It has helped me not just to achieve a certificate of graduation but has also helped me to become mature enough to pass through the trials and tribulations of life. I would unequivocally say that my teachers' contribution in making me what I am has been colossal. They taught me "to speak silver and reply in gold."

My parents' contribution has been significant and substantial in getting me admitted in this vibrant college, and what would I do if this college would not have been there. So I would unreservedly indebted to Mr. Narayan Reddy Sir and Women's Education society. The adjunct of being the 'First Student' of this college is invariably satisfying and unparellely honouring for me.

I hope and pray that this college exists till eternity and help the girl students to grow and become self- reliant and virtuous human beings in the years to come.

My prayers and blessings are always there for every student of this college. My complements will remain forever.

**Batch: 1965-69**



SRI. C.D.DESHMUKH, Former Central Finance Minister and SMT. DURGABAI DESHMUKH - 1970



PROFESSOR L.CARROL KING OF U.K IN 1971

## OUR COLLEGE



**Dr. Sadia Begum,** M.Sc.,Ph.D
Associate Professor in Zoology
(Alumna)

I joined this college in 1975 to study intermediate course with Bi.P.C group. The college then was exactly ten years old. On the first day itself classes were started .Our class strength was eighty and were divided into four batches in the first week. We had practical every week both in the first year and second year. We were very fortunate to learn all the practical skills, their applications, precautions etc., in all the four subjects. Our labs were well equipped according to syllabus and were the best labs in the district. I remember the skills till today and also use them in my daily life whenever, wherever necessary.

In 1977 once again I joined the college for degree course with Botany, Zoology and Chemistry as my optionals. The lecturers were the same who taught me in intermediate, Late Dr. Meera, Dr.G.Satya JayaPradha, Late Dr.M.Vijaya Lakshmi. Mrs.I.Sulochana Devi, Mrs Premalatha Raj, Late Mrs.K.Aruna Kumari, Late Mrs.T.Chaya, they all have excelled in their teaching and it is their efforts which made us shine.Miss .Francisca Reddy the then physical directress taught us the rules of all games.

In 1982 after completing my post graduation from Osmania University, Hyderabad I joined the college as lecturer in Zoology. This was my second phase of student life in the college, because apart from teaching I learnt the important lesson for day to day life. My madams taught me to serve the elders, to adjust as married women to bring up children etc., they in a way taught me 'Aadab-E-Zindagi .,ie the morals of life ,which is very essential in ones life. If education carves a statue , morals colour the statue and coloured statue looks most beautiful. So no words can crystallize the gratitude I owe to them.

Our members of management Mr. Narayan Reddy and Late Mr.M.Ganga Reddy, I consider them also as my teachers .They guided and encouraged us by their inspiring speeches on national festivals and other functions. I covey my heartfelt thanks to them.

Our department of Zoology recently named after the renowned ornithologist and naturalist Padma Vibhushan, Dr.Salim Ali, is an excellent lab in the town. It has an air conditioned museum with rich collection of rare specimens ,Physiology lab with latest equipment, excellent Olympus microscopes attachable to computer , LCD projector with smart board and Wi-Fi.

The department also has a good number of outstanding students to its credit like Mrs Dorcus Aruna, IAS, Mrs .Chandra Yadav Reddy IRS, Mrs.Haritha,Deputy Commissioner, commercial taxes, Hyderabad.

The department is highlighted every year by meritorious students like Sumera Zareen scored 100 of 100 marks ,Tasmia Nishath was a district topper and got 2nd rank in OUCET ,in 2013,Nimra and Jadhav Suhasini scored 98 of 100 .

I feel the department is the richest as three lecturers served the institute as principal.

I wish and pray that the college achieves laurels in future.

**Batch: 1975-80**

## MEMORABLE DAYS OF MY COLLEGE



**S. Aparna,** M.Sc.
Lecturer in Zoology
(Alumna)

College is a place where we get a strong foundation for our career. My college days were probably the best days of my life. I had the privilege to pursue my education in Women's College, Nizamabad, one of the reputed institutions in Telangana.

Our college is in prime locality with a beautiful campus, good infrastructure, vast library with thousands of books and journals, well equipped science labs and highly qualified teaching faculty.

Our college is known for its freedom of expression and famous in providing various academic and extra-curricular opportunities.

The college provided me the necessary tools to enhance my skills and also taught me valuable knowledge about the world, people and important concepts that enabled me to become more successful in my life.

I pay tributes to my entire faculty for their support and encouragement in all aspects. They taught me to see only the positive side of difficulties and how to over come them.

I am closely associated with all the non-teaching staff as my father Mr. Limba Reddy, served this institution as Office Superintendent.

I have always had a special appreciation and regard for Zoology Department. All the lecturers who taught me Zoology inspired me to do post-graduation.

I am thankful to the management for giving me the opportunity to serve as a lecturer in Zoology Department.

I feel proud and cherish the memories of every moment in my college life.

**Batch:1987-92**



## LIGHTED TO LIGHTEN....



**Shajiya Samreen,** M.A
Lecturer in English
(Alumna)

Women's College, a college holding a wonderful track record of five decades is listening its name and reputation in the entire Telangana state.

The college functions with a determination to prove its motto "Lighted to Lighten." In fact the college rather than manufacturing the students gave birth to the intellectuals.

It is the outcome of the efforts of the lecturers who possess a highly experienced track record. They played their role as torch bearers and showed us motherly affection. They are the true educationalists who lend a helping hand to enlighten the students. I benefited from my lecturers who encouraged me to exchange my views and ideas.

My college played a decisive role in developing me as a good human being. It helped me to discover my strengths and weaknesses and also encouraged me to face the challenges of life.

I would also like to mention about my friends, who remained my pillars of strength through thick and thin. They were by my side when I shared my credits as well as punishments. They believed in me when I ceased to believe in myself. I learnt a lot from my peers who made my learning exciting and enriching.

Last but not the least; I also would like to mention the non- teaching staff for their constant support and guidance.

I am indeed very fortunate to be one of the members of Alumnae of the college. On this happy occasion of golden jubilee, I thank them all whole heartedly for their dedicated service and commitment.

I pray to God that the family of Women's College will prosper and witness many more fruitful years in future.

**Batch:1997-99**



SRI.MANDALI VENKATA KRISHNA RAO
MINISTER for Education, A.P - 1974



SRI. MOHANLAL SUKHADIA GOVERNOR OF AP. 1976

# INAUGURAL CEREMONY OF ALUMNAE

(Held on 8-2-2005)



Felicitation to Sri M. Narayan Reddy



Felicitation to Sri M. Ganga Reddy



Felicitation to Dr. B. Vizia Bharathi



Felicitation to Smt. Leela Jyothi



Felicitation to Smt. Padma



Felicitation to All 1st Batch students



Felicitation to Smt. Bhagavathi



Students & Lecturers

# ALUMNAE IN DIFFERENT FIELDS

## IN THE FIELD OF POLITICS

**Chiluveri Lalitha**



Ex-Chairperson
Zilla Parishad, Nzb
(1987-1992)

**(Alumna 1974-76)**

**Late: Dr. P. Bharathi Rani**



Ex-Chairperson
Muncipal Corporation, Nzb
(2000-2005)

**(Alumna 1965-66)**

**Aruna Thara**



Ex-MLA Elected in 1999
(Jukkal Constituency)

**(Alumna 1988-1993)**

**Aakula Lalitha**



Ex-MLA and Present MLC
General Secretary of All India Mahila Congress.

**(Alumna 1983-84)**

**Eleti Amrutha Reddy**



Ex-MPP (Morthad)
State Committee Member, BJP

**(Alumna 1966-68)**

## IN THE FIELD OF LITERATURE



**Dr. Amrutha Latha**
Since 1969 - Till date

**(Alumna 1967-72)**



**Swathi Sripada**
Since 1970 - Till date

**(Alumna 1969-73)**



**N. Aruna**
Since 2004 - Till date

**(Alumna 1966-70)**

# ALUMNAE IN DIFFERENT FIELDS

## IN THE FIELD OF ADMINISTRATIVE SERVICES

G.D. ARUNA, IAS



Commisioner,
BC Welfare Dept.

(Alumna 1972-77)

Served as Lecturer in Chemistry from 1980-82

CHANDRA YADAV REDDY



Additional Director General
Income Tax (Audit)

(Alumna 1975-77)

K. HARITHA



Dy. Commissioner
Commercial Taxes, Panjagutta

(Alumna 1984-89)

## IN THE FIELD OF EDUCATION

Vijay Group of Institutions
Estd:1980



Dr. Amrutha Latha,
Promoter

(Alumna 1967-72)

Vijay High School, Armoor
Estd:1980



T. Kavitha,
Principal

(Alumna 1979-80)

Vijay High School, Nzb
Estd:1981



T. Vasantha,
Principal

(Alumna 1976-81)

Blooming Buds High School
Estd:1993



N. Prasanna Kumari
Promoter

(Alumna 1980-85)

Presidency School
Estd:1995



Shamantha Nalla,
Promoter

(Alumna 1980-83)

Apoorva School
Estd:2000



Kusumalatha Reddy,
Promoter

(Alumna 1974,75-78)

Vijay College of Education
Estd:2007



V.Prabha Devi,
Correspondent, VHS, Nzb (1981)

(Alumna 1970-71)

Vijay College of D.Ed., Nizamabad
Estd:2012



P. Sujatha,
Correspondent & Vice-Principal, VHS, Nzb (1981)

(Alumna 1975-76)

## IN MEDICAL FIELD



Late: P. Bharathi Rani

(Alumna 1965-66



Dr. Adi Lakshmi USA

(Alumna 1967-72



Dr. Rama Devi Papolu
Dr. Rama Devi Centre for Fertility

(Alumna 1969-70



Dr. Sushma Reddy USA

(Alumna 1975-77



Dr. Vinitha Reddy

(Alumna 1978-80



Dr. Padmaja Suresh

(Alumna 1978-80

*We are happy to inform that the following doctors are also the members of alumnae, but we regret that their photographs are not available*

1. Dr. Late Mustaq Unnisa
2. Dr. Sumana Agarwal
3. Dr. Surya Kala
4. Dr. Latha
5. Dr. Nalini
6. Dr. Sudha
7. Dr. Faridha
8. Dr. Asma
9. Dr. Vijaya Lakshmi
10. Dr. Aruna
11. Lubna Fathima

# REPORT OF ALUMNAE



వై. లూయిస్, సెక్రెటరీ
2004-14

విమెన్స్ కాలేజ్, ప్రెసిడెంట్ శ్రీ నారాయణరెడ్డిగారు మాలాంటి కొంతమంది పూర్వ విద్యార్థినులను పిలిచి అలేమ్నీ అసోసియేషన్‌ను ఏర్పాటుచేసి తద్వారా మా పూర్వ విద్యార్థినులందర్నీ మేము చదివిన ఈ కాలేజీకి విద్యాపరంగా, ఆర్థికంగా మా తోడ్పాటును అందజేయాల్సిందిగా కోరారు.

శ్రీ యం. నారాయణరెడ్డిగారి ఆదేశం మేరకు 'అలమ్నీ' ఏర్పరచాలని - నేనూ, విప్లవ, వీణ, హబీబ్, అమృతలత తదితర విద్యార్థులం కలిసి - అప్పటి ప్రిన్సిపాల్‌గారు శ్రీమతి సత్యజయప్రదగారి ఆధ్వర్యంలో 25-12-2004 ఈ క్రింది విద్యార్థినులతో అలెమ్నీ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగింది.

1. డా. అమృతలత - ప్రెసిడెంట్
2. టి. వసంత - వైస్-ప్రెసిడెంట్
3. వై. లూయిస్ - సెక్రెటరీ
4. హబీబున్నీసా - జాయింట్ సెక్రెటరీ
5. విప్లవ కుమారి - ట్రెజరర్

అలమ్నీ ఇనాగరల్ సెర్మనీ తేదీ 8-2-2005 నాడు ఎంతో ఘనంగా జరిగింది. ఆ సందర్భంగా - ఫస్ట్ బ్యాచ్ స్టూడెంట్స్ ని సన్మానించడం, అప్పటి లెక్చరర్స్ విజయభారతి, జ్యోతిమేడమ్, భగవతి మేడమ్, జానకీ రఘునందన్ మేడమ్, ఉమామేడమ్ ఎంతో అభిమానంతో కాలేజీ ఫంక్షన్‌కి అటెండ్ అవడం జరిగింది.

డా॥ వసుంధర గారు (ప్రిన్సిపాల్, వనితా మహా విద్యాలయ హైదరాబాద్) చీఫ్ గెస్ట్‌గా వచ్చారు. పూర్వ విద్యార్థినులు తమ ఆటపాటలతో, డ్యాన్స్ ప్రోగ్రామ్స్‌తో కార్యక్రమాన్ని రక్తికట్టించారు. సెక్రెటరీ శ్రీ యం. నారాయణరెడ్డిగారు మరియు సొసైటీ మెంబర్స్ మధ్నాహ్నం భోజన ఏర్పాట్లు ఘనంగా చేశారు.

ఇక పూర్వ విద్యార్థులు ఈ కాలేజీకి చేసిన కొన్ని సేవలను గురించి తెలియజేయడం మా బాధ్యతగా భావిస్తున్నాం. అసోసియషన్ ఏర్పడిన తర్వాత - ఇకముందు ప్రతి యేటా అవుట్‌గోయింగ్ స్టూడెంట్స్ నుండి రూ॥ 100/- మెంబర్‌షిప్ ఫీజుని వసూలు చేసే విధంగా- కాలేజీ లెక్చరర్స్ ఈ జమా ఖర్చులను నిర్వహించేలా తీర్మానించడమైనది.

తేదీ: 30-9-2006 సంవత్సరంలో కాన్ఫరెన్స్ హాలు నిమిత్తం రూ॥ 29,375/- విలువగల 125 చేర్స్ మా అలమ్నీ తరపున డొనేట్ చేయడం జరిగింది.

విద్యార్థుల కొరకు ఒక్కొక్కటీ రూ॥ 28,900/- చొప్పున రెండు వాటర్ కూలర్స్‌కై (తేదీ:3-10-2007లో ఒకటి, తేదీ:28-11-2008 మరొకటి) మొత్తం రూ॥లు 57,800/- కూడా డొనేట్ చేసాం.

పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ వారిచే 1-2-2007 తేదీనాడు 'ఎలక్ట్రోరల్ రిఫామ్స్ - పార్లమెంట్ డెమోక్రసీ' టాపిక్‌పై నిర్వహించబడిన సెమినార్ కొరకై రూ॥ 5,000/- విరాళం ఇచ్చాం. 2009లో రూ॥ 22,525/- విలువైన 85 చేర్స్‌నీ, రూ॥1790/-తో రెండు కార్పెట్స్ కొనివ్వడం జరిగింది.

అలమ్నీ ఫస్ట్ ఇనాగరల్ ఫంక్షన్ జరిగిన తర్వాత మిగిలిన డబ్బుని (రూ॥ 51,743) నిజామాబాదు కార్పోరేట్ బ్యాంక్‌లో తేదీ: 18-3-2010లో ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది. అది 18-3-2016నాటికి రూ॥ 81,216 మెచూర్ కాగా - తిరిగి దానిని 18-3-2017వరకు పొడిగించడమైంది.

మా అలెమ్నీ ప్రెసిడెంట్ డా. అమృతలతగారు న్యాక్ ప్రోగ్రామ్‌లో వచ్చిన బృంద సభ్యులతో కలిసి వారికి అన్ని రీతులుగా కాలేజీ యాక్టివిటీస్ తెలియజేసి, న్యాక్ బృంద సభ్యులను మెప్పించి - కాలేజీకి 'బీ'గ్రేడ్ వచ్చేలా తనవంతు కృషి చేసారు.

21 డిసెంబర్-2016లో జరిగిన గోల్డెన్ జూబ్లీ ఇనాగరల్ సెలబ్రేషన్స్ సందర్భంగా - యాజమాన్యం తరఫున వెలువడిన 'ధీర' సావనీర్‌నీ, నేడు (9 జనవరి 2017) జరుగుతోన్న గోల్డెన్ జూబ్లీ వాలిడిక్టరీ సెలబ్రేషన్స్ సందర్భంగా - మా అలమ్నీ తరపున వెలువరిస్తోన్న 'ధీర' సావనీర్‌నీ కేవలం ఇరవై రోజుల వ్యవధిలో... అలమ్నీ ప్రెసిడెంట్ అమృతలత సారధ్యంలో రాత్రింబవళ్ళూ శ్రమించి ఎంతో అందంగా రూపొందించడం జరిగింది.

వైస్-ప్రెసిడెంట్



టి. వసంత

జాయింట్ సెక్రెటరీ



హబీబున్నిసా

ట్రెజరర్



విప్లవకుమారి

## INDEX - 2

### ★ Experiences of Alumnae


1. ఉన్న ఉద్యోగాన్ని వదిలి... 50-51
(వై. లూయిస్)

2. ఓల్డ్ స్టూడెంట్స్ డే 52
(ఎన్. అరుణ)

3. నా జీవితాన్ని మలుపు... 53
(ఏ. అమృతారెడ్డి)

4. బహుముఖ వికాసానికి... 54-58
(డా. అమృతలత)

5. నేనూ - నా కాలేజీ 59
(స్వాతి శ్రీపాద)

6. మహిళలకు వరం 60
(కె. విజయలక్ష్మి)

7. ఆడుతూ పాడుతూ 61
(ఎ. వసుంధర)

8. నిష్ణాతులైన అధ్యాపకులతో... 62
(వేమూరి శారదారాణి)

9. మరిచిపోలేని జ్ఞాపకాలు 63
(ఆరెకపూడి సుగుణ)

10. శాంతియుత సహజీవనానికి... 63
(జి. విజయలక్ష్మి)

11. రంగుల హరివిల్లు 64-65
(జానకి)

12. స్మృతులూ... శ్రుతులూ... 66
(టి.రాజేశ్వరి)

13. రంగుల ప్రపంచం 67
(వి. ప్రభాదేవి)

14. మరో పుట్టిల్లు... 68
(ఎల్. భువనేశ్వరి)

15. చదువులమ్మ చెట్టునీడలో... 69
(పి.లలిత కుమారి)

16. 'విజ్ఞాన ఖని'లోని ఒక గులకరాయిని 70-71
(పి.లలిత కుమారి)

17. ఎంత చెప్పినా తక్కువే... 72
(పి. సుజాత)

18. గుర్తుకొస్తున్నాయి... 73
(ఐ.సరళ)

19. ప్రతిభకు పట్టంగట్టే... 74-75
(టి. కవిత)

20. ఇష్టమైన కోర్సును అందించిన... 76
(సుజాత సోమ)

21. నా చిన్ననాటి జ్ఞాపకాలు.... 76
(జి. సుజాత)

22. రిసార్ట్‌లో చదివినట్లుగా... 77
(బిగాల రాణి)

23. ప్రకృతి ఒడిలో... 77
(యస్. గాయత్రి)

24. I am proud of my college 78
(K. Kamala Reddy)

25. Our college 79
(Suguna Anasuya)

26. Beauty of life 80-81
(Subbalakshmi K)

27. My College life 82
(Lalitha Joshi Reddy)

28. My beautiful memories 83
(Jhansi)

29. Memories... 84
(G. Kusuma latha Reddy)

30. Reflections 85-86
(Dr.Sushma Reddy)

31. My journey 87
(Bhagya Reddy Annam)

32. A boon to women folk 88
(T. Vasantha)

33. It's a platform ... 89
(Swoopa Reddy)

34. The Beautiful campus 90
(M. Rama Rajendar Reddy)

35. It's a home for practical knowledge 90
(P. Latha)

## ఉన్న ఉద్యోగాన్ని వదిలి... కాలేజీలో చేరి...



**వై. లూయిస్**
I$^{st}$ Batch student

నేను 1964-65లో హెచ్.ఎస్.సీ. పాసయ్యాక - కాలేజీకి పంపమని అడిగితే - అటు కో-ఎజుకేషన్ కాబట్టి గిరిరాజ్ కాలేజీ పంపననీ... ఇటు నన్ను హైదరాబాద్ హాస్టల్లో వుంచి చదివించే స్థోమత తనకి లేదనీ చెప్పారు నాన్న. చదవాలని ఆశ వున్నా - ఆడపిల్లగా పుట్టినందుకు నన్ను నేను తిట్టుకుంటూ - చివరకు కో-ఆపరేటివ్ ఆఫీస్‌లో అపాయింటయ్యాను.

ఒక నెల తర్వాత - 'నిజామాబాదులో విమెన్స్ కాలేజీ స్థాపించాం. ఫస్ట్ బ్యాచ్ స్టూడెంట్స్‌కి ఫ్రీ ఎజుకేషన్' అంటూ దక్కన్‌క్రానికల్‌లో మెరుపులాంటి వార్త కనిపించింది!

అంతే నేను ఎగిరిగంతేసి - మా నాన్నగారితో- 'నేను ఉద్యోగం చేయను, కాలేజీలో చేరుతాను, మీరు ఒప్పుకోవాలి' అని గోలచేసాను. అయినా నాన్న వినలేదు.

నేను ఉద్యోగానికి రాజీనామా చేసాను. 'ఇది గవర్నమెంట్ జాబ్. ఇది వదలొద్దు మంచి ఫ్యూచర్ వుంటుంది' అని మా పై అధికారులు ఎంత అడ్డు చెప్పినా వినకుండా రిజైన్ చేసి - కాలేజీలోనే చేరాలని నిర్ణయించుకున్నాను. అప్పుడు విమెన్స్ కాలేజీ ఆఫీస్ ఇప్పుడున్న కాంగ్రెస్ భవన్‌లో వుండేది అప్లికేషన్ ఫాం కొరకు అక్కడికి వెళ్ళాను. ఎవరో ఒకతను ఐదు రూపాయలు తీసుకొని ఫాం ఇచ్చి దాన్ని ఫిలప్ చేసి ఇవ్వమన్నాడు. మర్నాడు కాలేజీ ఆఫీస్‌కు వెళ్ళి నా ఫాం ఇచ్చాను. ఈ తతంగమంతా జరగడానికి ఐదారు రోజులు పట్టింది. ఈలోగా నాకన్నా ముందు మరో 27మంది జాయినయ్యారు. లేకుంటే ఈ కాలేజీలో నేనే ఫస్ట్ స్టూడెంట్‌ని అయ్యేదాన్ని.

'నేను ఉద్యోగానికి రిజైన్ చేశాను. కాలేజీలో చేరడానికి అప్లికేషన్ ఇచ్చి వచ్చాను.' అని నాన్నతో చెప్పాను. ఆయన బాగా చివాట్లుపెట్టారు. కానీ మా అక్కయ్య లిల్లీ - 'నేను జాబ్ చేస్తున్నాను గదా! తనని చదివించండి, ఇప్పుడు ఫ్రీ ఎజుకేషన్ కదా - మళ్ళీ ఈ ఛాన్సురాదు!' నా కాలేజీ చదువుకోసం మా నాన్నను ఒప్పించింది.

కాలేజీలో చేరాను. మా కాలేజీ... పాలిటెక్నిక్ కాలేజ్ వెనుక... పొలాల మధ్యలో వుండేది! ఓ వైపు కంఠేశ్వర్ ఆలయం, మరోవైపు సి.ఎస్.ఐ చర్చి కనపడేది. కంఠేశ్వర్ గుడి ఎదురుగా ఒక టీ హోటల్ తప్ప ఎవరూ కనిపించే వాళ్ళు కాదు. ఒంటరిగా కాలేజికి వెళ్ళాలంటే చచ్చేంత భయపడేవాళ్ళం.

మా ప్రిన్సిపాల్ శ్రీమతి ఇందూ దీక్షిత్‌గారు, స్టూడెంట్స్‌ని ఎంతో ప్రేమగా పలకరించేవారు. అప్పుడప్పుడే పోస్టు గ్రాడ్యుయేషన్ ముగించిన మా లెక్చరర్స్ కూడా మాలాగే స్టూడెంట్స్‌లా కనిపించేవారు.

మా కాలేజీలో చాలామంది అమ్మాయిలకు ఇంగ్లీష్ రాకపోయేది. ఇంచుమించు అందరూ తెలుగుమీడియం నుండి వచ్చినవారే, ఇక మా బాధ దేవుడికే ఎరుక! మాకేమో ఇంగ్లీష్ అర్థం కాదు, మా లెక్చరర్స్‌లో కొందరికి తెలుగు రాదు. వాళ్ళ పాఠాలు మాకు అర్థంకాక - మాకు అర్థం అయ్యేలా వాళ్ళు చెప్పలేక నానా అవస్థలు పడేవారు. ఇంగ్లీష్‌కి కరీన్ గాడ్నర్‌మేడమ్, సివిక్స్‌కి క్రిస్టబెల్లా ఆండ్రూస్‌మేడమ్, హిందీకి లీలాజ్యోతిమేడమ్, జూవాలజీకి ప్రేమ్‌సీతామేడమ్, తహరాబేగం, కెమిస్ట్రీకి ఉమామేడమ్, తెలుగుకి విజయభారతిమేడమ్ వచ్చేవారు. అప్పటికింకా చాలామంది లెక్చరర్స్ అవివాహితలే కాబట్టి వాళ్ళుకూడా మాతో కలిసి ఆడుతూ పాడుతూ ఎంజాయ్ చేసేవారు.

మా కాలేజీ ఎజుకేషన్ సొసైటీ మెంబర్స్ శ్రీ మన్నూరామ్ గుప్త, శ్రీ యం. గంగారెడ్డి, శ్రీ యం నారాయణరెడ్డి గార్లు తదితరులు తరచూ మా కాలేజీకి వచ్చి మా బాగోగులు చూసుకునేవాళ్ళు. మా కాలేజీ బిల్డింగ్ నిర్మాణం శ్రీ జోషిగారి పర్యవేక్షణలో జరిగింది.

మా కాలేజీ వాచ్‌మెన్‌గా రిటైర్డ్ ఆర్మీ పర్సన్ శ్రీ ఆర్థర్, తోటమాలి రాములు, కాలేజీలోని రెండు గదుల్లో వుండేవాళ్ళు. ఆర్థర్‌కి గంపెడు పిల్లలుండేవారు. ఆ పిల్లలు కాలేజీ కారిడార్లో పిల్లుల్లా బిలాబిలా తిరుగుతూంటే ఎంతో సందడి సందడిగా వుండేది. పెద్ద పిల్లవాడు ఫ్యాకల్టీ మెంబర్స్‌కి కంఠేశ్వర్ గుడి దగ్గర్లోని

గుడిసెనుండి  టీ తెచ్చిచ్చేవాడు. ఆ టీకొట్టు ఒక్కటే మాకు గతి.

నిజామాబాదుకి వి.ఐ.పీలు ఎవరొచ్చినా - వాళ్ళు మా కాలేజిని విజిట్ చేసేలా చూసేవారు మా యాజమాన్యం వారు! మాది ఫస్ట్‌బ్యాచ్ కాబట్టి మాకు అనుగుణంగా కాలేజీ టైమింగ్స్‌ని కూడా అడ్జెస్ట్ చేసేవారు. ఎందుకంటే- చాలామంది పిల్లలు బోధన్ నుండి ట్రెయిన్లో వచ్చేవారు. ట్రెయిన్ టైమింగ్స్ మధ్యాహ్నం 3.30కాబట్టి పిల్లల్ని 3.20కే వదిలేవారు. వాళ్ళంతా పాలిటెక్నిక్ గ్రౌండ్ క్రాస్ చేసి స్టేషన్‌కు వెళ్ళేవారు. స్టేషన్ మాస్టర్ ప్రతిరోజూ బోధన్‌కి వెళ్ళే విద్యార్థుల కోసం ట్రెయిన్‌ని ఓ పదినిమిషాలు డిలే చేసేవారు. మిగతా స్టూడెంట్స్ ఇళ్ళకి అంత తొందరగా వెళ్ళడం ఇష్టంలేక - కాలేజీలోనే గేమ్స్ ఆడుకునేవాళ్ళు. లెక్చరర్స్ కూడా వెళ్ళేది ఎటూ హాస్టల్‌కే కాబట్టి - వాళ్ళు కూడా స్టూడెంట్స్‌తో త్రోబాల్, టెన్నీకాయిట్, షటిల్ ఆడుకునేవాళ్ళు.

ఎన్‌సీసీ మా బ్యాచ్‌తో ప్రారంభమైంది. ఆడపిల్లలు ప్యాంట్ షర్టులు వేసుకుంటే ఎలా వుంటారో చూడాలని కాలేజీ వెనక వున్న ఫెన్సింగ్ వెంబడి మగపిల్లలు బారులు కట్టి నిలుచుండేవారు. ఎన్‌సీసీ మాస్టర్ శ్రీమతి ప్రేమ్‌సీత మాతో మార్చ్‌పాస్ట్,  డ్రిల్ చేయించేవారు. కాలేజీ ముందున్న రోడ్డుమీద మార్చ్‌పాస్ట్ చేస్తూంటే... పాలిటెక్నిక్ కాలేజీ కుర్రవాళ్ళు కాలేజీ కిటికీల గుండా మమ్మల్నే చూస్తూ - వాళ్ళ లెక్చరర్స్ పాఠాలు వినేవారు కాదు. అక్కడి లెక్చరర్స్‌కి కోపం వచ్చి మమ్మల్ని వారి గ్రౌండ్‌లో పెరేడ్ చేయించొద్దని మా ప్రిన్సిపాల్ చాకోగారికి కంప్లైంట్ ఇచ్చేవారు.

ఇప్పుడున్న కెమిస్ట్రీ ల్యాబ్ ప్రక్కన (గ్యాస్ రూమ్ దగ్గర) రోజ్ గార్డెన్‌లో ఎన్నో రకాల రోజ్ మొక్కలు వుండేవి, కాలేజికి విజిటర్స్ ఎవరు వచ్చినా దాన్ని చూసి ఎంతో మెచ్చుకునేవారు. ఓసారి అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీ రామన్‌గారు - 'ఇది ఆడపిల్లల కాలేజీ అయినా - మొక్కలమీద ఇంకా ఇన్ని రోజెస్ మిగిలి వుండడం విశేషం. ఐయామ్ ప్రౌడాఫ్ దీజ్ గర్ల్స్!' అని చమత్కరించారు.

నిజామాబాద్‌లో ఏ గవర్నమెంట్ లైబ్రరీలోలేని ఎన్‌సైక్లోపీడియా వాల్యూమ్స్‌ని మా లైబ్రరీకి తెప్పించిన ఘనత మా మేనేజ్‌మెంట్‌వారిదే!

మా కాలేజ్‌లో కోఆపరేటివ్ స్టోర్‌నీ, క్యాంటీన్‌నీ స్టూడెంట్స్‌చేతనే నిర్వహించేలా తర్ఫీదునివ్వడం మరో విశేషం.

ఒకసారి మాజీ ప్రధానమంత్రి, ఆనాటి రాష్ట్ర న్యాయ, దేవాదాయ శాఖామాత్యులు పీ.వీ. నర్సింహారావుగారు మా కాలేజీకి వచ్చిన సందర్భంలో మేమంతా కలిసి మా జూనియర్ అమృతలత రాసిన 'తారుమారు'నాటిక ప్రదర్శించాం. మా మేకప్‌మాన్ బ్రహ్మయ్యగారు మాలో ఒక అమ్మాయికి పెట్టాల్సిన మీసాలు తీసుకురావడం మర్చిపోయాడు. ఇప్పుడెలా అని టెన్షన్ పడ్తున్న సమయంలో విజయభారతి మేడమ్ తన జడ కొసలు కత్తిరించివ్వడం, వాటితో ఆ అమ్మాయికి మీసాలు పెట్టడం గుర్తుకొచ్చినప్పుడల్లా నవ్వొస్తుంది!

బి.ఏ ఫస్టియర్‌లో మాకు ప్రిన్సిపాల్‌గా శ్రీమతి చాకో వచ్చారు. కాలేజీ కొరకు ఆమె ఎంతో కష్టపడ్డారు. ఎస్సే రైటింగ్ కాంపిటీషన్స్, ఎలక్యూషన్ కాంపిటీషన్స్ ప్రతి శనివారం నిర్వహించేవారు. వకాబ్‌లరీ ఇంప్రూమెంట్ కొరకు డిబేట్ కాంపిటీషన్స్‌ని ఎంకరేజ్ చేసేవారు. వారి శిక్షణలో మేము హైదరాబాద్ భద్రుకా కాలేజీకి వెళ్ళి ఎలక్యూషన్ కాంపిటీషన్‌లో పాల్గొని  - కన్సొలేషన్ ప్రైజు తీసుకొచ్చాం. చుట్టు పక్కల కాలేజీలకి కూడా వెళ్ళి ఎన్నో ప్రైజులు సాధించుకొచ్చాం.

మా విమెన్స్ కాలేజీ వైస్‌ప్రెసిడెంట్ మరియు అప్పటి నిజామాబాదు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె.ఆర్. రాజారెడ్డిగారు మా ఫస్ట్ బ్యాచ్ విద్యార్థినులందరికీ మేము కేవలం రా (Raw) గ్రాడ్యుయేట్స్‌మే అయినప్పటికినీ మాలో చాలా మందికి జిల్లా పరిషత్ స్కూల్స్‌లో టీచర్స్‌గా అపాయింట్ మెంట్ ఆర్డర్స్ ఇచ్చారు. అది మేము మరిచి పోలేని అనుభవం.

ఆడపిల్లల చదువంటే ఎంతో నిర్లక్ష్యం చూపే రోజుల్లో ఎంతో మంచి దృక్పథంతో నిజామాబాద్‌లో ఒక మహిళా కాలేజీ అవసరాన్ని గుర్తించి, మహిళలను 'స్వయం సిద్ధలు'గా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఫస్ట్‌బ్యాచ్ విద్యార్థినులకి ఫ్రీ ఎజుకేషన్ ఇచ్చిన యాజమాన్యంవారికి నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

వై. లూయీస్, M.A.,LL.B (Bachelor of Divine)
Rtd. Superintendent, PR, ZP.
కంఠేశ్వర్, నిజామాబాదు, సెల్: 9440032178
బ్యాచ్: 1965-69

# ఓల్డ్ స్టూడెంట్స్ డే



ఎన్. అరుణ

ముప్పై ఏళ్ల తర్వాత
మళ్ళీ మనిద్దరం కలిసి
ఈ కాలేజీలో అడుగుపెడుతుంటే
మిత్రమా!
మట్టిపొరల్లోంచి ప్రకంపనాలు
నిలువెల్లా ఎగిసిపడే ఉద్వేగ కెరటాలు

భూగోళాన్ని అరచేతిలో పెట్టుకొని
రంగుల స్వప్నాలద్దిన రోజులవి

హాస్టలు మేడమీద
అందరం కలిసి పాడుకున్న
వెన్నెల పాటలు
ఏ జీవిత సత్యాల చీకటి కోణాల్లో
దాక్కున్నాయో!
ఊహల మబ్బుల అంచులమీద నడిచిన
ఆ సుతిమెత్తని పాదాల సవ్వడులు
ఏ నీరవ నిశీధిలోకి
నిశ్శబ్దంగా జారుకున్నాయో!

ఏ దేవతలో దీవిస్తూ అక్షింతలు చల్లినట్టు
చిరుగాలికి పున్నాగపూలు ఒక్కోటీ రాలుతుంటే
ఆ చెట్లకింద
పడీ పడీ పరీక్షల కోసం చదివిన చదువులు
మనకి ఏ దిశా నిర్దేశం చేశాయో!

అప్పటి అనుభూతుల్నీ ఆదర్శాలనూ
పూలతీగల్లా చుట్టుకున్న
స్నేహ బంధాలనూ
ఇక్కడి ప్రతి అణువూ గుర్తుచేస్తోంది కదూ!
ఇన్నేళ్ల తర్వాత
ఈ కొత్త విద్యార్థులూ, ఉపాధ్యాయులు
కొత్త కొత్త మార్పులు
వీటన్నింటి మధ్య కూడా
ఇంకా ఈ కాలేజీ
మనదే అనిపించడం
ఎంతో ఆనందకరమైన విచిత్రం కదూ!

**ఎన్. అరుణ,** M.A.,(Tel)B.Ed.
*ప్రముఖ రచయిత్రి,*
H.No. 13-1/5B, Srinivasa Puram
Ramanthapur, Hyderabad-500013

బ్యాచ్: 1966-70



Felicitation to 1st Batch student
Late: Ms. Venkata Subbulu

## నా జీవితాన్ని మలుపు తిప్పిన ఈ కాలేజీ చదువు



ఏ. అమృతారెడ్డి

**మా** చిన్నతనంలో కో-ఎజుకేషన్ కాలేజీలో అమ్మాయిలను చదివించేందుకు ఏ తల్లిదండ్రులు అంతగా ఇష్టపడే వారుకాదు. ఆ రోజుల్లో నిజామాబాదులో ఉన్న ఏకైక కాలేజీ కంఠేశ్వర్‌లోని విమెన్స్ కాలేజీ. ఇందులో పీ.యు.సీ చదవటం నా అదృష్టంగా భావిస్తున్నాను.

నా జన్మస్థలమైన వేల్పూర్‌లో నేను హెచ్.ఎస్.సీ పరీక్షలు రాశాను. ఇప్పటి రెవెన్యూ డివిజన్ అయిన ఆర్మూర్‌లో ఫస్టుక్లాసులో పాసైన మొదటి అమ్మాయిని నేనే.

డాక్టర్‌ని కావాలనే ఉద్దేశ్యంతో ఈ కాలేజీలో పీ.యూ.సీలో జాయినయ్యాను. అప్పుడు డా॥ జి. భూమారెడ్డిగారి ఇంట్లో హాస్టల్ వుండేది, నేనక్కడే వుండేదాన్ని.

ఈ కాలేజీలో ఇంగ్లీషు బోధించిన అధ్యాపకులు నాగశ్రీ మేడమ్ చాలా స్ట్రిక్ట్, కాని ఎంతో మంచివారు. ప్రేమసీతా, మీరా, జయప్రద మేడమ్‌లతో ఎంతో సఖ్యతగా వుండేదాన్ని వారు నన్ను బాగా చూసుకునే వారు.

కాలేజీలో ఎన్‌సీసీ యూనిట్ వుండేది. ఎన్‌సీసీ మాస్టర్ అమృతరావుగారు మాకు చక్కని క్రమశిక్షణ నేర్పారు.... అది ఇప్పటి నా జీవితంలో ఎంతో ఉపయోగపడుతోంది.

అప్పట్లో ఎమ్సెట్ లేదు, నాకు పీ.యూ.సీలో ఒక్క మార్కు తక్కువై - ఎం.బి.బి.యస్ సీటు మిస్సయింది.

1986-87లో ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత మండల వ్యవస్థను తీసుకవచ్చారు.

మా మెట్టినిల్లు ఏర్గట్ల - అది మోర్తాడ్ మండలములో వుండేది. మోర్తాడ్ మండల ప్రెసిడెంట్ పదవి మహిళలకు రిజర్వ్ అయింది. ఆ ప్రాంతంలో చదువుకున్న అమ్మాయినన్న గుర్తింపుతో నాకు టికెట్ లభించింది. జిల్లాలోని అత్యధిక మెజార్టీతో ప్రజలు నన్ను మండలాధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు.

నేను ఈ కాలేజీలో చదవడం వల్లే - నాకు రాజకీయ అవకాశం కల్గిందని గర్వంగా చెప్పుకుంటాను. ఈ కాలేజీ నాకు అమృతలత వంటి మంచి స్నేహితులను ఇచ్చింది.

ఈ కాలేజీ స్థాపించిన నాటి నుండి నేటి వరకూ మేనేజ్‌మెంట్ బాధ్యతలని ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తోన్న శ్రీ యం. నారాయణరెడ్డిగారు నాకు గౌరవ గురుతుల్యులు.

-ఏలేటి అమృతారెడ్డి, Ex-MPP, Morthad
స్టేట్ కమిటీ మెంబర్, బీజేపి,
మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు, టీడీపీ

బ్యాచ్: 1966-68



Inaugural Ceremony of Alumnae (8-2-2005)

బహుముఖ వికాసానికి చిరునామా...

## మా కాలేజీ!



డా. అమృతలత

President, Alumnae

సువిశాలమైన ప్రాంగణం, పచ్చని చెట్లు, కళకళలాడే తరగతి గదులు, భవిష్యత్తుపై బంగారు ఆశలతో, కోటి కలలతో కళాశాలలో తిరుగాడుతోన్న విద్యార్థినులు...

నిజామాబాదు విమెన్స్ కాలేజీ ఆవరణలోకి ఎప్పుడు అడుగెట్టినా - నా మనస్సు నలభై ఎనిమిదేళ్ళ వెనక్కి పరిగెడ్తుంది.

'ఆ రోజులు తలుచుకున్నప్పుడల్లా ఆనందంలాంటి విచారం కలుగుతుంది' ప్రముఖ కవి తిలక్ అన్నట్లు... ఇక్కడేనా మేం తిరిగిందీ, ఈ క్లాస్‌రూముల్లోనేనా మేం పాఠాలు నేర్చుకుందీ, ఈ చెట్లకిందేనా కబుర్లు చెప్పుకుందీ అనిపిస్తుంది.

ఉత్సాహం ఉరకలేసే పదిహేడేళ్ళ వయస్సులో ఈ కాలేజీలో ప్రవేశించిన నాకు - ఇప్పటికీ ఈ కాలేజీ అన్నా - మాకు చదువుచెప్పిన లెక్చరర్సన్నా - ముఖ్యంగా గొప్ప లక్ష్యంతో, దూరదృష్టితో ఈ కాలేజీని స్థాపించిన మాన్యులు శ్రీ యం. నారాయణరెడ్డిగారన్నా, శ్రీ యం. గంగారెడ్డిగారన్నా ఎనలేని గౌరవం, భక్తిభావం.

ఈ కాలేజీలో చదువుకున్న వారెందరో కలెక్టర్లుగా, డాక్టర్లుగా, విద్యావేత్తలుగా, రాజకీయవేత్తలుగా, ఇంజనీర్లుగా, సమాజసేవకులుగా, రచయిత్రులుగా- ఇంకా అనేక ఉన్నత స్థానాలలో వెలుగొందుతూ... ఆ వెలుగును అందరికీ పంచుతున్నారు.

నావరకు నేనైతే - ఆ తర్వాతి కాలంలో స్కూళ్ళూ కాలేజీలు స్థాపించి, అందులో విద్యార్థులు సర్వతోముఖంగా ఎదిగే వాతావరణం కల్పించడానికి నేను చదివిన ఈ కాలేజీనే స్ఫూర్తిగా భావిస్తాను.

నేను 1967లో - విమెన్స్ కాలేజీ - 'పీయూసీ' లో జాయిన్ అయినప్పుడు క్లాస్‌లో నాతో సహా చాలామంది తెలుగు మీడియం నుండి వచ్చిన వాళ్ళే వుండేవాళ్ళు! కాలేజీ ఎజుకేషన్ అంతా ఇంగ్లీష్‌లోనే కొనసాగేది. ఇంగ్లీష్ మీడియం నుండి వచ్చిన పిల్లలు ముఖ్యంగా ఆదిలక్ష్మిలాంటి వాళ్ళు గలగలా ఇంగ్లీష్ మాట్లాడుతూంటే - మేము ముడుచుకునిపోయివుండేవాళ్ళం!

సబ్జెక్టు నాలెడ్జ్ మాలోవున్నా - ఇంగ్లీష్‌లో ఏదైనా అడిగితే తత్తరపడిపోయేవాళ్ళం! వచ్చీరాని ఇంగ్లీష్ మాట్లాడితే అందరూ నవ్వుతారని భయం! దీనికి తోడు- ఇన్ఫీర్యారిటీ కాంప్లెక్స్! ఇంగ్లీష్‌లో 'డూ, డిడ్, డన్' ఎప్పుడు వాడాలో, వాటి మధ్య తేడా ఏమిటో తెలియని పరిస్థితి!

ఇంగ్లీష్ తెలిసిన ఫ్రెండ్స్‌ని అడిగితే - నవ్వి ఊరుకునేవాళ్ళు! బహుశ ఇంగ్లీష్ మాట్లాడ్డమే తప్ప, గ్రామర్‌లో వాళ్ళకు బేసిక్ నాలెడ్జ్ లేకపోవడం వల్లకాబోలు... నా సందేహాలని నివృత్తి చేయలేకపోయేవాళ్ళు! మొత్తానికి కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రాధాన్యత మొదటిసారిగా మాకు తెలిసొచ్చింది ఆ కాలేజీలోనే!

ఓ వైపు పరీక్షలకు ప్రిపేర్ అవుతూనే - డిక్షనరీ, గ్రామర్ పుస్తకాలను ముందేసుకుని - ఇంగ్లీష్‌లోని ప్రతిపదాన్నీ తెలుసుకోవడానికి ప్రయత్నించేదాన్ని. క్రమేణా వర్బ్ ఫామ్స్, ట్వెల్వ్ కైండ్స్ ఆఫ్ సెంటెన్సెస్, డైరెక్ట్ అండ్ ఇన్ డైరెక్ట్ స్పీచ్ ఎట్సెట్రా ఎట్సెట్రా... ఒక్కొక్కటీ సొంతంగా నేర్చుకున్నాను! చివరకు... ఇంగ్లీష్‌లో 'C' అక్షరాన్ని ఎప్పుడు 'K' సౌండ్‌తో, ఎప్పుడు 'S' సౌండ్‌తో పలకాలో కూడా అవగతం చేసుకోగలిగాను.

పీయూసీ పాసయ్యేసరికి ఇంగ్లీష్‌లో డ్రాఫ్టింగ్ వచ్చేసింది! కాని ఫ్లూయెంట్‌గా మాట్లాడ్డం మాత్రం రాకపోయేది! అది ప్రాక్టీస్‌తోనే సిద్ధిస్తుందన్న నిజం తెలిసొచ్చింది. కాని ఎవరితో మాట్లాడాలి... ఏదో ఒకటి మాట్లాడితే ఎదుటివాళ్ళు ఎద్దేవా చేస్తారన్న భయం! అందుకే మొదట్లో డిబేట్స్ లాంటి వాటిలో పాల్గొనేదాన్ని కాదు, కానీ నేను రాసిన మెటీరియల్‌ని మాత్రం ఇంగ్లీష్ ఫ్లూయెంట్‌గా మాట్లాడే కొంతమంది విద్యార్థులకు ఇచ్చి మాట్లాడమనేదాన్ని! వాళ్ళు నేను రాసిన అంశాలే మాట్లాడి... ప్రైజులు తెచ్చుకునేవాళ్ళు!

అప్పుడే - జీవితంలో రాణించడానికి ఇంగ్లీష్ ఎంత అవసరమో... దాని ప్రాధాన్యత ఏమిటో.. ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ అందుబాటులో లేనందువల్ల ఎన్నెన్ని మంచి అవకాశాలు కోల్పోయామో - మా తెలుగు మీడియం విద్యార్థులకి తెలిసొచ్చింది!

ప్లేగ్రౌండ్ అటుంచి, కనీసం ల్యాబ్స్ కూడా లేకుండా-గ్రౌండ్‌ఫ్లోర్‌లో షాప్స్, ఫస్ట్‌ఫ్లోర్‌లో కాలేజీలు నడిపే కార్పొరేట్ కాలేజీల్లో తమ పిల్లల్ని చేర్పించే తల్లిదండ్రులు... ఒక్కసారి 'విమెన్స్ కాలేజీ'లో అడుగిడితే... తమ పిల్లలు కౌమారదశలో కోల్పోతున్న సౌకర్యాలు తెలిసివస్తాయి! ఎటుచూసినా... విశాలమైన ప్రాంగణం, ఆటస్థలం, చక్కటి లైబ్రరీ, అన్ని వసతులతో కూడిన ల్యాబ్స్, పచ్చదనం కనిపిస్తుంది.

ఈ కాలేజీ స్టూడెంట్స్ యూనియన్‌కి 1969లో నేను వైస్ ప్రెసిడెంట్‌గా, లూయిస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికవడం, ఇద్దరం కలిసి హైదరాబాదులో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో పాల్గొనడం, విద్యార్థి నాయకులైన వెంకట్రామ్‌రెడ్డి, మల్లిఖార్జున్‌లను గెలిపించి, వాళ్ళు తొలి తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహించేలా దోహదపడడం - తద్వారా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం... విలువైన ఓ సంవత్సర కాలాన్ని విద్యార్థులందరూ కోల్పోవడం - మా విద్యార్థి జీవితంలో మేము మరిచిపోలేని సంఘటనలు!

కాలేజీలో ఓ వైపు చదువుతూనే, మరోవైపు నా రచనా వ్యాసంగాన్నీ కొనసాగించేదాన్ని. పీయూసీ చదువుతున్నప్పుడే - వరవరరావుగారి 'సృజన' పత్రికలో నేను రాసిన 'కూలి' కవితకి బహుమతి లభించడం, బి.ఏ ఫస్టియర్‌లో రేడియోలో నా కథ ప్రసారం కావడం, బి.ఏ. ఫైనల్‌లో వున్నప్పుడు- ఉస్మానియా విద్యార్థుల కోసం 'స్వాతి' మాసపత్రిక నిర్వహించిన కథల పోటీల్లో నాకు రెండవ బహుమతి లభించడం (మొదటి బహుమతి ఎవరికీ రాలేదు), ఎమెస్కో పాకెట్ బుక్స్ ఉస్మానియా విద్యార్థుల కోసం వెలువరించిన 'విద్యార్థి సాహితి' కథాసంకలనంలో నా కథ సెలెక్ట్ అవడం జరిగింది. ఇలా ఈ కాలేజీ గడ్డ - నా సాహితీ సౌధానికి పునాదిరాయి అయింది! ప్రముఖ రచయిత్రులు ఎన్. అరుణ, స్వాతి శ్రీపాద ఈ కాలేజీ విద్యార్థినులే! ఎన్. అరుణ నాకు సీనియరైతే - స్వాతి శ్రీపాద జూనియర్.

నేను ఫైనల్ ఇయర్లో వున్నప్పుడు మా స్టూడెంట్స్ యూనియన్‌కి ఎన్నికలు జరిగాయి. నన్ను 'ప్రెసిడెంట్'గా పోటీ చేయమని ఫ్రెండ్స్ ఒత్తిడి తెచ్చారు. కొందరు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటామంటూ ముందుకొచ్చారు. కానీ - అలా ఏకగ్రీవంగా ఎన్నుకోవడమనేది- నా పట్ల, నా అభ్యర్థిత్వం పట్ల తమ అసంతృప్తిని ప్రకటించుకునే అవకాశం విద్యార్థినులు కోల్పోతారని ఏకగ్రీవంగా ఎన్నుకోవడాన్ని నేను ఇష్టపడలేదు. అందుకే ఎన్నికలు నిర్వహిస్తే తప్ప నేను పోటీ చేయనని చెప్పాను. కానీ అదేమిటో నాకు అపోజిట్‌గా నించోడానికి నేనెంత బతిమాలినా ఏ ఒక్కరూ ముందుకు రాలేదు!

నాకేమో - నేను ఓడినా, గెల్చినా ఫర్వాలేదుగానీ - ఆ కాన్వాసింగ్, ఓటింగ్ సరళి, బాలెట్ బాక్స్‌లూ, కౌంటింగ్‌లూ, ఆ ఎన్నికల కోలాహలం... ఆ గమ్మత్తులన్నీ చూడాలని ఉబలాటం! అందుకే - అన్నింట్లో నాకు సమఉజ్జీగా వుండే సైన్స్ స్టూడెంట్ డి. విజయ దగ్గరికి వెళ్ళి తనని నాకు అపోజిట్‌గా నిల్చోమని బతిమాలి - చివరకు ఆమెని ఒప్పించాను. ఆమె అయిష్టంగానే ఒప్పుకుంది.

ఆ రోజు మొత్తం పోలైన ఓట్లలో నాకు 94% ఓట్లు పడ్డాయి! ఆ సంతోషంలో... హాస్టల్ పిల్లలందరూ వాళ్ళని నేను సినిమాకి తీసుకెళ్ళాలని పట్టుబట్టడం,



స్టూడెంట్స్ యూనియన్ - 1968-69 పార్వతి (సెక్రెటరీ), అమృతలత (వైస్ - ప్రెసిడెంట్), లలితా మేడం (స్టూడెంట్స్ యూనియన్ అడ్వైజర్), జి. లక్ష్మీ నర్సమ్మ (ప్రిన్సిపాల్), వైలూయిస్ (ప్రెసిడెంట్), డి. విజయ (జాయింట్ సెక్రెటరీ)

హిందీ లెక్చరర్ కమ్ వార్డెన్ లీలాజ్యోతి మేడమ్‌ని ఒప్పించి, మాతో పాటే డి. విజయని కూడా సినిమాకి తీసుకెళ్ళడం - కక్షలూ, కార్పణ్యాలూ లేని అప్పటి మా విద్యార్థినుల సుహృద్భావ వాతావరణానికి నిదర్శనం!

పరీక్షల సమయంలో... హాస్టల్లో చాలాసేపు మెలకువగా వుండి చదువుకునే నాలాంటి పిల్లలకి అర్థరాత్రి సమయంలో బాగా ఆకలేసేది. ఆదివారాలు పగటి పూట హాస్టల్ చుట్టూ తిరిగి తోటకూర తెంపుకొచ్చేవాళ్ళం!

వాచ్‌మెన్, హాస్టల్ కుక్ రాజయ్య అందరూ నిద్రపోయాక - హాస్టల్ కిచెన్‌లో దూరి - చపాతీలు, తోటకూర చేసుకుని గప్‌చుప్‌గా తినివచ్చేవాళ్ళం. కొన్ని సార్లు గుడ్లు కొనుక్కొచ్చుకొని అర్థరాత్రి పూట ఆమ్లెట్ చేసుకునేవాళ్ళం.... ఆమ్లెట్ వాసన బయటికి రాకుండా వుండేందుకు పడరానిపాట్లు పడేవాళ్ళం.

ఒకసారి మా విద్యార్థినుల్లో ఒకరికి కారిడార్లో ఓ డిమాన్‌స్ట్రేటర్ ఎదురైంది. తనని ఆ అమ్మాయి విష్ చేయలేదని - తన లాబ్‌కి పిలిపించుకుని 'నీకు విష్ చేయడం కూడా తెలీదా-మానర్స్ లేవా?' అని నిలదీసారు ఆమె.

'నేను మిమ్మల్ని గమనించలేదు మేడమ్!' అని ఎంత మొత్తుకున్నా - ఆవిడ కరగలేదు సరికదా పెద్ద పెద్ద రంకెలు వేసింది. ఆ అమ్మాయి ఏడుస్తూ బయటికి వచ్చింది. ఏమైందని అడిగితే జరిగిన విషయం చెప్పింది.

అంతే! మర్నాటినుండి పిల్లలందరూ ఆమె ఎటు వెళ్తే అటు... ఓ వారం రోజుల పాటు పనిగట్టుకుని ఆమెకి ఎదురై... ఒకటే విష్ చేయడం మొదలెట్టారు.



స్టూడెంట్స్ యూనియన్ - 1970-71 జి.అరుణ (జాయింట్ సెక్రెటరీ), ఝాన్సీ (సెక్రెటరీ), పుష్పారెడ్డి (వైస్-ప్రెసిడెంట్) అమృతలత (ప్రెసిడెంట్), లక్ష్మీ నర్సమ్మ (ప్రిన్సిపాల్), ఉమామేడం (స్టూడెంట్స్ యూనియన్ అడ్వైజర్)

'ఆ అమ్మాయిని నేనెందుకు ఏడిపించాన్రా దేవుడా?' అనుకునేలా ఆమెని సతాయించి మరీ వదిలారు!

చదువులో ఎంత సిన్సియర్‌గా వుండేవాళ్ళమో - ఆటల్లో, అల్లరిలో అంతే మిస్చువస్‌గా వుండేవాళ్ళం! ఏం చేసినా - అన్నీ కాలేజీ, హాస్టల్ కాంపౌండ్‌లోనే! బయట తిరగడాలూ, సినిమాలూ, షికారులూ అంతగా వుండకపోయేవి!

మా ముందు బ్యాచ్, మా బ్యాచ్, మా తరువాతి బ్యాచ్ వాళ్ళలో చాలా మందితో నేను ఇప్పటికీ కాంటాక్ట్‌లోనే వున్నాను. ఈ కాలేజీ ద్వారా ఎంతో మంది అమూల్యమైన ఫ్రెండ్స్ లభించారు. వారి సాహచార్యమే నేను 'సృష్టిలో తీయనిది' నవల రాసేలా పురికొల్పింది!

సాయంత్రం హాస్టల్ డాబా మీద చంద్రుడు ఉదయించే దాకా ఎన్నెన్ని ఆటలో, పాటలో, డ్యాన్సులో! హాస్టల్లో అందరం గాఢ నిద్రలో వున్నప్పుడు... ఎక్కడో ఏడు రూముల అవతల నుండి మంద్రంగా, మధురంగా వినిపించే... 'తుజే ప్యార్ కర్‌తే హూ కరితే రహేంగే...' లాంటి బోధన్ అనసూయ పాటలకి... చటుక్కున మెలుకువ వచ్చి... ఆమె గది ముందున్న కారిడార్లో గుమిగూడేవాళ్ళం.

ఒకసారి హాస్టల్లో ప్రతినెలా వస్తోన్న ఎనభై రూపాయల మెస్‌చార్జీలు భారంగా వున్నాయంటూ విద్యార్థినుల మందరం మేనేజ్‌మెంట్ సభ్యులైన శ్రీ యం. గంగారెడ్డి గారి దగ్గరికి వెళ్ళి మొరపెట్టుకోవడం జరిగింది. ఆయన తక్షణం స్పందించి, అప్పటి వరకూ వార్డెన్ చేతుల మీదుగా నడిచిన హాస్టల్ నిర్వహణా బాధ్యతను మా విద్యార్థినులకే అప్పగించారు.

ఈ సంఘటన ద్వారా తమ గ్రీవెన్సెస్‌ని చిటికలో తీర్చగలిగే నిర్వహణా సామర్థ్యం కాలేజీ యాజమాన్యం వారికి వుందన్న విషయం విద్యార్థినులకు స్పష్టమైంది. ఆ నెల నుండి ప్రతి నెలా నలభై రూపాయల లోపే మెస్ ఛార్జెస్ రావడం విద్యార్థినులకు ఎంతో ఆనందం కలిగించింది.

మా కాలేజీ అటెండర్ జలీల్‌ని ఆ రోజుల్లో మేమంతా 'బిత్తిరి సత్తయ్య' అని పిలిచేవాళ్ళం. ఆడపిల్లల్ని చూడగానే అతడు వెయ్యి వంకరలు తిరిగిపోయేవాడు. క్లాసులోకి నోటీస్‌బుక్ తెస్తూ - మేడమ్స్ వంకచూడకుండా - మెలికలు తిరుగుతూ ఆడపిల్లల వంక ఇకిలిస్తూ - నోటీస్‌బుక్ తీసుకెళ్ళి మేడమ్స్ నెత్తి మీద పెట్టేవాడు! అది చూసి వచ్చే నవ్వు నాపుకోవడానికి మాకు చచ్చే

చావయ్యేది! అతడా నోటీస్‌బుక్ తీసుకొస్తున్నాడంటే చాలు - ఇలాంటి ప్రమాదమేదో జరుగుతుందని తగు జాగ్రత్తలో వుండేవాళ్ళు మా మేడమ్స్.

కాలేజీలో 'బెస్ట్ స్టూడెంట్'ని ఎంపిక చేయడానికి ఎన్నో 'యార్డ్ స్టిక్స్' వుండేవి! అకడమిక్స్, స్పోర్ట్స్, డిబేట్, ఎస్సే రైటింగ్, కల్చరల్ ప్రోగ్రామ్స్ అలా ఎన్నింట్లోనూ ప్రవేశం వుండాలి.

ఏదో కనిపెట్టాలన్న ఉత్సాహంతో నా బాల్యంలో నా ఎడమ చేతి వేళ్ళు పోగొట్టుకున్న నేను - త్రోబాల్‌గానీ, బాస్కెట్‌బాల్ గానీ ఆడలేని అశక్తురాల్ని కాబట్టి - 'నాకిక బెస్ట్ స్టూడెంట్ అవకాశం దక్కదు కదా' అన్న దిగులుగా వున్న సమయంలో...

'నువ్వు త్రోబాల్, వాలీబాల్ ఆడలేవుగానీ, రన్నింగ్‌లో పాల్గొని అర్హత సంపాదించుకోవచ్చుకదా!' అని మా పీడీ మిస్ ఫ్రాన్సిస్కాగారు ఇచ్చిన సలహా - నేను 'రన్నింగ్'లో 'ఫస్ట్‌ప్రైజ్' తెచ్చుకుని - 'బెస్ట్ స్టూడెంట్'కి కావల్సిన మరో పాయింట్‌ని సాధించేలా చేసింది!

చేతి వేళ్లు లేనందువల్ల డాన్స్ చేయలేక - బెస్ట్ స్టూడెంట్‌రేస్‌లో నాకు 'కల్చరల్ విభాగం'లో ఒక పాయింట్ మైనస్ అవుతుందన్న నిస్పృహ నన్నావరించింది.

'డాన్స్ చేయలేక పోతేనేం - డ్రామాలో పాల్గొనవచ్చు కదా!' అంటూ మా స్టూడెంట్స్ యూనియన్ - అడ్వయిజర్స్ ఉమామేడం, లలితా మేడం నాతో 'ఈవ్ టీజింగ్' నాటిక రాయించి, అందులో 'హీరో - కమ్ - విలన్' పాత్రని నాతోనే వేయించి, పైగా ఆ నాటికకి నన్నే దర్శకత్వం వహించమంటూ ప్రోత్సహించి, తద్వారా నేను బెస్ట్ స్టూడెంట్‌గా ఎన్నికయ్యేలా తోడ్పటం నా విద్యార్థి జీవితంలో నాకు దక్కిన మహద్భాగ్యం! ఆ నాటికలో... హీరోయిన్ సోదరుడి చేతిలో చెయ్యి విరగ్గొట్టుకున్న 'విలన్' పాత్రని పోషించి - నా చేతికి కట్టుకట్టుకుని, నాకు వేళ్ళులేని లోపాన్ని కప్పెట్టుకున్నాను.

ఇలా విద్యార్థుల్లోని లోపాల్ని గమనించి - వాళ్ళకి సరియైన గైడెన్స్ ఇవ్వడమనే అంశాన్ని మా నరనరాల్లోనూ జీర్ణించుకుపోయేలా కృషిచేసిన అప్పటి మా లెక్చరర్సే - ఉపాధ్యాయ వృత్తిలో మాకు రోల్‌మాడల్స్‌గా నిలిచారు!

మా కాలేజీ లెక్చరర్స్ ఎంత రిసోర్స్‌ఫుల్‌గా వుండేవాళ్ళంటే - ఏ డౌట్ అడిగినా చిటికెలో విడమరిచి చెప్పేవాళ్ళు!



'ఈవ్ టీజింగ్' నాటికలో హీరో హీరోయిన్లుగా అమృతలత, డి. విజయ, రజిత, నిర్మల తదితరులు...

పీయూసీలో సివిక్స్ చెప్పిన ఆండ్రూస్ మేడం, ఇంగ్లీష్ చెప్పిన నాగశ్రీ మేడం మా ఇంగ్లీష్ ప్రొనన్సియేషన్ని ఎప్పటికప్పుడు సరిచేసేవాళ్ళు! నిర్మలా మల్లప్ప మేడం హిస్టరీ క్లాసు ఎంతో ఇంటరెస్టింగా వుండేది.

ప్రముఖ కవి శ్రీ బోయి భీమన్నగారి కూతురు డా॥ బి. విజయభారతి మేడమ్ మాకు తెలుగు లెక్చరర్, అప్పటికింకా ఆవిడ అవివాహిత. తెలుగు భాషలో మేము రాసే మిస్టేక్స్‌ని ఎద్దేవా చేసినట్టుగా కాకుండా, అందరం నవ్వుకునేలా కడు సున్నితంగా ఆమె ఎత్తి చూపేవారు! అటెండర్ మల్లమ్మతోనైనా, చివరకు తన విద్యార్థులతోనైనా సరే - 'మీరు చేయాల్సింది ఇలా కాదు' అంటూ ఆమె బహువచనంలోనే మాట్లాడేవారు తప్ప - 'నువ్వు' అని ఏకవచనంతో సంబోధించేవాళ్ళు కారు. వయస్సులో, అంతస్తుల్లో మనకన్నా ఎంత చిన్నవాళ్ళయినా సరే వాళ్ళని మనం ఎలా గౌరవించాలో, వారిని పరుషంగా గాక, సున్నితంగా ఎలా మందలించవచ్చో తన చేతల ద్వారా విద్యార్థులకి సూచించేవారు ఆవిడ.

బాత్‌రూమ్స్ క్లెన్లీనెస్ గురించి తన అద్భుతమైన సలహాలతో విద్యార్థులు మంచి అలవాట్లు అలవర్చుకునేలా తన శక్తి వంచన లేకుండా కృషి చేసేవారు ఉమా మేడం.

ఎన్సీసీ అంటే మీరా మేడం - మీరా మేడం అంటే ఎన్సీసీలా - ఎన్సీసీ నే తన శ్వాసగా జీవించారు మీరా మేడం. తప్పులు చేసే పిల్లల్ని మందలించి, మళ్ళీ వాళ్ళు ఎక్కడ నొచ్చుకున్నారోనని ఏదో రకంగా తన దగ్గరికి వాళ్ళని పిలిపించుకుని వాతావరణాన్ని తేలిక చేసేవారు ఆమె. ఎన్సీసీ క్యాంప్స్... ఆయా క్యాంప్స్‌లో సాంస్కృతిక ప్రదర్శనలు! ఓహ్! విద్యార్థినులందరూ ఆమె నేతృత్వంలో ఎన్సీసీ క్యాంప్సంటే ఎగిరి గంతేసేవాళ్ళు.

వృత్తిలో అతిగా అలంకరించుకున్నా - బొత్తిగా

నిర్లక్ష్యం చేసినా - తాము విద్యార్థుల చాటుమాటు వ్యాఖ్యానాలకి గురవుతారన్న స్పృహ చాలామంది అధ్యాపకులకి వుండదు! కానీ - మా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లెక్చరర్ శ్రీలత మేడమ్ కాలేజీ కారిడార్లో నడిచి వస్తూంటే - మేమంతా అప్రతిభులవ్వె చూస్తూండిపోయేవాళ్ళం! ఆమె డ్రెస్సింగ్, హేర్ స్టయిల్ అంత హుందాగా వుండేది! చక్కటి ఇంగ్లీష్‌లో - ఎంతో సరళంగా సాగే ఆమె టీచింగ్... మమ్మల్ని కట్టిపడేసేది.

విద్యార్థి దశలో అందరం ఎవర్నో ఒకర్ని ఆరాధిస్తాం! అప్పుడే కాలేజీలో కొత్తగా అధ్యాపక వృత్తిని చేపట్టిన జువాలజీ లెక్చరర్ జయప్రద మేడం 'మాట్లాడని మల్లెమొగ్గ మాదిరిగా నడిచిరా' అన్నట్లుగా - ఎంతో సౌమ్యంగా వుండేవారు! ఆమె కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా అద్భుతంగా వుండేవి! 'ఆవిడ ఏ ఆర్ట్సో తీసుకుని వుంటే - ఆమె మా క్లాసుక్కూడా వచ్చేవాళ్ళు కదా' అని అనుకునేదాన్ని!

నేను కాలేజీలో చదువుకున్నన్ని రోజులూ మాకు లక్ష్మీ నర్సమ్మ మేడం గారే ప్రిన్సిపాల్‌గా వున్నారు. వారి ఆధ్వర్యంలోనే - కాలేజీలో మొదటిసారిగా స్టూడెంట్స్‌కి 'వైట్ యూనిఫాం' ప్రవేశపెట్టారు. సీతాకోక చిలుకల్లా తయారవ్వాలన్న మా కోరికకి ఫుల్‌స్టాప్ పడిందని మొదట్లో కొన్ని రోజులు మేమంతా గుర్రుగా - గోల గోలచేసి ఏడ్చుకున్నా - తరువాత రోజుల్లో... కొత్త చీరలు కొనుక్కునే బాధ తప్పిందని సంతోషపడ్డాం!

జీవితంలో మొదటిసారిగా నేను బోగన్‌విల్లా పూలని చూసింది మా కాలేజీలోనే! ఎన్నాళ్ళయినా వాడిపోని ఆ పూలంటే నాకెంతో ఇష్టం - 'టచ్ మీ నాట్' మొక్కలూ - గులాబీ పూలూ - వాటిని ఎంచక్కా సంరక్షించే తోటమాలి కొమరయ్యనీ మేమెలా మరిచి పోగలం!

కాలేజీ చదువు పూర్తయ్యాక, పై చదువుల కోసం - ఈ హాస్టల్‌నీ, కాలేజీనీ వదిలి వెళ్ళేప్పుడు... ఏదో పుట్టింటి నుండి మెట్టినింటికి వెళ్ళినట్లు కళ్ళల్లో నీళ్ళు చిప్పిల్లేవి! హైదరాబాదు ఆంధ్రమహిళాసభ కాలేజ్ ఆఫ్ ఎజుకేషన్‌లో - బీఎడ్‌లో చేరిన తర్వాత కూడా- సెలవుల్లో ఈ కాలేజీకి వచ్చి - హాస్టల్లో జూనియర్స్ దగ్గర ఒకట్రెండు రోజులుండి కాలేజీమీద నాకున్న బెంగని కొంతవరకు తగ్గించుకునేదాన్ని!

విమెన్స్ కాలేజీ వ్యవస్థాపకులు, విమెన్స్ ఎజుకేషన్ సొసైటీ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ యం. నారాయణరెడ్డిగారు ఒక విజ్ఞాన ఖని !



తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు శ్రీ ఇంద్రకరణ్‌రెడ్డి గారి సాన్నిధ్యంలో... మన రాష్ట్ర గవర్నర్ శ్రీ ఇ.ఎస్.ఎల్. నరసింహన్‌గారిని విమెన్స్‌కాలేజీ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ కొరకై ఆహ్వానిస్తూ....

ఏ విషయం కదిపినా - ఆయనకి తెలీని విషయం లేదు. సైన్స్, ఎకనామిక్స్, పాలిటిక్స్, గేమ్స్, లా - వాట్‌నాట్ - అన్నింట్లోనూ దిట్ట!

ఒకసారి మా కాలేజీలో యం. నారాయణరెడ్డిగారి ఉపన్యాసం ఏర్పాటు చేసారు. సుమారు నలభై నిమిషాల పాటు ఏకధాటిగా అనర్గళంగా పిన్‌డ్రాప్ సైలెన్స్‌లో సాగిన ఆయన స్పీచ్... మా విద్యార్థినులం దర్నీ ముగ్ధుల్ని చేసింది.

'స్పీచ్ ఎలా ఇవ్వాలి - స్పీచ్ ఇస్తూ ఎలా తడబడ్డారు- స్పీచ్ ఇచ్చేటప్పుడు కొందరి హావభావాలు ఎంత ఎక్సెంట్రిక్‌గా వుంటాయి...' తదితర విషయాలు ఎంతో చమత్కారంగా - విద్యార్థినులందర్నీ కడుపుబ్బ నవ్విస్తూ ఆయన వివరించినపుడు - ఆయనలోని సెన్స్ ఆఫ్ హ్యూమర్ మొదటిసారిగా తెలిసొచ్చింది. ఉపన్యాసాలు ఎలా ఇవ్వవచ్చో కూడా అర్థమైంది!

గత యాభైయ్యేళ్లుగా తన నిర్విరామ సేవలందిస్తోన్న ఈ అలుపెరగని బాటసారి - నిజామాబాదు జిల్లా ఉన్నత విద్యారంగానికే ఓ పయనీర్, దిక్సూచి, రోల్ మాడల్!

ఈ గోల్డెన్‌జూబ్లీ సందర్భంగా వారి గురించి, వారు నెలకొల్పిన కళాశాల గురించి చెప్పుకునే అవకాశం దక్కడం నా అదృష్టంగా భావిస్తూ...

---


**- డా.అమృతలత,** M.A.,M.Ed.,Ph.D

వ్యవస్థాపకులు, విజయ్ విద్యాసంస్థలు, నిజామాబాదు,
బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, మౌరిటెక్, హైదరాబాదు.
ఎజుకేషనల్ కన్సల్టెంట్, ఎన్‌బాస్, హైదరాబాదు.
చైర్-పర్సన్, శ్రీ అపురూప వేంకటేశ్వర స్వామి దేవాలయ ట్రస్ట్,
ప్రముఖ రచయిత్రి,
అపురూప అవార్డుల ప్రదాత
సెల్: 9848868068


బ్యాచ్ : 1967-71

# నేనూ... నా కాలేజీ



స్వాతి శ్రీపాద

ఎంత ముందుకు నడిచినా, నడిచివచ్చిన అడుగులు - అందులో చెమ్మలా జ్ఞాపకాలు ఎంతో మధురం. జీవితం అడుగడుగునా ఎదురయ్యే సత్యం ఇది. అందులోనూ బాల్య యౌవనావస్థ జ్ఞాపకాలు మరీ మధురం. స్కూల్ చదువు ముగించి కాలేజీలో అడుగుపెట్టిన ఆరోజులు తలుచుకుంటే ఒక తియ్యని అనుభూతి మలయ పవనంలా కదిలి ఎదమెత్తనై చెమ్మగిలిన మనసుకు అక్షరాలు తట్టవు. ఏం రాద్దామన్నా కలం ముందుకు సాగదు.

1969లో స్కూల్ చదువు ముగించి వచ్చి విమెన్స్ కాలేజీలో చేరాను. మా క్లాసులోని డెబ్బైమందిలో నేనూ, నా సహ విద్యార్థి 8వ తరగతి నుండి కలిసి చదువుకున్న ఉషశ్రీ, మరో అమ్మాయి మొత్తం ముగ్గురమే పాసయ్యామని తెలిసి మాకు మేఘాలలో నడుస్తున్నట్టు అనిపించింది..

పీయూసీలో డెబ్బైమంది ఉన్న క్లాస్ కేవలం ఆప్షనల్స్‌లో వేరుగా వెళ్ళినా తెలుగు, ఇంగ్లీష్‌సైన్స్, ఆర్ట్స్ అందరికీ కామన్. సైన్స్ గ్రూప్ తీసుకున్నా. కారణం నాకు సోషల్ సైన్సెస్‌లో, హిందీలో ముప్పై ఐదు మార్కులు వస్తే గొప్ప.

తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్‌లో మనమే గొప్ప కానీ జువాలజీ ప్రాక్టికల్స్ డిసెక్షన్ అనే సరికి ఇహ వాంతులొకటే తరవాయి. కానీ మా మేడం మీరా రాజుగారు ఒకటే మాట చెప్పారు - 'ఈ కత్తులూ కోతలూ వద్దనుకునేవారు హ్యూమానిటీస్‌కి వెళ్లిపొండ'ని. ఆ గతం తవ్వుకు చరిత్ర చదివేకన్నా కోతలే బాగనిపించాయి నాకు. నాగశ్రీ మేడం ఇంగ్లీష్‌క్లాస్, విజయభారతిగారి తెలుగు... మరీ మరీ ప్రియమైన, ఇష్టమైన క్లాస్‌లు. మొత్తానికి పీయూసీలో మొదలైన కాలేజీ ప్రస్థానం బిఎస్సీ ముగిసే వరకు కొనసాగింది.

సైన్స్ ఎగ్జిబిషన్‌లు, కెమిస్ట్రీ ఫిజిక్స్ ప్రాక్టికల్స్, బోటనీ మేడం శిరోమణిగారి క్రమశిక్షణ, జయప్రద మేడం జువాలజీ పాఠాలు, ల్యాబ్‌లో వారితో పిచ్చాపాటి సామ్రాజ్యలక్ష్మి, విప్లవ కుమారి హబీబ్, వీణారెడ్డి అందరూ పేరుపేరునా గుర్తే.

కొత్తగా అంటే అయిదారేళ్ళ క్రితమే కట్టిన కాలేజీలు కాబట్టి, అక్కడి మామిడిచెట్లు, చింతచెట్లు మాకు మరింత ప్రియమైనవి. ఎంతచక్కని వాతావరణం!

పీయూసీలో హేమలత మిత్రురాలైంది. డిగ్రీ మొదటి సంవత్సరానికి వచ్చేసరికి పదముగ్గురమే మిగిలాం. నా కవిత్వం, కథలు సాహిత్య వ్యాపకాలు మరింత గుర్తింపునిచ్చాయి. మాకు సీనియర్ అమృతలత, ఆమె సీనియర్ అరుణ. అప్పట్లో కొంచెం అంతర్ముఖీనంగా ఉండేదాన్ని కావడం వల్ల పెద్దగా ఎవరితోనూ మాటల్లేవు, ఇద్దరి ముగ్గురితో తప్ప. మాట్లాడక ముందే గర్వం అనుకున్నవాళ్ళే మాట్లాడాక చెప్పేవారు ఇలా అనుకున్నాం ఎంత చక్కగా మాట్లాడ్తావని, ఇప్పటికీ అంతే.

కాలేజీ మొత్తానికి నేనూ అమృతలత ఇద్దరమే వ్యాస రచన, ఉపన్యాసం, కథలు, కవితలు రాయడం చేసే వాళ్ళం. మా ఇద్దరి కథలు ఉస్మానియా యూనివర్సిటీ ఎమెస్కో కథల పోటీ (జాతీయస్థాయి)లో ఎంపికై ఎమెస్కో కథాంజలిలో వచ్చినప్పుడే మేమిద్దరం కలిసి ఆ సభకు హైదరాబాద్ వెళ్ళాం. అలాగే అప్పుడే నా మరో కథ యువభారతి ఎమెస్కో కథల పుస్తకంలో ఎంపికైంది. మా ప్రిన్సిపాల్‌గారు కూడా ఏ సభా సమావేశమున్నా ప్రత్యేకంగా నా కవిత చదివే అవకాశం ఇచ్చేవారు. అప్పట్లో యువభారతి వారి మహతి గ్రంథంలో 'విద్యార్థి రచయితలైనా చెయ్యి తిరిగిన రచయిత్రుల'ని మా గురించి ప్రస్తావించారుకూడా.

ఒక జీవన కాలపు ఆవిష్కరణ నాంది ఆ కాలేజీ, ఈ రోజున ఏ అక్షరం రాసినా ముందుగా మా తెలుగు మేడం విజయభారతిగారిని, ఇంగ్లీష్ చెప్పిన వాసంతి, నాగశ్రీగార్లు తలచుకొని తీరాలి.

తలచుకుంటే మంచినీటిలా ఊరే మాటలు కాగితంపై పెడదామంటే మూగవోతున్నాయి. ఆ రోజుల్లో మాకు మంచి అవకాశం ఆ కాలేజీ! అప్పటి మిత్రులు చదువు చెప్పిన గురువులు అందరికీ అభినందనలు, వందనాలు!


స్వాతి శ్రీపాద, M.A (Eng).,M.A(Tel),PGDTE.,B.Ed.

ప్రముఖ రచయిత్రి,

301, యమునా అపార్ట్‌మెంట్స్,

రామంతపూర్, హైదరాబాదు-13

సెల్: 8297248988


బ్యాచ్: 1969-73

## మహిళలకు వరం...

## నిజామాబాద్ మహిళా కళాశాల!



కె. విజయలక్ష్మి

నేను 1968లో హెచ్చెస్సీ పాసయ్యాను. మా నాన్నగారు నన్ను కాలేజీలో జాయిన్ చేస్తారంటే మా బంధువులందరూ ఆడ పిల్లలకి కాలేజీ చదువులెందు కని అడ్డం పడ్డారు. మా అమ్మకేమో ఆడపిల్లని పొరుగూరిలో చదివిస్తే ఎలా అనే దిగులు! అయినా మా నాన్నగారు పట్టించుకోలేదు.

'అది కో-ఎజుకేషన్ కాలేజీ కాదు. హాస్టల్లో కూడా అందరూ ఆడపిల్లలే వుంటారు' అని మా అమ్మకి నచ్చచెప్పారు నాన్న.

అప్పటికే మా అక్కయ్యకి చదువు మాన్పించారు కాబట్టి నన్ను నిజామాబాదు విమెన్స్ కాలేజీలో జాయిన్ చేసారు. నాతోపాటు సాలూరా నుండి జానకి, బోధన్ నుండి అనసూయ, పోతంగల్ నుండి వసుంధర జాయినయి, తరువాతి రోజుల్లో వాళ్ళంతా నా ఫ్రెండ్స్ అయ్యారు.

బిఏ ఫస్టియర్‌లో... మేమంతా ఎన్సీసీ ఆలిండియా సమ్మర్ క్యాంపుకి వెళ్ళాం. అక్కడ మార్చ్‌పాస్ట్ చేయడం, రైఫిల్ షూటింగ్‌కి వెళ్ళడం, రాత్రిపూట కల్చరల్ ప్రోగ్రామ్స్‌లో పాల్గొనడం, ఎన్నో స్టేట్స్ నుండి వచ్చిన స్టూడెంట్స్‌తో కొత్త పరిచయాలు ఏర్పడటం, చివరి రోజు... క్యాంప్ ఫైర్... అలా ఎంతో ఎంజాయ్ చేసాం.

నేను పీయూసీ బైపీసీ చేసాను. జువాలజీకి మీరా మేడం, జయప్రదమేడం వచ్చేవారు. బాటనీ శిరోమణి మేడం, ఫిజిక్స్ కుసుమ మేడం చెప్పేవారు. అనం తరం బిఏలో చేరాను. ఎకనామిక్స్‌కి సుగుణ మేడం, హిస్టరీకి నిర్మలా మేడం, పొలిటికల్‌కి సైన్స్ ఆంద్రూస్ మేడం వచ్చేవారు. పీయూసీలో ఇంగ్లీష్ నాగశ్రీ మేడం, బీఏలో ప్రేమలత మేడం చెప్పేవారు.

మాకు తెలుగు సబ్జెక్ట్‌లో నాన్‌డిటెయిల్డ్ క్లాస్ వారాని కోసారి వుండేది కాబట్టి ఆ రోజు చాలామంది ఆ పుస్తకాలు తీసుకురావడం మరిచిపోయేవాళ్ళు. పుస్తకాలను తీసుకుని రానివాళ్ళని చూసి - 'గెటౌట్ ఆఫ్‌ది క్లాస్' అని అనకుండా - మా తెలుగు లెక్చరర్ బి. విజయభారతిగారు... 'అలా కాసేపు చెట్లకింద కూర్చుని రండి!' అని తలుపులు చూపించేవారు! ఆ మాటల్లోని వ్యంగ్యాన్ని అర్థం చేసుకోకుండా - బుద్ధిమంతుల్లా బయటికి వెళ్ళే పిల్లల్ని చూసి పుట్టెడు నవ్వొచ్చేది మాకు. ఎక్కడ తన గొంతు కందిపోతుందో అన్నట్లు - చాలా 'లో వాయిస్'తో పాఠాలు చెప్పేవారు ఆవిడ. ఆమె చెప్పే పాఠం, విసిరే చమత్కారపు వ్యంగ్యాస్త్రాల కోసం... తెలుగు పీరియడ్‌లో ఫ్యాన్లు ఆఫ్ చేసుకుని మరీ వినేవాళ్ళం!

నేను బిఏ ఫస్టియర్‌లో వున్నప్పుడు... కాలేజీ సావనీర్‌కి అమృతలత రాసిన 'ఆశయాలూ - ఆదర్శాలూ' కథ నాకెంతో నచ్చింది. అంత బాగా కథలు రాసేవాళ్ళు మన కాలేజీల్లో వున్నారా అని ఆశ్చర్యపోయాను. అప్పటి నుండి ఆమెతో నా స్నేహం మొదలై ఇప్పటికీ కొనసాగుతూనే వుంది. తన స్ఫూర్తితోనే నేను టీచర్నై... గవర్నమెంట్ టీచర్‌గా రిటైర్ అయ్యాను.

నేను ఈనాడు ఈ స్థితిలో వుండడానికి కారణం ఆనాడు నిజామాబాదు విమెన్స్ కాలేజీలో చదవడం వల్లనే ! మహిళలకు ఆ కాలంలోనే ఇంతటి వసతి సౌకర్యాలు కలుగజేసిన ఆ కాలేజీ యాజమాన్యానికి నా కృతజ్ఞతలు!


కె. విజయలక్ష్మి, యం.ఎ బి.ఎడ్.
వైస్-ప్రిన్సిపాల్, విజయ్ హైస్కూల్, ఆర్మూర్,
సెల్: 9848868075


బ్యాచ్: 1968-73



కెమిస్ట్రీ లెక్చరర్ ఉమామేడంతో... నేనూ, నా క్లాస్‌మేట్స్, నా సీనియర్స్ & జూనియర్స్

## ఆడుతూ... పాడుతూ...



ఎ. వసుంధర

నా పేరు వసుంధర. నేను 1968లో నిజామాబాదు విమెన్స్ కాలేజీలో పీయూసీలో జాయిన్ అయ్యాను. మా ఊరు పాతంగల్ కాబట్టి నేను అక్కడ హాస్టల్లో ఉండి చదువుకున్నాను. హాస్టల్లో మా రూం నెంబరు 10, మా రూంలో నేనూ, జానకీ, అనసూయా, కె.విజ్జీ వుండేవాళ్ళం.

తెలుగు మీడియం నుండి రావటం వల్ల కాలేజీలో కొంచెం బెరుగ్గా వుండేది. కానీ ఒకే ఏజ్ వాళ్ళందరం ఒకే రూంలో వుండటం వలన హాస్టల్లో ఎంతో సరదాగా వుండేది.

సాయంత్రం కాలేజీ నుండి వచ్చాక - టీ బ్రేక్‌లో బట్టలు సర్దుకుంటూనో, బుక్స్ సర్దుకుంటూనో ఒకరు ఒక పాట మొదలెడితే - ఇంకొకరు కంటిన్యూ చేయటం, మరొకరు దాన్ని ముగించడం జరిగేది.

ఇంట్లో అక్కాచెల్లెళ్ళకైనా పనులెక్కువ తక్కువలై పోట్లాటలు వస్తాయేమోగానీ మేమందరం ఎంతో ఆత్మీయంగా ఉండేవాళ్ళం.

మాకు ఆంధ్రూస్ మేడం, నిర్మలామేడం, శ్రీలత మేడం వచ్చేవారు. వాళ్ళని ఆదర్శంగా తీసుకుని మేము కూడా వాళ్ళలా పెద్ద పెద్ద చదువులు చదువుకోవాలనుకునేవాళ్ళం.

తెలంగాణ ఉద్యమం వలన మా చదువులకి ఆటంకం వచ్చి మాకు పీయూసీలో ఒక సంవత్సరం వృధా అయ్యింది.

మా ఫ్రెండ్ వాళ్ళ తమ్ముడు హెచ్చెస్సీ లాస్ట్ బ్యాచ్. అక్కడ బోధన్‌లో కాలేజీ లేక అతడ్ని నిజామాబాదు గిరిరాజ్ కాలేజీలో జాయిన్ చేశారు. పాపం వాళ్ళకి హాస్టల్ లేక రూం అద్దెకు తీసుకొని వండుకుని తినాల్సి వచ్చేదట. వాళ్ళిద్దరికీ సరిగ్గా వంటరాక అభిప్రాయాలు కలవక, అడ్జస్ట్ అవలేక - తరచూ ఇంటికి వెళ్ళేవాడట. ‘ఇక్కడ హాస్టల్ వుండటం వలన మనమెంత దర్జాగా వున్నాం. మా తమ్ముడు చదువుకోవటానికి ఎంత అవస్థపడుతున్నాడు’ చెప్పేది మా ఫ్రెండ్.

ఓ సారి మేమందరం బస్సులో మంచిప్పకి పిక్నిక్ వెళ్ళాం. ఫ్రెండ్స్ అందరమూ కలిసి అలా పిక్నిక్ వెళ్ళటం అదే మొదటిసారి కాబట్టి బాగా ఎంజాయ్ చేశాం.

బస్సులో మా సీనియర్ అమృత ‘గుమ్మా గుమ్మా గుమ్మెక్కించే ముద్దుల గుమ్మా’ అనే పాట పాడి - అందర్నీ నవ్వించింది.

ఫస్టియర్‌లో వున్నప్పుడు - అజంతా, ఎల్లోరా ఎక్స్‌కర్షన్‌కి వెళ్ళడం, దౌలతాబాద్ హోటల్లో ఫోటోలు తీసుకోవడానికి వెళ్ళి ఓ ఫౌంటెన్‌లో మా క్లాస్‌మేట్ పడిపోవడం, నీళ్ళలోంచి ఆమెను బయటకి తీయగానే ఆమె చీర రంగు మారి, ఒళ్ళంతా బ్లూ కలర్‌గా మారిపోవడం, ఎంత సబ్బు పెట్టినా ఆ రంగు పోకపోవడం, ఆమె అలాగే అజంతా, ఎల్లోరా తిరగడం తలచుకుంటే చాలు... ఇప్పటికీ నవ్వొస్తుంది.

ఒకసారి హాస్టల్‌డే చేశారు. కేవిజ్జీ ‘ఏలియల్లో ఎల్లెల్లో... బేలియల్లో కావ్ కావ్’ అనే పాట పాడితే, సుబ్బలక్ష్మి, శేషుకుమారి డాన్సు చేశారు. కాలేజీ డేస్ గోల్డెన్ డేస్ అనీ, అది చీకూ చింతాలేని జీవితమనీ, ఇందుకే అంటారేమో!

పల్లెటూర్లో వున్న మాకు ఇంతటి వసతి సౌకర్యాలు కలుగజేసిన కాలేజీ యాజమాన్యానికి మా కృతజ్ఞతలు.

---

ఎ. వసుంధర, B.A.
C/o భాస్కర్‌రావు
ఇ.నెం. 5-3-779, విద్యానగర్, కామారెడ్డి
సెల్ : 9397311588

బ్యాచ్:1968-73

## నిష్ణాతులైన అధ్యాపకులతో...

### అనునిత్యం అలరారిన మా కాలేజీ!



వేమూరి శారదారాణి

నిజామాబాదు నగరం కంఠే శ్వర్ ప్రాంతంలో వున్న విమెన్స్ కాలేజీ వారి గోల్డెన్ జూబ్లీ గురించి ఏదైనా ఆర్టికల్ పంపమంటూ - మా సీనియర్, ప్రస్తుతం అలెమ్నీ ప్రెసిడెంట్ డా॥ అమృతలత పంపిన చిన్న మెసేజ్‌తో....

ఎక్కడో ఏడు సముద్రాల అవతల వున్న నాకు ఒక్కసారిగా ఎన్నో, ఎన్నెన్నో అనుభవాలూ, అనుభూతులూ నా స్మృతిపథంలో మెదిలాయి.

మాది నిజామాబాదు జిల్లా - అప్పటి బాన్సువాడ తాలుకాలో వున్న నాచుపల్లి గ్రామం. మా తల్లి దండ్రులు వేమూరి రామకోటయ్య, పరిమళ. వాళ్ళిద్దరూ చదువుకున్న వాళ్ళు కాబట్టి నన్నూ, మా అక్క శిరీషనీ బాగా చదివించాలనుకుని - మా ఇద్దర్నీ నిజామాబాద్ విమెన్స్ కాలేజ్ పీయూసీ - (1970-లాస్ట్ బ్యాచ్)లో జాయిన్ చేశారు.

మా కాలేజీకి హాస్టల్ కూడా వుండటం మూలంగా మా ఇద్దర్నీ ఆ కాలేజీలో నిశ్చింతగా జాయిన్ చేసారు. మా పేరెంట్స్.

అయితే... జాయిన్ చేసే ముందు-

'మీరు ఏ సంవత్సరం ఫెయిల్ అయితే - ఆ సంవత్సరం చదువు మానేసి ఇంట్లో కూర్చోవాలి' అని షరతు విధించారు కాబట్టి బుద్ధిగా ఒళ్ళు దగ్గరపెట్టుకొని చదివేవాళ్ళం.

ఆ రోజుల్లో మహిళలకి నిజామాబాదు జిల్లాలో వున్న కాలేజీ - కంఠేశ్వర్ విమెన్స్ కాలేజీ ఒక్కటే! మా గ్రామంలో మొట్టమొదటిసారిగా కాలేజీకి వెళ్లిన ఘనత కూడా నాదీ, మా అక్కయ్యదే! ఆ కాలేజీయే లేకపోతే - మేము ఉన్నత చదువులు చదివేవాళ్ళం కూడా కాదు!

ఆ పల్లెటూళ్లో స్కూల్లో హెచ్చెస్సీ తెలుగు మీడియంలో చదివిన మాకు ఒక్కసారిగా ఇంగ్లీష్ మీడియంలో చదవాల్సి రావడంతో పాఠాలు ఒక పట్టాన అర్థంకాక హాస్టలుకి రాగానే బాగా ఏడ్చేవాళ్ళం!

ఉమా మేడమ్, మీరా మేడంలాంటి కొందరు లెక్చరర్స్ కూడా మాతోపాటు అదే హాస్టల్‌లో వుండేవారు. 'ఎందుకు ఏడుస్తున్నారు చెప్పండి?' అడిగి - ఏమాత్రం విసుక్కోకుండా కాలేజీలో చెప్పిన పాఠాలనే తిరిగి హాస్టల్‌లో - ఇంగ్లీష్‌లోని టెర్మినాలజీ తెలుగులో చెప్తూ మాకు అర్థం చేయించేవాళ్ళు! వాళ్ళు మాపట్ల చూపిన శ్రద్ధ, ఆ లాలన ఇప్పటికీ మా కళ్ళముందు మెదులుతూనే వుంటుంది. అలా ఎంతో కష్టపడి పీయూసీ గట్టెక్కాం! తిరిగి బిఎస్సీ కూడా ఆ కాలేజీలోనే చదివాం.

ఆనాటి కాలేజీ ల్యాబ్స్, లైబ్రరీ, బొటానికల్ గార్డెన్ ఇన్నేళ్లయినా - ఇంకా కళ్ళకి కట్టినట్టుగా కన్పిస్తూనే వున్నాయి! ముఖ్యంగా గేమ్స్! మా పీడీ జి. ఫ్రాన్సిస్కా గారు మా చేత బాస్కెట్‌బాల్, త్రోబాల్, టెన్నీకాయిట్... ఎన్నో ఆటలు ఆడించేవాళ్ళు. పుష్పారెడ్డి మాతో బాగా ఆడేది... ఆటల్లో తను చాలా చురుకు!

హాస్టల్లో ఎంతో ఎంజాయ్ చేసేవాళ్ళం... ఎప్పుడైనా రోటీన్ తిండి బోర్ కొడితే - కారిడార్లో అందరం చేరి హాస్టల్ కిచెన్‌కి ఊరేగింపుగా బయల్దేరినట్టుగా మా సీనియర్ అమృతలత నాయకత్వంలో ఉత్తుత్తి ప్రొసెషన్ తీసేవాళ్ళం! ఆమె 'వుయ్ వాంట్...' అని అరుస్తూంటే - బదులుగా... మేమంతా కోరస్‌గా 'బజ్జీ!' అని అరిచేవాళ్ళం!

పాపం కుక్ రాజయ్య నవ్వుతూ - 'సర్లేమ్మా! మీరు సాయం చేయండి, నేను చేసిస్తా!' అనేవాడు. అంత మంది పిల్లలకు ఒక్కడే చేయలేడు కాబట్టి మేము మావంతు సాయం చేసి - మాకిష్టమైన టిఫిన్లు చేయించుకునేవాళ్ళం!

తెలుగు సబ్జెక్టు బి. విజయభారతి మేడం చెప్పేవారు. నేనైతే ఆమె పొడవాటి జడచూసి - ఆ జడ చివర వేసిన ముడి ఊడిపోతే అది ఎంత పొడవుందో చూడాలనుకునేదాన్ని... నేను కోరుకున్నట్టుగా ఒకసారి అది ఊడి చీలమండలదాకా కన్పించింది. ఆవిడ జడనీ, ప్రబంధ నాయికలా వుండే ఆమె నడకనీ మేమంతా ఇష్టపడేవాళ్ళం!

ఇంగ్లీష్ - ప్రేమా మేడమ్, జువాలజీ - మీరా మేడమ్, జయా మేడమ్, కెమిస్ట్రీ-ఉమా మేడమ్, సులోచనా మేడమ్; బోటనీ-శిరోమణి మేడమ్, ఇంకా సంధ్యా మేడమ్, శ్రీలతా మేడమ్... ఇలా ఎంతో మంది నిష్ణాతులైన అధ్యాపకులను నియమించి - నిజామాబాదు జిల్లా చరిత్రలో తనకంటూ ఒక సుస్థిర స్థానం సంపాదించుకున్న పూజ్యులు, గురుతుల్యులు శ్రీ యం. నారాయణరెడ్డిగారికి ధన్యవాదాలు సమర్పించుకుంటూ..

**వేమూరి శారదారాణి,** B.Sc.,B.Ed.
2002 Fandango CT, Louisville, Kentucky - 40245, U.S.A.
ఫోన్: 001-5027424342

1970-74 బ్యాచ్

## మరిచిపోలేని జ్ఞాపకాలు



ఆరెకపూడి సుగుణ

గుర్తుకొస్తున్నాయి... అలనాటి జ్ఞాపకాలు. అపురూపమైన అనుభవాలు....

అవి మొదటిసారి పుట్టిన ఊరు ఎత్తొండనీ, అమ్మానాన్నలనూ వదిలి కంఠేశ్వర్ మహిళా కళాశాలలో అడుగుపెట్టిన రోజులు... స్నేహపరిమళాల సౌరభంలో ఆనందంగా గడిచిపోయిన రోజులు...

మల్లెల తెల్లదనాన్ని తలదన్నే యూనిఫాం... మాలిన్యంలేని మనసులు... అలనాటి తీపి జ్ఞాపకాలు, అపురూపమైన అనుభవాలు మళ్ళీ మళ్ళీ గుర్తుకొస్తున్నాయి..

కళాశాలలో విద్యాబుద్ధులు నేర్పి మమ్మల్ని తీర్చిదిద్ది ఈనాడీస్థితిలో ఉండడానికి కారణమైన మా గురువు లందరికీ శతకోటి వందనాలు!

పల్లెల్లో కిరోసిన్ దీపాలు మాత్రమే తెలిసిన మాకు హాస్టల్లో కరెంట్ వెలుగులో... గోడమీద వున్న కేలండర్ తొలగించడానికి ఎలక్ట్రిక్ సాకెట్‌లో మేము మేకు పెట్టినప్పుడు... కొట్టిన షాక్... అబ్బో ఎలా మరిచి పోగలం?

నలభైఐదు సంవత్సరాల సుదీర్ఘకాలంలో... ఉద్యోగం, పిల్లలు, వారిపిల్లల బాధ్యతలలో మునిగి తేలుతున్న ఈ సమయంలో స్వర్ణోత్సవ వేడుకల గురించి మా సీనియర్ అమృతలత పిలుపు అమృతం తాగిన అనుభూతినిచ్చింది. అందరినీ కలిసే ఆ అపురూప క్షణాలకోసం క్షణమొక యుగంగా నిరీక్షిస్తూ...


ఆరెకపూడి సుగుణ, B.A

207, వాసవీ ఇంద్రప్రస్థ అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం.1,

జెక్ కాలనీ, సనత్‌నగర్, హైదరాబాదు. ఫోన్: 040-23703578

బ్యాచ్: 1967-70


---

## శాంతియుత సహజీవనానికి మరోపేరు... మా కాలేజీ



ఎ. విజయలక్ష్మి

మా నాన్నగారి పేరు జి. సుబ్బారావు - బోధన్‌లో పేరుమోసిన లాయర్. 1970లో నన్ను నిజామాబాదు విమెన్స్ కాలేజీలో పీయూసీలో జాయిన్‌చేశారు.

కొంతమంది తెలంగాణ పిల్లలు 'ఇదేంలొల్లి?' అనేవారు. 'లొల్లి ఏమిటి లొల్లి! అల్లరి అనొచ్చుకదా! అని మాలాంటి సెటిలర్స్ వాళ్ళని ఏడిపించేవాళ్ళు. నేను మాటల మధ్యలో 'తర్వాత' అన్న పదానికి బదులుగా 'వెనక మాల' అనేదాన్ని. పిల్లందరూ నన్ను "వెనక మాల" మాటేమిటీ వెనకమాల... 'ముందుమాల' కాదా'?అని నన్ను ఏడ్పించేవాళ్ళు.

అలాగే - 'కాఫీ బాగున్నాయి!' అనేదాన్ని. "కాఫీ బాగున్నాయేమిటీ... 'కాఫీ బావుంది' అనాలి గానీ" మళ్ళీ ఏడ్పించేవాళ్ళు.

"మేము అలాగే అంటాం. ద్రవపదార్థంలో వున్న వాటిని అలాగే అనాలి. 'నీళ్ళు బావున్నాయి, పాలు బావున్నాయి' అంటాం కదా! అని సమర్థించుకునే దాన్ని.

"మరి రేపట్నుండి నువ్వు 'నూనె బావున్నాయా' అని కిరాణాషాప్‌కి వెళ్ళి అడుగు" అని వాళ్ళు ఆట పట్టించేవాళ్ళు. 'మాండలికాలతో వచ్చే తంటా ఇది' అని నవ్వుకునే వాళ్ళం తప్ప ఉడుక్కునేవాళ్ళం కాదు.

మా క్లాస్‌లో విజయలక్ష్ములం పన్నెండుమంది వుండే వాళ్ళం. అటెండర్ వచ్చి - 'ప్రిన్సిపాల్‌గారు విజయలక్ష్మిని పిలుస్తున్నారు' అనగానే టక్కున అందరం నించునేవాళ్ళం. నా పేరు మీద నాకెంత కోపంవచ్చేదంటే - ఎప్పటికైనా నా పేరు మార్చుకుని తీరాలి అనుకునేదాన్ని.

కానీ అమృత నన్ను 'జయా'అని పిలిచేది. ఆ పిలుపు నాకు మలయమారుతంలా సోకేది.

ఎందరో నిష్ణాతులైన గురువులనీ, ఫ్రెండ్స్‌నీ ఇచ్చిన ఈ కాలేజీని నేనెలా మరిచిపోగలను!


ఎ. విజయలక్ష్మి, B.A

105 ఆర్కేడియా అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం.3, బంజారాహిల్స్,

హైదరాబాదు-500034, సెల్:09908186749

బ్యాచ్: 1970-74

# రంగుల హరివిల్లు



కె.జానకి

హలో విమెన్స్ కాలేజీ, ఎలా వున్నావ్? నాకేంటి దర్జాగా వున్నానుకుంటున్నావా? దర్జాగాక మరేంటి? యాభై రెండు సంవత్సరాల నీ సర్వీసులో ఎంత మంది డాక్టర్లనీ, ఎంత మంది ఇంజనీర్లనీ, ఎంతమంది టీచర్లనీ, ఇంకెంత మందిని వాళ్ళ కాళ్ళపై వాళ్ళని నిలబెట్టి వుంటావ్! ఆడపిల్లలంటే చిన్న చూపు చూసే ఆ రోజుల్లో - నిన్ను మాకందించిన నారాయణరెడ్డిగారు మాకోసం ఎంత శ్రమించి వుంటారు ?

'ఇంతకీ ఎవరు నువ్వు' అంటున్నావా? అంటావ్లే! మరెప్పుడో కాస్తంత కాలం (ఒక సంవత్సరం 1970-71) నీతో గడిపి వెళ్ళిపోయినదాన్ని. కాలం ఎంతైతేనేం నా పసి గుండెలో మెదిలిన మొదటి ప్రేమ నీదే! ఎందుకంటే మొదటిసారిగా నిన్ను చూసిననాడు ఎంత ఆనందం వేసిందో!

ఒకవైపు అందమైన ఉద్యానవనం, మరోవైపు ముట్టుకుంటే ముడుచుకుంటాననే 'టచ్ మీ నాట్' మొక్కలతో అలరారే బొటానికల్ గార్డెన్, చెంగు చెంగున కాలేజీకి వచ్చి చెట్ల కిందజేరి కబుర్లాడే అమ్మాయిలు... అబ్బ ఎంత అందంగా వుండేది నీ ఆవరణ!

కాలేజీ అంటే రంగుల హరివిల్లులా వుంటుందిగానీ వైట్ యూనిఫామ్ వేసుకుని తిరగడం ఎవరికిష్టం? నీ పక్కనే వున్న నీ సోదరుడి... (పాలిటెక్నిక్ కాలేజీ) పిల్లలు మమ్మల్ని 'కొంగలు' అంటూ ఎంతగా ఏడ్పించేవాళ్ళో తెలుసా? మాకేమో బాధేసేది. కానీ ఏం చేస్తాం? యూనిఫాం కూడా ఆదర్శభావమే కదా అని సరిపెట్టుకునేవాళ్ళం!

అవునూ, మా ప్రిన్సిపాల్ మేడం లక్ష్మీనర్సమ్మగారు, కుసుమా మేడం, జయ మేడం, మీరా మేడం, శిరోమణి, నాగశ్రీ, లలితాంబ, ఉమా, మంగళాంబ - వీళ్ళంతా ఇప్పుడు ఎక్కడున్నారో - ఎలా వున్నారో అనుకుంటే గుండెకి గుబులవుతోంది! ఎందుకంటావా? వాళ్ళకి మేమంటే ఎంత ఇష్టమో! మమ్మల్ని స్టూడెంట్స్‌లా కాకుండా వాళ్ళ సొంత పిల్లల్లా చూసుకునేవాళ్ళు.

ఒకసారి నేను జువాలజీ లాబ్‌లో పడిపోతే జయా మేడం ఎంత భయపడి పోయారో? కాస్సేపు లాబ్‌లోనే పడుకోబెట్టి, హాస్టల్‌కి పంపి, మళ్ళీ వచ్చి పరామర్శించి ఎంత బెంబేలు పడ్డారనీ...! మీరా మేడం డిసెక్షన్ చేసేటప్పుడు జంతువుల్ని పట్టుకోవడానికి భయపడి పోతూంటే - 'పట్టుకోండి! అవి ఏమీ చెయ్యవురా!' అంటూ బతిమిలాడేవారే తప్ప ఒక్కసారైనా కోపం తెచ్చుకునేవారు కాదు.

నేను నీ దగ్గర చదువుకునేటప్పుడు - హాస్టల్లో వుండేదాన్ని. ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సమ్మ గారు మాకు వార్డెన్‌గా వుండేవారు. బెల్‌కొట్టించి, తెల్లవారు ఝామునే మమ్మల్ని లేపి స్టడీ అవర్స్‌లో కూర్చోబెట్టేవారు. మేము నిండా దుప్పటి కప్పుకుని, పుస్తకాలు ముందేసుకుని కునికిపాట్లు పడ్తూ - దొంగ చదువులు చదివేవాళ్ళం!

మేడం సూపర్ విజన్‌కి వచ్చేవారు - కానీ మేడం కాళ్ళ మట్టెలకున్న గజ్జెల శబ్దం విని - మేము గభాలున కళ్ళు తెరిచి చదవడం మొదలు పెట్టేవాళ్ళం. పాపం! మేడంకి ఏం తెలుసు, మా పిల్లకాయ వేషాలు? మేము బాగా చదువుకోవాలని కదా ఆమె తాపత్రయం!

అతి సున్నితంగా... గట్టిగా మాట్లాడ్తే కంది పోతానేమో అన్నంత మెల్లగా... పాఠాలు చెప్పే విజయభారతి

మేడం మధ్యమధ్యలో విసిరే చమక్కులు మమ్మల్ని కడుపుబ్బ నవ్వించేవి!

ఇహ - హాస్టల్లో సీనియర్స్ చేసే అల్లర్లూ - ముఖ్యంగా అమృతలత చిలిపి చేష్టలూ, కోతి వేషాలు, సరద సరదా కబుర్లు ఇంటిని మరిపించేలా వుండేవి. అవసరమైతే, అత్యవసర పరిస్థితుల్లో ఆమె అందించిన సహాయం ఎవరికి వారికే పరిమితం!

ఆడపిల్లలంటే అమృతలా ఎదగాలి అనుకుంటాను. కాకపోతే కాలం కలిసిరావాలి. అవకాశాలు రావాలి. అవకాశం అని ఎందుకంటున్నానో తెలుసా? ఆనాడు నలభైఆరు సంవత్సరాల క్రితం నాకు 'నిజామాబాదు విమెన్స్ కాలేజీ' రూపంలో... నువ్వు దొరక్కపోయివుంటే - మాలో ఎందరి చదువులు ఆగిపోయేవో...

ఇప్పుడు ఎందరో మహిళలు ఆ అవకాశాన్ని వినియోగించుకుని వారి కాళ్ళపై వారు నిలబడి సౌకర్యవంతమైన జీవనాన్ని గడుపుతున్నారు.

నేనూ నీ బిడ్డనే - జానకి ఎమ్మే, బిఎడ్నై, గవర్నమెంట్ టీచర్నై, రిటైర్మెంట్ తీసుకుని ఇప్పుడు నిశ్చింతగా విరామం తీసుకుంటున్నాను.

నీ చల్లని నీడలో నన్ను ఎదిగేలా చేసిన ఓ నిజామాబాద్ మహిళా విద్యాలయమా! నీకిదే నా శతకోటి నమస్సుమాంజలులు!

---


కె.జానకి, యం.ఏ., బి.ఎడ్.,
ఇంటి నం. 5-9-114/బి5,
గ్రీన్ స్క్వేర్ రెసిడెన్సీ, కిషన్‌పుర, హన్మకొండ
సెల్: 9493260364


బ్యాచ్ : 1970-71

---

**Dept. of Political Science**

1998-99



ZAREENA BIRGIS
Gold Medalist O.U

**Dept. of Zoology**

2013-14



TASMIA NISHATH
*OUCET-II Rank & Dist. Topper*

**Dept. of History**

2011-12



NAGA LAXMI
*OUCET-II Rank*

# స్మృతులూ... శ్రుతులూ...



## టి. రాజేశ్వరి

విమెన్స్ కాలేజీలో నేనూ, మా చెల్లెలు రేవతీ, అక్కయ్య జగదీశ్వరీ చదివాం. అప్పటికే మా అక్కయ్యకి మ్యారేజ్ అయింది.

ప్రెగ్నెంట్‌గా వున్న సమయంలోనే మా అక్కయ్య 1970లో బీఏ ఎగ్జామ్స్ రాసింది. అప్పటి ప్రిన్సిపాల్‌గారు మా అక్కయ్య పట్ల ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. ఎగ్జామ్స్ సమయంలో మా అక్కయ్యకి స్పెషల్ చేర్ వేయించి మరీ ఎగ్జామ్స్ రాయించారు.

అప్పట్లో లెక్చరర్స్‌కీ, విద్యార్థులకీ మధ్య ఎంతో గౌరవాభిమానాలు, స్నేహపూరిత వాతావరణం వుండేది. ఎంతో సిన్సియర్‌గా మా చదువులు సాగేవి. కాలేజీలో నా క్లాస్‌మేట్ పుష్పారెడ్డితో చాలా చనువుగా వుండేదాన్ని.

మా కాలేజీలో విద్యార్థినులకి వైట్ యూనిఫాం వుండేది. పక్కనే వున్న పాలిటెక్నిక్ కాలేజీ కుర్రవాళ్ళు మమ్మల్ని చూడగానే -

'తెల్లచీర కట్టుకున్నదెవరి కోసమూ...' అంటూ ఏడ్పించేవాళ్ళు.

'మేమంతా ఇంతమందిమి వున్నాం కదా - మీరు తెల్లచీరలు కట్టుకోవడం అవసరమా?' అని కామెంట్స్ చేసేవారు.

అప్పట్లో... ఇప్పట్లా మొబైల్ ఫోన్స్ వుండేవి కావు కాబట్టి - ఒకరకంగా మేమంతా ఎంతో అదృష్టవంతులమని చెప్పుకోవచ్చు. ఒకరి అభిప్రాయాలు ఒకళ్ళు చెప్పుకోవడం, మనసులోని మాట పంచుకోవడంలాంటి చర్యల వల్ల అందరూ ఎంతో దగ్గరితనం ఫీలయ్యేవాళ్ళు. అమృతలత అందరికీ పెద్ద అండగా వుంటూ - తన ప్రేమనీ, స్నేహాన్నీ పంచేది. ఖాళీ సమయంలో ఆట పాటలతో ఎంతో అల్లరి చేసేవాళ్ళం.

రావుబాలసరస్వతీదేవిగారి 'చలిగాలి వీస్తోంది... తెల వారబోతోంది' పాట హాస్టల్లో అందరికీ ఇష్టం! ఆ పాట నేను బాగా పాడతాననీ - అస్తమానం నన్ను పాడమనీ అమృత సతాయించేది, నేను బెట్టుచేసేదాన్ని. ఇక బతిమాలలేక తిక్కబుట్టేదేమో... పెద్ద కంఠంతో అపశృతిలో పాడేది అమృత. నేనది భరించలేక పాడుతూంటే... చిద్విలాసంతో చిదానందంగా నవ్వుతూ వినేది!

అలా ఎన్నో గొంతులు, ఎన్నో పాటలు... కొందరు శృతిలో పాడితే... మరి కొందరు అపశృతిలో పాడేవారు. తప్పుల తడకల లిరిక్స్... అయినా ఆ పాట కచేరీలు ఎంతో మధురంగా వుండేవి. ఇష్టమైన వారి సమక్షంలో అంతా ఆనందమేకదా!

పాత బిల్డింగే అయినా మా హాస్టల్ మా అందరికీ ఒక స్వర్గంలా వుండేది. అమృత నేతృత్వంలో మేమంతా ఎంతో ఎంజాయి చేసేవాళ్ళం. తన సాహచర్యంకోసం అందరం పోటీ పడటం, తన రూంలోకి షిఫ్ట్ అవ్వాలని ప్రయత్నించడం, కోపాలూ, తాపాలూ, ఒదార్పులూ... హాస్టల్ లైఫ్ ఎంతో సరదాగా సాగిపోయేది.

హాస్టల్ కుక్ రాజయ్య చేసే పప్పుచారు రుచి ఎప్పటికీ మరిచిపోలేం. స్టడీ అవర్స్‌లో ఉమామేడం రౌండ్స్‌కి రావడం, మేమంతా ఎంతో బుద్ధిగా చదువుకోవడం, కొన్నిసార్లు ప్రిటెండ్ చేయడం తలుచుకుంటే ఇప్పటికీ నవ్వొస్తూ వుంటుంది.

కాలేజీలో శ్రీలత మేడం చీరల్ని చూసి మురిసిపోయేవాళ్ళం. ఆమె తెల్లని మెడ చుట్టూ పగడాల హారం ఆమెకి ఎంతో అందాన్నిచ్చేది.

విజయభారతి మేడం నడుస్తూంటే - ఆవిడ జడ కదలికలు ముచ్చటగా వుండేది. నిర్మలా మేడం తనని 'మిస్ మల్లప్పా' అని పిలువమనేవారు.

కొన్నిసార్లు ఒకరికొకరం ఎంతో దూరంగా వున్నప్పటికినీ - మమ్మలందర్నీ ఏదో రకంగా కలపాలని చూసేది అమృత.

నలభై అయిదేళ్ళనాటి కాలేజీ అనుభవాల్ని ఇలా మరొక్కసారి గుర్తుతెచ్చుకునే అవకాశం ఈ గోల్డెన్ జూబిలీ సందర్భంగా రావడం ఎంతో థ్రిల్‌నీ, సంతోషాన్నీ కల్గిస్తోంది.

చక్కటి వాతావరణంలో చదువుకునే అవకాశం కలిగించిన మా కాలేజీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ...

టి. రాజేశ్వరి,
H.No. 199, AWHO కాలొనీ,గౌతమ్ ఎన్‌క్లావ్,
సిక్‌రోడ్, సికింద్రాబాదు
ఫోన్ : 040- 27810582

బ్యాచ్ : 1970-1972

# రంగుల ప్రపంచం



వి. ప్రభాదేవి

విద్యార్థికి కాలేజీ జీవితం ఒక రంగుల ప్రపంచం. ఎప్పుడెప్పుడు అక్కయ్య డా॥ శోభలా కాలేజీకి వెళ్ళాలా అని ఉరకలేస్తోన్న నా మనసుకు 1969లోని తెలంగాణ ఉద్యమం కళ్ళెం వేసింది. మార్చి 1969లో జరగాల్సిన హెచ్.ఎస్.సీ పరీక్షలు జూన్‌లో కేవలం ఒక ఇంగ్లీష్ పరీక్ష మాత్రమే జరిగి, మిగతా పరీక్షలన్నీ నిరవధికంగా వాయిదా పడ్డాయి. చాలా నెలల తర్వాత మళ్ళీ మేము పరీక్షలు రాసాం. ఆ విధంగా మా జీవితంలో విలువైన ఒక విద్యాసంవత్సరాన్ని కోల్పోయాం.

నన్నూ, మాఅక్కయ్య డా॥ శోభనీ నిజామాబాదు విమెన్స్ కాలేజీలో చదివించడం కోసమే ఆ రోజుల్లో మానాన్నగారు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో వచ్చిన ప్రమోషన్‌ని ఎక్కడ ట్రాన్స్‌ఫర్ అవుతుందో అన్న భయంతో వదులుకొని రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డిపార్ట్ మెంట్‌కి బదిలీ చేయించుకుని నిజామాబాదులోనే వుండిపోయారు.

అలా 1970లో నేను విమెన్స్ కాలేజీలో పీ.యూ.సీలో జాయిన్ అయ్యాను, హెచ్.ఎస్.సీ వరకు తెలుగు మీడియంలో చదివిన నేను ఒక్కసారిగా ఇంగ్లీష్ మీడియంలోకి వచ్చేసరికి సబ్జెక్ట్స్ చాలా గందరగోళంగా అనిపించేవి. ఆ రోజుల్లో కాలేజీ చదువులన్నీ ఇంగ్లీష్ మీడియం లోనే వుండేవి. తెలుగు, ఇంగ్లీష్ తప్ప మిగతా సబ్జెక్ట్స్ ఇంగ్లీష్‌లో చదవడం నాకు కష్టతరంగా వుండేది.

డా॥ విజయభారతి, నాగశ్రీ మేడమ్ చెప్పిన పాఠాల ప్రభావం నాపై ఇంకా వున్నది. ఇప్పటికీ నాకు తెలుగు ఇంగ్లీష్ సబ్జెక్ట్స్‌పై మక్కువ ఎక్కువ. మా అక్కయ్య డా॥ శోభ చాలా స్ట్రిక్ట్. చదువు తప్ప తనకి వేరే ప్రపంచం లేదు! నాకు... చదువు మినహా, మిగతా అన్నింటి మీదా మోజు ఎక్కువ. అందుకని మా అక్కయ్యతో పాటు రిక్షాలో వెళ్ళకుండా - నేను స్నేహితులతో సరదాగా బస్‌లో వెళ్ళేదాన్ని.

ఇంగ్లీష్ మీడియం నుండి వచ్చిన పుష్పారెడ్డి, బ్లాండీనా లాంటి నా క్లాస్‌మేట్స్‌ను చూసి నేను వాళ్ళలా ఇంగ్లీష్‌లో మాట్లాడలేక పోతున్నానని దిగులు పడేదాన్ని.

కానీ ఆ సంవత్సరం తిరిగే సరికి చిన్నచిన్న వాక్యాలు తప్పుల్లేకుండా మాట్లాడ్డం నేర్చుకున్నాను. లెక్చరర్స్ తెలుగు పదాలు వాడేవారే కాదు. సింధూ నాగరికత అని తెలుగులో నేర్చుకున్న నాకు ఇండస్ వ్యాలీ సివిలైజేషన్ గురించి రాయడం చాలా ఇబ్బందిగా వుండేది. మాతృభాషలో రాయమంటే పేజీలు పేజీలు రాయగలిగే నేను - ఇంగ్లీష్‌లో రాయాల్సి వచ్చేసరికి బట్టీపట్టి రాసేదాన్ని.

ఒక సంవత్సరం తర్వాత హిస్టరీ, సివిక్స్ అంటే భయంవేసి 'నేను ఈ ఆర్ట్స్ గ్రూప్ చదవను మొర్రో, నన్ను బీ.కాంలో చేర్పించండి' అని మా నాన్నగారికి మొరపెట్టుకున్నాను. అప్పటికే నాకు పెళ్ళయినప్పటికినీ మా నాన్నగారు కో-ఎజుకేషన్ కాలేజీ కాబట్టి, గిరిరాజ్ కాలేజీకి పంపనని భీష్మించుకున్నారు.

నాకు పాప పుట్టాక, ఏడాదిన్నర పాపను మా అమ్మదగ్గర వదిలేసి హైదరాబాద్ కొండావెంకట్ రంగారెడ్డి హాస్టల్లో వుంటూ ఆర్.బి.వి.ఆర్.ఆర్ కాలేజీలో బీ.కాంలో చేరాను. ఆ సమయంలో మన విమెన్స్ కాలేజీలో బీ.కాం బ్రాంచ్ లేదు. మన కాలేజీలోనే ఆ రోజుల్లో బీ.కాం వుండివుంటే మరో మూడు సంవత్స రాలు ఎన్నో సౌకర్యాలున్న ఇదే కాలేజీలో చదువుకునే అవకాశం నాకు వుండేది కదా అని ఈ కాలేజీ వదిలి వెళ్ళేటప్పుడు చాలా బాధపడ్డాను.

నిజామాబాదు పరిసర ప్రాంతాల మహిళలకి నిజామాబాదులో చదువుకునే అవకాశం కల్పించినందుకు మా మహిళలందరి తరఫున యాజమాన్యానికి శతకోటి వందన చందనాలు సమర్పిస్తున్నాను. ఈ కాలేజీ వజ్రోత్సవాల వరకు శ్రీ నారాయణరెడ్డిగారు తమ సేవలను ఇదేవిధంగా అందించాలని కోరుతూ.....

---


**వి. ప్రభాదేవి,** M.A.,M.Ed.
*కరెస్పాండెంట్, విజయ్ హైస్కూల్, నిజామాబాదు.*
*సెల్: 9848868089*


బ్యాచ్:1970-71

# మరో పుట్టిల్లు... మా హాస్టల్



ఎల్. భువనేశ్వరి

మేము చదువుకుంటున్న రోజుల్లో విమెన్స్ కాలేజీకి సొంత హాస్టల్ వుండేదికాదు - ఓ ప్రైవేట్ (బహుశః డా॥ భుమారెడ్డిగారి) బిల్డింగ్‌లో మా హాస్టల్ నడిచేది!

ఒకవైపు లెక్చరర్స్, మరోవైపు పిల్లలం, ఇంకోవైపు కిచెన్, అక్కడక్కడా మీకు మేము తోడున్నామంటూ ఒకట్రెండు జామచెట్లు - వాటినిండా జామకాయలుండేవి!

వార్డెన్ ఎన్ని ఆంక్షలు విధించినా - మా కోతి మూక వూరుకునేది కాదు! జామకాయలన్నీ అవి పిందెలుగా వున్నప్పుడు కోసుకుని మరీ తినేవాళ్ళం!

ఒకరోజు... మాకు అందేంత ఎత్తులో వున్న కొమ్మల మీద - ఒక్కో జామకాయ పక్కన ఒక్కో స్లిప్ వేళ్ళాడుతూ కన్పించింది.

తేరిపార చూస్తే -

'ఈ జామకాయ ముట్టుకుంటే - వాళ్ళ అమ్మానాన్నల మీద ఒట్టు!'

'నేనింకా పసి కూనను! నన్ను ఇప్పుడే కొరికి చంపకండి!'

చెట్టునిండా ఇలాంటి ఎన్నో వాక్యాలు కన్పించాయి. 'ఎవరు రాసారబ్బా?' అని దగ్గరికి వెళ్ళి చూసాం!

అన్నింటి మీదా ఒకటే రైటింగ్! పరిశీలించి చూస్తే- అది బాపూ రైటింగ్‌లా వుంది. బాపూ రైటింగ్‌లా రాయగలిగేది మా కాలేజీలో కేవలం మా సీనియర్ అమృతలత మాత్రమే! పిల్లలెవరూ జామకాయలు కోయకుండా చేయడానికి - అది ఆమె వేసిన ఎత్తు అని మా అందరికీ అర్థమై నవ్వొచ్చింది!

మర్నాడు-

ఆమె రాసిన - 'ఈ జామకాయ ఎవ్వరూ తెంపకండి! దీన్ని ఎంగిలిచేసా!' అన్న స్లిప్ వున్నచోట - స్లిప్ మాత్రమే మిగిల్చి, జామకాయని మాయంచేశాం.

పైగా - ఆ స్లిప్ పక్కనే -

'అవునా ? అయితే మహాప్రసాదం! దీన్ని తెంపి-పది ముక్కలు చేసుకుని, పదిమందిమి పంచుకున్నామోచ్!' అంటూ నేను గప్‌చుప్‌గా మరో స్లిప్ అతికించి వచ్చాను.

'పోన్లే! పదిమంది పది జామకాయలు తెంపలేదు! అందరూ కలిసి ఒక్కటే తెంపారు. థాంక్స్!' అని తెల్లారి అమృతలత దాని పక్కనే మరో స్లిప్ పెట్టి మాకు బుద్ధిచెప్పింది.

పైకి ఎంతో బుద్ధిమంతురాలిలా కనిపించే అమృత ఎంత అల్లరిపిల్లో చెప్పడానికి మరో చిన్న ఉదాహరణ: ఇద్దరం అర్ధరాత్రి లేచి, తెల్లబట్టలు కట్టుకుని (కాలేజీ యూనిఫాం), జుట్టు విరబోసుకొని - మాక్లాస్‌మేట్స్ రూమ్స్ కిటికీల్లోంచి తొంగిచూస్తూ... వింత వింత అరుపులతో దెయ్యాల్లా వాళ్ళని హడలగొట్టడం, వాళ్ళు లోపల బిక్కచచ్చి కూర్చోవడం, మర్నాడు వాళ్ళంతా 'నిన్న మన హాస్టల్‌కి దెయ్యం వచ్చింది తెల్సా?' అంటూ మాకే కథలు కథలుగా చెప్పడం, వాటిని అప్పుడే వింటున్నట్లుగా మేము అమాయకత్వం నటించడం... గుర్తొచ్చినప్పుడల్లా కడుపుబ్బ నవ్వుకునేవాళ్ళం!

అమృతకి రూమ్‌మేట్ అయ్యేందుకు మేమంతా పోటీలు పడడం, చివరకు నాకే ఆ అవకాశం లభించడం నేను మరిచిపోలేని మరో సంఘటన.

ఎక్కడ ఏలోకంలో వున్నాడోగానీ మా హాస్టల్ కుక్ రాజయ్య గురించి ఎంత చెప్పినా తక్కువే! మా అల్లరినంతా నవ్వుతూ భరించేవాడు తప్ప, ఒక్కరోజూ విసుక్కునేవాడు కాదు. ఆయన 'వంకాయ కూర' ఇప్పటికీ మరువలేను.

ఇలా హాస్టల్‌లో మా అల్లరికి అంతూ పొంతూ వుండేది కాదు! అయితే ఎంత అల్లరి చేసేవాళ్ళమో - పరీక్షలు వచ్చాయంటే అంత బుద్ధిగానూ చదువుకునే వాళ్ళం! కారణం - ఆ హాస్టల్లోనే వుండే లెక్చరర్స్ పర్యవేక్షణ అంత స్ట్రిక్ట్‌గా వుండేది మరి!

హరి కథలూ, బుర్ర కథలూ, కాలేజీడే కోసం కల్చరల్ ప్రోగ్రామ్స్‌కి సంబంధించిన రిహార్సల్స్ అన్నీ హాస్టల్లోనే జరుపుకునే వాళ్ళం!

ఇలా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే ఎన్నో సౌకర్యాలున్న ఈ కాలేజీలో చదవడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

ఎల్. భువనేశ్వరి, B.Sc.,
ఎ-10, కృష్ణమూర్తి, చెంగల్పట్, తమిళనాడు.
సెల్: 9952441761
బ్యాచ్ : 1970 - 1972

# చదువులమ్మ చెట్టునీడలో...



పి. లలిత కుమారి

మంచు కళ్ళాపితో తడిసి గరికపూల రంగవల్లికలు పరచుకున్న ఆకుపచ్చని మైదానంలో బాలభానుని బంగారు కిరణాల నులివెచ్చని స్పర్శ గిలిగింతలు పెడుతుంటే, స్నేహితురాళ్ళతో ఊసులాడుతూ - నడిచి - నడిచి - చింతచెట్టు కింద అరుగుపై కూర్చుని కబుర్లాడుతూ...

ఏమిటీ? ఏదైనా పిక్నిక్ గురించి వర్ణనా ఏమిటీ అనుకుంటున్నారా?

కాదండోయ్!

ఇది మా నిజామాబాదు మహిళా కళాకాలలో కనిపించే వాతావరణం.

ఈ కళాశాలలో కేవలం రెండు సంవత్సరాలు మాత్రమే ఇంటర్ మీడియట్ చదివాను. అప్పటి నా అనుభూతులు, తోటి విద్యార్థులు, సీనియర్లు, సూపర్ సీనియర్లు, అధ్యాపకురాళ్ళు, వాళ్ళ ఉపన్యాసాలు, వారిచ్చిన శిక్షణ, మేము చేసిన అల్లరి, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, చదువులు, నా మనసు పొరల్లో ఎంతో భద్రంగా దాగి వున్న జ్ఞాపకాలు ఈ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా - ఒక్కసారిగా పెల్లుబికాయి.

విశాలమైన మైదానం - ఆటస్థలం - బొటానికల్ గార్డెన్ - ల్యాబొరేటరీ - విశాలమైన తరగతి గదులు - ఆ గదుల ముందు విరగబూసిన గులాబీ చెట్లు - గ్రంథాలయం - గేటు లోపల అడుగుపెట్టగానే ఎన్నో ఎన్నెన్నో జ్ఞాపకాల్ని తనలో దాచుకుని - గంభీరంగా సాధరంగా ఆహ్వానించే చింతచెట్టూ - ఆ చెట్టు కింద కబుర్లు చెప్పుకున్న వైనం... ఎన్ని అనుభవాలో... ఎన్ని అనుభూతులో...

మా ప్రిన్సిపాల్ లక్ష్మీ నర్సమ్మగారు అప్పట్లో మమ్మల్నందర్నీ వైట్ యూనిఫాంలో రావాలని అదేశించారు. మేము బస్సు దిగి తెల్లని వస్త్రాలతో మా కాలేజీ వరకు రోడ్డు మీద నడుస్తూంటే - పాలిటెక్నిక్ విద్యార్థులు - 'ఇంకేం! మనకి ప్రొద్దున్నే దేవదూతల దర్శనమైందిరా!' అని కామెంట్స్ చేసేవారు.

ఆ సంవత్సరం జరిగిన విద్యార్థి యూనియన్ ఎన్నికల్లో అమృతలత ప్రెసిడెంట్‌గా ఎన్నికవడం మా జూనియర్సందరికీ ఎంతో సంతోషాన్ని కలిగించింది.

అదే సంవత్సరం యాజమాన్యం వారు విద్యార్థులకి ఎజుకేషన్ ఫేర్, సైన్స్ ఫేర్ నిర్వహించారు.

నిజామాబాదులో మాది ఏకైక మహిళా కళాశాల కావడంతో అందరి దృష్టి మాపైనే వుండేది. అందుకే ఆ సైన్స్‌ఫేర్‌కి ఊరుఊరంతా కదిలివచ్చింది. మమ్మల్ని అభ్యంతరకరమైన వ్యాఖ్యలతో వేధించిన మా పక్క కాలేజీ విద్యార్థుల్ని ఆ సందర్భంగా గేమ్స్‌లో ఓడించి మరీ మా కసి తీర్చుకున్నాం.

ఇక మా లెక్చరర్లు - అప్పుడు మా అభిమాన తెలుగు లెక్చరర్ డా॥ బి. విజయభారతి గారు (ప్రఖ్యాత కవి డా॥ బోయి భీమన్నగారి కుమార్తె) నాకు తెలుగు భాషపై అభిమానం పెరిగిందీ అంటే అది కేవలం ఆవిడ వల్లే. చాలా చక్కగా ఉపన్యసించేవారు.

తరువాతి రోజుల్లో ప్రిన్సిపాల్ బాధ్యతని చేపట్టిన మీరారాజుగారు, శ్రీలతమేడం, ప్రేమా మేడం అందరూ మాతో ఎంతో స్నేహపూరితంగా వుంటూ మాకు చక్కని శిక్షణనిచ్చేవారు.

మా కళాశాలలో చదువుకొని ఉన్నత స్థానానికి ఎదిగినవారెందరో... ప్రముఖ రచయిత్రి ఎన్. అరుణ, ప్రముఖ విద్యావేత్త డా॥ అమృతలత, ప్రముఖ రచయిత్రి స్వాతి శ్రీపాద మాకు సూపర్ సీనియర్లు.

ఈ నలభై నాలుగేళ్ళ సుదీర్ఘ ప్రయాణంలో ఈ కాలేజీలో ఎవరెవరు చదివారో - ఏ స్థాయికెదిగారో గానీ... ఆ స్వర్ణోత్సవాల వేడుకల్లో, ఆ చదువులమ్మ చెట్టు నీడలో మేమంతా మరోసారి కలుసుకోవాలని అభిలషిస్తున్నాం.

పి. లలిత కుమారి, B.A., B.O.L,
ఫ్లాట్ నం. 101, వరసిద్ధి ఎన్‌క్లేవ్,
శ్రీరాం నగర్ కాలని, మణప్పురం కమ్యూనిటీ హాల్
ECIL హైదరాబాదు
సెల్ : 9949672671

బ్యాచ్ : 1972-74

## ఈ 'విజ్ఞాన ఖని'లోని గులకరాయిని...



ఐ. ప్రేమలత

పద్నాలుగు సంవత్సరాల వయసులో పదో తరగతి అత్తెసరు మార్కులతో పాసై - అమాయకపు పల్లెటూరి పక్షి పిల్లలా నిజామాబాదు విమెన్స్ కాలేజీలో అడుగెట్టిన నేను - అయిదు సంవత్సరాల్లో ఫస్ట్‌క్లాస్ మార్కులతో డిగ్రీ అందుకొని తలెత్తుకుని, సమాజంలోనూ, అత్తారింట్లోనూ ప్రవేశించానే- ఈ విజయం కేవలం నాదేనా!?

డిగ్రీ అయిన వెంటనే ఒక్క ప్రయత్నంలోనే ఆంధ్ర మహిళాసభ కాలేజ్ ఆఫ్ ఎజుకేషన్ ఎంట్రెన్స్ పరీక్షలో వంద మార్కులకు డెబ్బై ఎనిమిది మార్కులు తెచ్చుకుని బీఎడ్ సీటు సాధించే పట్టుదలను పెంచి, అన్ని రంగాల్లో నన్ను ఎదిగేలా చేసింది ఎవరు? నన్ను సానపెట్టి చదివించిన విద్యాధికులైన నా ఈ కళాశాల అధ్యాపకులే కదా!

జన్మ సంస్కారం ఇచ్చింది తల్లిదండ్రులైతే, కర్మ సంస్కారాన్ని అనుగ్రహించిన నా ప్రియాతి ప్రియమైన విజయభారతి శ్రీలత, విద్యావతి, రోహిణి మేడమ్స్‌ని ఎలా మరిచిపోగలను?

ముళ్ళకంపల్లో, రాతినేలమీద దారిపక్కన పడిన విత్తనాల్లా కాకుండా, మంచి సారవంతమైన నేలలో పడిన విత్తనంలా ఈనాడు ఎదిగి, ఫలించానంటే కారణం ఈ కళాశాలలోని కొందరు అధ్యాపకులూ, కొందరు సహచరుల ద్వారా భగవంతుడు తన అనుగ్రహాన్ని నాపై వర్షింపజేయడమే కదా!

చదువులోనూ, చిత్రలేఖనం, నాట్యం, గానాల్లోనూ, ఎన్.సీ.సీ., ఎన్.ఎస్.ఎస్‌లలోనూ నన్ను ప్రోత్సహించిన లెక్చరర్లు ఎందరెందరో - వారికి వందనాలు చెల్లించకుండా వుండగలనా!

ప్రతి సంవత్సరం పాటల పోటీలో మొదటి బహుమతి వచ్చిన ఆ జ్ఞాపకాలు మధురాతి మధురం. సాంస్కృతిక రంగంలోనూ, విద్యారంగంలోనూ వచ్చిన అనేకానేకమైన ఆ సర్టిఫికెట్లు చూసుకుంటూ ఎన్నిసార్లు రీచార్జ్ అవుతుంటానో!

ఇక నాల్గు సంవత్సరాల హాస్టల్ జీవితంలో... ఎంత వినోదం!

ఇంటర్ ఫస్టియర్‌లో చేరగానే హాస్టల్ రూమ్ నెంబర్ ఇచ్చారు. నేనూ, మా అక్క అమృత కుమారీ క్లాస్‌మేట్స్‌మి. నిర్మల వదిన, అనసూయ, సుగుణ, బీయస్సీ ఫైనల్ ఇయర్స్ వాళ్ళు మా రూమ్మేట్స్. సీనియర్లయినా మమ్మల్ని ఎంతగా ఆదరించి ఎన్నెన్ని విషయాలు నేర్పారో! వారి ప్రేమను ఏనాడైనా మరవగలనా!? ఎత్తొండ రజితా, భారతీ - గుర్తొస్తున్నానా!?

వార్డెన్ ఉమా మేడంగారి ఆధ్వర్యంలో ఎంజాయ్ చేసిన మూన్‌లైట్ డిన్నర్‌లూ, రాజయ్య మల్లెమొగ్గల వంటల రుచులూ, రూమ్ నంబర్ 13లో రాత్రుళ్ళు జరిగే దయ్యాల వింతలూ, విశేషాలు, అబ్బో... ఎన్నని!

ఇక అసలు వినోదం ఇప్పుడు చదవండి. ఇంటర్లో జాయినయిన కొత్తలోనే ఒకరోజు సీనియర్స్ అక్కయ్యల్లో కలకలం, సందడి. మా సీనియర్స్ చెప్పారు - 'ఈ రోజు రాత్రి మనకు ఫుల్ ఎంజాయిమెంట్' అని.

ఎంతో ఉత్సాహంగా రాత్రి ఎప్పుడవుతుందా అని ఎదురు చూస్తున్నాం. సాయంత్రానికల్లా హాస్టల్లో సన్నగా నాజూకుగా... తళుక్కుమని మెరిసింది ఓ మెరుపు తీగ.

అబ్బ! ఎంత చక్కగా వుందోనని కళ్ళప్పగించాను (నోరు కూడా). అన్నాలు తినగానే - ఆ అమ్మాయి అందర్నీ పోగేసింది. ఆ రోజుకు స్టడీ అవర్స్ లేవు. మా

సంతోషానికి పట్టపగ్గాలు లేవు. ఆమె పాట మొద లెట్టింది-

'చూడూ - గొట్టం ప్యాంటు కలరూ చూడూ - సన్యాసో సంసారో తెలీడంలేదు. కాషాయ వస్త్రాలు వేశాడులే - కానీ చేతిలో తక్కువుంది జోలొక్కటే.'

అని మొదలెట్టి, ఆ అబ్బాయిని ఏడిపించీ, వీపు వాయగొట్టీ ఆఖరికి -

'జడ అల్లుకో, దానికి రిబ్బనేసుకో, ఓ అబ్బాయి మన్ముందు పైటేసుకో'

అని ఓ చక్కని సలహా వాడి ముఖాని కొట్టి ముక్తాయింపునిచ్చింది. అవునుమరి, హాస్టల్ బిల్డింగ్ కట్టించడానికొచ్చి అమ్మాయిలకు పోజులు కొడతాడా! బాగయింది, పేరొద్దులే ఇప్పుడు! ఆమె హావభావాలూ, ఆమె నడకా చూసి మా జూనియర్లందరం కిందపడి పొర్లి నవ్వాం. ఎన్నెన్ని నవ్వులూ, తుళ్ళింతలో.

ఆ రాత్రి చాలాసేపు కరెంటుపోయింది. ఉన్న ట్టుండి - ఎక్కడినుండో 'నిను వీడని నీడను నేనే!' పాట. చిన్న పిల్లలం కెవ్వుకెవ్వున కేకలేస్తూ హడలి చచ్చాం!

ఆమె గత సంవత్సరం వరకూ ఇదే కాలేజీలో చదివిం దనీ, కాలేజీ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్, మంచి రచయిత్రి, బహుముఖ ప్రజ్ఞాశాలి అంటూ నిర్మల వదిన పరిచయం చేసిందావెుని. ఆవెు ఎవరోకాదు... మన కాలేజీ చరిత్రలో 'కలికి తురాయి' అమృతలత. ఆమె పరిమళం 'ఇంగువ కట్టిన గుడ్డ'లా చాలా కాలం కాలేజీని అంటిపెట్టు కుని వుంది.

ఇలా రాస్తూంటే ఎన్నెన్ని గుర్తొస్తున్నాయో! నా ఆర్టికల్ ఒక్క పేజీలో ముగించమనడం మహా అన్యాయం. ఓహ్! ఆ బంగారు లోకంలో నుండి బయటకు రానని మనసు మొరాయిస్తోంది.

ఈనాడు పూర్తి ఆత్మ విశ్వాసంతో, నా ఉపాధ్యాయ వృత్తిలో మండలస్థాయిలో, జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డులు అనేకసార్లు అందుకున్నా- అనేక స్వచ్ఛంద సంస్థల సన్మానాలు పొందినా - నా మనస్సాక్షి దగ్గర, భగవంతుడి ముందు, సమాజంలో, 'ధీర'లా, 'స్వయంసిద్ధ'లా మనగల్గుతున్నానంటే - అది కేవలం నాకు విద్యనందించిన ఈ కళాశాల ప్రభావమే!

ఈ 'విజ్ఞాన ఖని'లోని చిన్న గులకరాయిని నేను అని చెప్పుకోవడం కూడా మహా ప్రసాదమే. గ్లోరియస్ పాస్ట్‌నూ, బ్రైట్ ఫ్యూచర్‌నూ అందించిన మా విమెన్స్ కాలేజీని ఏనాటికీ మరిచిపోలేను.

---


ఐ. ప్రేమలత, ఎం.ఏ; బి.ఎడ్,
స్కూల్ అసిస్టెంట్,
ఇ.నం11-2-369,
న్యూ బ్యాంక్ కాలోనీ, కంఠేశ్వర్, నిజామాబాద్
సెల్: 9849597044


బ్యాచ్ : 1972-1978



B.N.RAMAN. I.A.S -
our founder President and Patron-1980




SRI.VANDEMATHARAM RAMACHANDER RAO ,
Chairman Official Language Commissioner-1984

# ఎంత చెప్పినా తక్కువే !



పి. సుజాత

యాభైఏళ్ల క్రితం... కేవలం ధనికులు మాత్రమే హైదరాబాద్ వెళ్ళి విద్యనభ్యసించే పరిస్థితి ఉండేది. ఉన్నత విద్య అందని ద్రాక్షపండులా వున్న సమయంలో - శ్రీ యం.నారాయణరెడ్డిగారు ఈ కాలేజీని స్థాపించడం, తద్వారా మైనారిటీ, దళిత, దిగువ మధ్యతరగతి కుటుంబాల మహిళలకు విద్య అందుబాటులోకి రావడం... కేవలం నారాయణరెడ్డి, గంగారెడ్డి గార్ల సంకల్పం, కృషివల్లే సాధ్యపడింది. ఇక్కడ విద్యనభ్యసించిన ఎంతోమంది కలెక్టర్లుగా, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ప్రొఫెసర్లుగా, విద్యావేత్తలుగా తమ ప్రతిభను చాటుకుంటున్నారు.

సుమారు నలభయ్యారేళ్ళ క్రితం... నేనూ, మా అమ్మా శివాజీనగర్ నుండి కంఠేశ్వర్ విమెన్స్ కాలేజీకి రిక్షాలో వచ్చి మా పిన్ని అమృతలత రాసి, నటించిన 'ఈవ్ టీజింగ్' డ్రామానీ, అందులోని పాత్రధారుల నటననీ చూసి - ఓ సినిమా చూసినట్టుగా అనుభూతి చెందాం.

మరోసారి మా విజయ పిన్నితో కలిసి విమెన్స్‌కాలేజ్ హాస్టల్‌కి వెళ్ళాం. అక్కడ మా పిన్ని తన ఫ్రెండ్స్‌తో చేసిన డ్రామా రిహార్సల్స్ చూసి - 'ఓహో రిహార్సల్స్ అంటే ఇలా ఉంటాయా' అని సంబరపడ్డాను. విద్యార్థులకు అలాంటి ఎన్నో అవకాశాలు కల్పిస్తున్న ఆ కాలేజీ పట్ల అప్పుడే నాలో అమితమైన ఇష్టం ఏర్పడింది.

మా కుటుంబంలో నుండి మా పిన్ని అమృతలత ఒక్కరే ఈ కాలేజీలో చదవడం, పైగా - ఒక సంవత్సరం తను కాలేజీ విద్యార్థి యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌గా, మరో సంవత్సరం ప్రెసిడెంట్‌గా ఎన్నికవడం చూసి- అప్పటి నుండి నాక్కూడా ఈ కాలేజీలోనే చదవాలన్న కోరిక బలపడింది. ఆ బలీయమైన కోరికే నేను 1975-76 విద్యాసంవత్సరంలో ఇంటర్ బైపీసీలో జాయిన్ అయ్యేలా చేసింది.

విశాలమైన జువాలజీ, బాటనీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ ల్యాబ్స్, లైబ్రరీ, ఆటస్థలాన్ని చూసి ఎంతో మురిసి పోయేదాన్ని. మీరా, జయ, సులోచన, విజయ, శిరోమణి, విజయభారతి, అరుణ, ప్రేమా మేడమ్స్ లాంటి ఎఫిషియెంట్ లెక్చరర్స్ బోధన ఈ కాలేజీ పేరు ప్రతిష్ఠలు పెరగడానికి ఎంతగానో దోహదపడ్డాయి.

ఎన్‌సీసీ, గేమ్స్, లిటరరీ, డిబేట్, కల్చరల్ ప్రోగ్రామ్స్ లాంటివెన్నో ఆ రోజుల్లోనే ఎంతో దిగ్విజయంగా నిర్వహించిన ఈ కాలేజీ అంటే నాకు ఎనలేని అభిమానం!

మా కాలేజీ గురించి ఎంత చెప్పినా తక్కువే!

**పి. సుజాత,** M.A.,M.Ed.,M.Phil.,LL.B
వైస్-ప్రిన్సిపాల్, విజయ్ హైస్కూల్, నిజామాబాదు.
సెల్ : 9848868086

బ్యాచ్ : 1975-76



Felicitation to Dr. Vizia Bharathi along with 1st batch students

# గుర్తుకొస్తున్నాయి....



ఐ.సరళ కుమారి

పాఠశాల విద్య ముగించుకొని కళాశాలలో ప్రవేశం చాలంటే మనసులో ఏదో తెలియని భయం. అయినా మా ఇద్దరి అక్కయ్యలు అమృతకుమారి, ప్రేమలత డిగ్రీ ఫైనలియర్‌లో ఉండడం నాకు కొంత ఊరట నిచ్చింది. అక్కయ్యలిద్దరూ ఇంటిముందు కాలేజీ బస్ ఎక్కుతూంటే నేనెప్పుడు ఎక్కుతానా అని ఉవ్విళ్లూరే దానిని.

ఎలాగైతేనేమి ఆ రోజురానే వచ్చింది. బస్ కాలేజీ ముందు ఆగింది. బస్ దిగగానే నన్నాకర్షించిన విషయం 'రోజరీ'. గులాబీలు అన్ని రంగుల్లో ఉంటాయని నాకు అప్పుడే తెలిసింది. ఆర్ట్స్ కాలేజీ హాస్టల్ కొత్త బిల్డింగ్‌లో ఉండేది. మా అక్కలిద్దరూ క్లాసులోకి వచ్చి వాళ్ళ క్లాస్‌మేట్స్ చెల్లెళ్ళైన అరుణ, సాధన మొదలైన వారికి నన్ను పరిచయించేసి నన్ను చూసుకోమని చెప్పి వెళ్ళారు.

మొదటి క్లాస్ హిస్టరీ, రోహిణీ మేడమ్ చరిత్రను కళ్ళకు కట్టినట్లు చెప్పేసరికి కాస్త భయం తగ్గింది. తర్వాత తెలుగు క్లాసు జరిగే సైన్స్ బిల్డింగ్‌కు వెళ్ళాం. మేడం విజయభారతిగారు మంద్ర స్థాయిలో బోధించారు. తర్వాత ఇంగ్లీష్ క్లాస్ అరుణా మేడమ్ ఇంగ్లీష్ టు ఇంగ్లీష్ చెబుతూంటే తెలుగు మీడియం నుండి రావడం వల్ల కాస్త ఇబ్బంది పడినప్పటికీ తర్వాత, తర్వాత అలవాటయ్యింది. వారు చెప్పిన షేక్స్పియర్ నాటిక 'మర్చంట్ ఆఫ్ వెనీస్' ఇప్పటికింకా గుర్తుంది. సివిక్స్ పద్మామేడమ్ ఎంతో అర్థమయ్యేలా చేప్పేవారు. డిగ్రీ ఫస్టియిర్‌లో సుమతీ మేడమ్ పొలిటికల్ సైన్స్ చెప్పేవారు. వారికి మా బ్యాచే మొదటిబ్యాచ్ కావడం వలన మాతో ఫ్రీగా ఉండేవారు. ఎకనామిక్స్ భాను మేడమ్ ఎంతో సునాయాసంగా చెప్పేవారు. ఎకనామిక్స్ మేడమ్ సవిత, ప్రిన్సిపాల్ మేడమ్ మీరా రాజ్‌గారు, పి.డి.మేడమ్ ఫ్రాన్సిస్కాలను చూస్తే ఎక్కడ లేని భయం వేసేది. ఫ్రాన్సిస్కా మేడమ్ ఆటలకు రమ్మని తొందర చేసేవారు. ఆటలంటే బద్ధకంతో వారిని చూడగానే పారిపోయేవాళ్ళం.

నా బెస్ట్‌ఫ్రెండ్ వాసంతి, నేనూ కాలేజీలో ఎలాగైనా పూలను కోయాలనుకునేవాళ్ళం. కానీ ధైర్యం చాలేదికాదు. ఎలాగో ధైర్యాన్ని కూడగట్టుకుని పూల మీద చెయ్యివేశాం. అంతే ఎక్కడి నుండి చూశారో శిరోమణి మేడమ్ పిలిపించి మెత్తగా చివాట్లు పెట్టారు. మళ్ళీ అలాంటి పని చేస్తే ఒట్టు.

మేము ఇంటర్ ఫస్టియర్‌లో వున్నప్పుడు మాకు వైట్‌కలర్ యూనిఫామ్ వుండేది. 'ఈ వయసులో రంగురంగుల డ్రెస్‌లు వేసుకొని సీతాకోకచిలుకల్లా వుండనీయక ఈ యూనిఫాం ఏమిటబ్బా?' అని అందరూ తిట్టుకునేవారు. పాలిటెక్నిక్ బాయిస్ అయితే - మమ్మల్ని 'విడోస్' అంటూ ఏడిపించేవారు. చివరకు కాలేజీవాళ్ళు మా సెకండియర్‌లో యూనిఫాం పద్ధతికి స్వస్తి పలికారు.

కాలేజ్ బస్ విషయానికి వస్తే దానికి ఎప్పుడు స్టార్టింగ్ ట్రబుల్ వుండేది. డ్రైవర్ అందరినీ దిగి నెట్టమనేవాడు. అందరం దిగి తోస్తే స్టార్టయ్యేది. అది ఎక్కి కూర్చొని ఊరంతా తిరుగుతూ చాలా ఎంజాయ్ చేసేవాళ్ళం. మా అరుపుల కేకలు, నవ్వులతో బస్సు మారుమోగి పోయేది. డ్రైవర్ ఉరిమి చూసేవాడు. రోడ్లమీద వున్న వాళ్ళందరూ ఆగి చూసేవారు. బస్‌కు అడ్డం వచ్చిన వారిని డ్రైవర్ తిడుతూ ఉంటే ఇంకా ఎంజాయ్ చేసేవాళ్ళం.

ఎప్పుడైనా ఆఫ్టర్‌నూన్ క్లాస్ లేకపోతే ఇంటికి వెళ్ళాలని చూసేవాళ్ళం. కానీ గేట్‌కీపర్ రాజయ్య వెళ్ళనిచ్చేవాడు కాదు. ఎలాగో అతని కన్నుగప్పి గోడదూకి వెళ్ళేవాళ్ళం. ఫ్రెషర్స్‌డే, కాలేజ్‌డే, కాలేజీ ఎలక్షన్స్ జరిగినపుడు మా ఎంజాయ్‌మెంట్‌కు అవధులుండేది కాదు.

కాలేజీకి వచ్చిన తర్వాత నా బెస్ట్‌ఫ్రెండ్స్ వాసంతి, శశిరేఖ, శేషారత్నం, రాజ్యలక్ష్మి, అనూరాధ, లక్ష్మి తదితరుల నుండి నాకు కష్టపడి చదివే తత్వం, పోటీతత్వం అలవడింది. కాలేజీలో అందరూ అంత స్ట్రిక్ట్‌గా ఉండడమే ఈనాటి మా క్రమశిక్షణకి ప్రధాన కారణం.

ఏది ఏమైనప్పటికీ ఈనాటి నా ఎదుగుదలకు దోహదం చేసిన మా లెక్చరర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ అందరూ నాకు స్ఫూర్తి ప్రదాతలే. మంచి స్నేహితులు మంచి అధ్యాపకుల ద్వారా విద్య, విజ్ఞాన, వినోదాలను అందించిన కాలేజీ యాజమాన్యానికి సదా ఋణపడి వుంటాను.

ఐ.సరళ కుమారి
ఇ.నం11-2-369, న్యూ బ్యాంక్ కాలోనీ,
కంఠేశ్వర్, నిజామాబాద్, సెల్: 8374378459

బ్యాచ్ : 1977-1982

### ప్రతిభకు పట్టంగట్టే...
## మహిళా కళాశాల



**టి. కవిత**

**మా** అక్కయ్య వసంత నిజామాబాదు విమెన్స్ కాలేజీలో బి.ఏ చదువుతున్నందువల్ల - మా పేరెంట్స్ నన్నూ అదే కాలేజీలో చేర్చారు. 1979లో నేను ఇంటర్ హెచ్.ఈ.సీ గ్రూప్ తీసుకున్నాను.

మా అక్కతో పాటే నేనూ హాస్టల్లో వుండేదాన్ని. ఆ రోజుల్లో డిగ్రీ పిల్లలు ఇంటర్ పిల్లల్ని ర్యాగింగ్ చేసేవాళ్ళు. మా అక్కయ్య బీ.ఏ రెండో సంవత్సరంలో వుండడంవల్ల సీనియర్లెవరూ నన్ను రాగింగ్ చేయడానికి సాహసించేవారు కాదు.

హాస్టల్‌లో నేను జూనియర్‌నే అయినా - మా అక్కయ్య మూలంగా నేను తన ఫ్రెండ్స్‌తోనే తిరుగుతూ వుండేదాన్ని.

ఇంటర్ ఫస్టియర్‌లో నా ఫ్రెండ్ జయలక్ష్మితో కలిసి స్టేజీ మీద 'ఎమ్మెల్యే దోతీకట్టీ, హెచ్చెంటీ వాచీపెట్టీ' అంటూ నేను చేసిన జానపద నృత్యం ఎందర్నో ఆకట్టుకుంది.

రెండో సంవత్సరం మళ్ళీ కాలేజీ డే సందర్భంలో... పద్మామేడమ్ నన్నూ, మా అక్కయ్యనీ మరో జానపద నృత్యానికి ఎంపిక చేశారు. ఈ సారి మా అక్కయ్య హీరోయిన్, నేను హీరో వేషధారణలో - 'బొంబాయికి నేపోతా... డబ్బు నీకు పంపిస్తా...' అనే మరో జానపద నృత్యం చేసాము.

ఇలా ఒకే కాలేజీలో అక్కాచెల్లెల్లిద్దరం కలిసి డ్యాన్స్ చేయడం మాకో తీపి జ్ఞాపకం!

ఓసారి ఒకవైపు సీనియర్స్ అంతా కలిసి బాంగ్రా డ్యాన్స్ రిహార్సల్స్ చేస్తున్నారు.... మరోవైపు నేనేమో జానపద నృత్యం రిహార్సల్స్ అయిపోయి ఓ ప్రక్కన కూర్చొని... మా ఫ్రెండ్స్‌తో కబుర్లలో పడ్డాను.

ఇంతలో... అక్కడికి రిహార్సల్స్ చూడడానికి మీరా మేడమ్ వచ్చారు.

మీరామేడంని చూసి -

'ఒక అమ్మాయి యాబ్సెంట్ మేడం' చెప్పారు పద్మామేడం.

'ఏ బాయ్ కమ్ హియర్!' పిలిచారు మీరామేడమ్.

మీరామేడం ఎవర్ని పిలుస్తున్నారో అర్థంగాక మేమంతా ఒకర్నొకరం చూసుకున్నాం.

'ఏయ్ నిన్నే !' అని నాకు సైగ చేశారు.

'ఏమిటా?' అని నేను మీరా మేడమ్ దగ్గరికి వెళ్ళాను.

పద్మా మేడమ్‌కి నన్ను చూపిస్తూ 'ఈ అమ్మాయి ఫోక్ డ్యాన్స్ బాగా చేస్తోంది. ఈ రోజు ఓ అమ్మాయి రాలేదన్నారు కదా... బాంగ్రా డ్యాన్స్‌లో ఆమెకు బదులుగా ఈ అమ్మాయిని అబ్బాయిగా తీసుకోండి!' చెప్పారు మీరామేడమ్.

కాలేజీలో విద్యార్థుల సంఖ్య చాలా ఎక్కువ. ఒక డ్యాన్స్ చేయడానికి అవకాశం రావడమే గొప్ప, అలాంటిది నాకు రెండు అవకాశాలు రావడం చూసి ఆశ్చర్యపోయాను. మా లెక్చరర్స్ ప్రతిభకి పట్టం కట్టారు అని చెప్పడానికి ఇదో ప్రబల నిదర్శనం.

ముఖ్యంగా ఏక కాలంలో అటు జూనియర్స్‌తోనూ ఇటు సీనియర్స్‌తోనూ డ్యాన్స్ చేయడమనేది నా అదృష్టం!

కాలేజీలో కల్చరల్ ప్రోగ్రామ్ తర్వాత మా ఫోటోలను నోటీస్ బోర్డ్‌మీద పెట్టారు. ఫోటోలన్నింటినీ ఎవరికి వాళ్ళు తీసేసుకున్నారు. నేను కూడా వెళ్ళి నా ఫోటో తీసేసుకున్నాను.

మర్నాడు - నోటీస్‌బోర్డ్‌లో ఒక్క ఫోటో కూడా లేక పోవడంతో... మీరామేడమ్‌కి చాలా కోపం వచ్చింది! కల్చరల్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న విద్యార్థినులందరినీ పిలిచి ఒక మీటింగ్ ఏర్పాటు చేశారు.

'కాలేజీ డే తర్వాత ఫోటోగ్రాఫరిచ్చే ఫోటోలన్నింటినీ

నోటీస్ బోర్డ్‌లో పెట్టడం మన కాలేజీ ఆనవాయితీ. నోటీస్ బోర్డ్‌లో పెట్టిన ఫోటోలను నచ్చిన వాళ్ళకి ప్రింట్‌చేసి ఇస్తాం. ఎవరెవరు ఫోటో తీసుకున్నారో చెప్పండి!' అని గట్టిగా అరిచారు మీరా మేడమ్. ఎవ్వరూ నోరు విప్పలేదు. నేను మాత్రం బుద్ధిగా లేచి నించొని 'నా ఫోటోను మాత్రం నేనే తీసుకున్నాను మేడమ్!' ధైర్యంగా చెప్పాను.

'అందరూ తీసుకుంటూ వుంటే - నేను కూడా తీసుకోవాలి కాబోలు అనుకున్నాను... సారీ మేడమ్' అన్నాను అమాయకంగా.

అందరూ ఫక్కుమన్నారు. మేడమ్ వాళ్ళని గట్టిగా గద్దించి - నన్ను 'అలా చేయకూడదు' అని మందలించారు.

'నువ్వు జూనియర్‌వే అయినా... ఎంతో సిన్సియర్‌గా వున్నావు!' అంటూ సీనియర్స్‌ని చెడామడా తిట్టి, నాకు తప్ప వాళ్ళందరికీ ఫైను వేసారు.

హాస్టల్లో మేము ఫస్ట్ ఫ్లోర్‌లో వుండేవాళ్ళం. ప్రేమా మేడమ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో వుండేవాళ్ళు. స్టడీ అవర్స్ టైమ్‌లో హాస్టల్‌లో సీనియర్సంతా నానా అల్లరి చేసేవాళ్ళు.

ఓసారి మా అక్కయ్య వసంత రూమ్‌లో ఎనిమిది మంది సీనియర్స్‌తో పాటు నేనూ కూర్చుని టాప్‌లేచేలా అల్లరి చేస్తున్నాం. ఆ అల్లరి భరించలేక మాకు వార్నింగ్ ఇవ్వడానికి ప్రేమా మేడమ్ ఫస్ట్ ఫ్లోర్‌కి వచ్చారు. మా డోర్ ముందు నిలుచుని ఆమె మా డోర్ తడుతూంటే అందరూ భయపడి ఎక్కడి వారక్కడే గప్‌చుప్పై మంచాలపై చదువుతున్నట్లు కూర్చున్నారు.

మాలో ఒకరు వెళ్ళి డోర్ తెరిచారు. ప్రేమా మేడమ్ లోపలికి వచ్చి అందర్నీ చెడామడా అరగంట తిట్టి వెళ్ళిపోయారు.

'కవిత ఎక్కడికి వెళ్ళిందబ్బా?' అని అందరూ ఆశ్చర్యంగా చూస్తూంటే - మంచం కిందినుండి నేను మెల్లగా పాములా పాకుతూ బయటికి వస్తూంటే - పొట్ట చెక్కలయ్యేలా నవ్వారు మా సీనియర్స్.

స్కూళ్ళన్నీ తిరిగి - కేవలం ప్రతిభావంతులైన విద్యార్థులకు గాలం వేసి తమ కాలేజీలో చేర్పించుకుంటూ ర్యాంకుల కొరకు పాకులాడే కార్పోరేట్ కాలేజీలు... అన్ని రకాల ఐక్యూ వున్న విద్యార్థుల్ని చేర్చుకొని ఉన్నత ప్రమాణాలతో బోధనను అందిస్తోన్న ఈ కాలేజీని చూసి నేర్చుకోవాల్సింది ఎంతో వుంది!

మారుమూల గ్రామాల్లో వున్న మాలాంటి ఆడపిల్లలకి సకల సదుపాయాలతో కూడిన మంచి కాలేజీని స్థాపించి, ఇతర విద్యాసంస్థలకు ఆదర్శప్రాయంగా నిలిచిన కాలేజీ యాజమాన్యాన్ని నేను అభినందిస్తున్నాను.

ఈ కాలేజీలోనే చదువుకోవడం వల్ల నేను ఈనాడు ఆర్మూర్ విజయ్ హైస్కూల్లో ప్రిన్సిపాల్‌గా నా పదవీ బాధ్యతలను నిర్వహించగలుగుతున్నానని చెప్పడానికి గర్విస్తున్నాను

---

**టి. కవిత,** M.A,(Sociology), M.A (Pol.Sci) M.Ed.
ప్రిన్సిపాల్, విజయ్ హైస్కూల్, ఆర్మూర్
సెల్:9848868078

బ్యాచ్: 1979-81



పూర్వవిద్యార్థినుల లంబాడీ నృత్యం-2005

(టి. వసంత, పి. సుజాత, గీత, వి. వసుంధరాదేవి, నీరజారెడ్డి, లూయిస్.వై, అలెమ్మీ అధ్యక్షురాలు అమృతలత, టి. కవిత)

## ఇష్టమైన కోర్సును అందించిన నిజామాబాద్ మహిళా కళాశాల!



### సుజాత సోమ

నేను 1983లో ఇంటర్ పాసయ్యాను. మా బోధన్‌లో బీఏ, బీకాం వుందిగానీ... బియెస్సీ లేనందున చివరకు నేనూ నా ఫ్రెండ్సందరం నిజామాబాదు విమెన్స్ కాలేజీలో జాయినయ్యాం.

అడ్మిషన్ తీసుకున్నాక - బిక్కుబిక్కు మనుకుంటూ... బిడియంగా... కాలేజీలో అడుగెట్టిన నాకు... నాతో వచ్చిన ఫ్రెండ్స్ తప్ప, ఒక్కరైనా ఇతర ఫ్రెండ్స్ తారసపడలేదు.

చుట్టూవున్న వాతావరణాన్నీ, కాలేజీ పిల్లల్నీ అర్థం చేసుకోవడానికీ, వాళ్ళందర్తో కలిసిపోవడానికి చాలా రోజులు పట్టింది. ఇంటిమీద బెంగెట్టుకున్నప్పుడల్లా - ఈ హాస్టల్లోనే వుండి బి.ఏ పాసైన మా అక్కయ్య కె. విజయలక్ష్మిని తలచుకునేదాన్ని.

ఇంటికి వెళ్ళినప్పుడు... నాకు ధైర్యాన్ని నూరిపోస్తూ 'మేము హాస్టల్లో వున్నప్పుడు ఎంతబాగా ఎంజాయ్‌చేసే వాళ్ళమో తెలుసా ? మాకు ఇల్లే గుర్తుకు రానంతగా అమృతలత మమ్మల్ని నవ్వించేది.' అంటూ తాము ఎలా ఎంజాయ్ చేసేవాళ్ళో కథలు కథలుగా చెప్పేది.

ఆ తర్వాత - మేము కూడా ఒకర్తొనొకరం అలా కలిసిపోయి క్రమేణా ఇంటిమీద బెంగను పోగొట్టు కున్నాము. బీఎస్సీ పాసయ్యాక - నేను ఎమ్మే, బీఎడ్ కూడా పూర్తి చేశాను.

ఒకవేళ నిజామాబాద్‌లో విమెన్స్ కాలేజీయే లేకపోతే నాకిష్టమైన బీయెస్సీ నేను చదువగలిగేదాన్ని కాదు. ఆ రోజుల్లోనే ఎన్నో వసతులతో కూడిన కాలేజీ నెల కొల్పిన యాజమాన్యం వారికి నా కృతజ్ఞతలు.

సుజాత సోమ, యం.ఏ బి.ఎడ్.
W/o లక్ష్మణ్ సోమ, సూర్య కిరణ్ అపార్ట్‌మెంట్,
గగన్ మహల్‌కాలనీ,దోమల్‌గూడ, హైదరాబాదు,
ఫోన్: 040-4027666566

బ్యాచ్ : 1982-85

## నా చిన్ననాటి జ్ఞాపకాలు



### జి. సుజాత

మేము నిజామాబాద్ పట్టణంలో నాందేవ్‌వాడలో వుండే వాళ్ళం. రావూజీసంఘం హైస్కూల్లో పదో తరగతి చదువుకుని, ఇంటర్ మీడియట్‌లో విమెన్స్ కాలేజీలో చేరాను.

మొదట్లో కాలేజీకి భయంగా వెళ్ళేదాన్ని. కానీ స్నేహితుల పరిచయం ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఎంతో ఆనందంగా గడిచింది. మా బ్యాచ్‌లో ఎక్కువగా ముస్లిం అమ్మాయిలు వుండేవాళ్ళు. వాళ్ళంతా బురఖాలో వస్తోంటే నేను లంగా ఓణి వేసుకొని వెళ్ళేదాన్ని. ఆ లంగా వోణీల్లో నేను విజయశాంతిలా వున్నానని అందరూ నన్ను పొగడ్తుంటే చాలా సంతోషంగా వుండేది. క్లాస్‌రూముల్లో మా లెక్చరర్స్ వున్నప్పుడు మేము చేసిన అల్లరి అంతా ఇంతాకాదు. మధ్యాహ్న సమయంలో అందరం కలిసి భోంచేసేవాళ్ళం. ఒకరికొకరం తినిపించుకునేవాళ్ళం. నాకు సమాజంపై ఒక అవగాహన ఏర్పడింది అక్కడే.

నేను కాలేజీకి వెళ్ళేటప్పుడు కొందరు రిక్షాతొక్కుతూ, గుడి దగ్గర అడుక్కుంటూ, పేపర్లు ఏరుకుంటూ జీవనం సాగించే వాళ్ళు కనిపించేవాళ్ళు. వారిని చూసి నా మనసులో ఏదో తెలియని బాధ కదలాడేది. అలాంటి వారికి ఏ సహాయమూ చేయలేకపోతున్నానే ఆవేదన నాలో ఎప్పుడూ వుండేది. అలాంటి వారికోసం ఏదైనా చేయాలనే తపన వుండేది. ఆ ఆలోచనల నుంచి పుట్టిందే 'సోనా సొసైటీ' సంస్థ.

ఈ సంస్థ ద్వారా నిరుపేద యువతులకు కుట్టుమిషన్, బ్యుటీషియన్, అల్లికలు, చిత్రలేఖనం, జ్యూట్‌బ్యాగ్‌పై శిక్షణ, ఉపాధి అవకా శాలను కల్పిస్తున్నాను. అనాధలకూ, దివ్యాంగులకూ తోచిన సహాయం చేస్తున్నాను. సెంట్రల్ గవర్నమెంట్ నుండి ఎఫ్‌సీసీ (ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్) ద్వారా భార్యాభర్తల మధ్య తగా దాలకు పరిష్కారం చూపెడుతు న్నాను.

'మేడం! నేను ఈ రోజు ఇలా వున్నానంటే మీరే కారణం' అని ఎవరైనా చెప్పినప్పుడు - నాలో కలిగే ఆనందం అంతాఇంతా కాదు. ఎదుటివారికి సహాయం చేయడంలో వున్న ఆనందం మరి ఎందులోనూ వుండదని నా భావన.

నా చిన్ననాటి జ్ఞాపకాలను మరోసారి గుర్తుచేసుకోవడానికి అవకాశాన్నిచ్చిన శ్రీ యం. నారాయణరెడ్డిగారికి ధన్యవాదాలు.

జి. సుజాత, అధ్యక్షులు,
సోనా సొసైటీ, సెల్: 8885017417

బ్యాచ్ : 1987-88

## రిసార్ట్‌లో చదివినట్లుగా... ఆహ్లాదంగా...



బిగాల రాణి

నేను ఈ విమెన్స్ కళాశాలలో ఐదు సంవత్సరాల పాటు చదివాను. తెలంగాణలో మొదటి విమెన్స్ కాలేజీ అని చెప్పడానికి గర్వంగా వుంది. ఈ సంవత్సరం యాభై సంవత్సరాలు పూర్తయినందున 'గోల్డెన్ జూబ్లీ' జరుపుకుంటున్నందుకు చాలా సంతోషంగా వుంది.

విమెన్స్ కాలేజీ నాకు ఎంతో అందమైన అనుభూతిని ఇచ్చింది. పచ్చనిచెట్లు, గులాబీమొక్కలతో ఎంతో ఆహ్లాదంగా, విశాలంగా వుండే మా కాలేజీని చూస్తే నాకేదో రిసార్ట్‌లో చదివినట్లుగా అనిపిస్తుంది.

ఇలాంటి విశాలమైన కళాశాల ఎక్కడా కన్పించదు. విద్య అనేది ఒక వ్యాపారంగా మారిపోయిన ఈ రోజుల్లో... ఎలాంటి ప్లేగ్రౌండ్ లేకుండా ఒక చిన్న బిల్డింగ్‌లో విద్యార్థినులను కూర్చోబెట్టి చదువుచెప్తు న్నారు. అది తలుచుకున్నప్పుడు మా పిల్లలకంటే నేను ఎంతో మంచి కాలేజీలో చదివానని అనిపిస్తుంది.

